శ్రీ ఎ. సర్వేశ్వరరావు : Applications చూస్తే చాలమంది పెట్టారు. కట్టినవాళ్ళు కొంతమంది, పనిచేసేవారు కొంతమంది. పనిచేసేవాళ్ళల్లో సరిగా పని చేసేవాళ్ళు కొంతమంది. రెండుమూడుకన్న ఎక్కువ పని చేయడంలేదు అటువంటప్పుడు ఆ పరిస్థితులు ఏమిటి? అక్కడ wanting ఏమి ఉన్నది? ఏమి కావాలో ఆలోచించారా? ప్రధానంగా ఆ పరిశ్రమలకు నీరు కావాలి. నీరు దొరకడంలేదు మంత్రిగారు వచ్చినరోజునే నీరు దొరకడంలేదని చెప్పడానికి సందేహించారట ఆ పంపు పెట్టు ఎవరో యింజనీరుగారు బిగించారు. మట్టితోసహా పంపు తీసిపారేయబడింది. అందుచేత నీటి ఏర్పాట్లు తొందరగా చేసినట్లయితే ప్రోత్సాహంగా ఉంటుంది ఏర్పాటు చేయిస్తారా?

డా. ఎమ్ ఎన్. లక్ష్మీనరసయ్య. మొన్ననే inaugurate చేశాము. four months అయింది. ఇందులో 9 buildings complete అయినాయి. 5 production లోకి వచ్చినాయి. మిగతా నాలుగుకూడ వచ్చేనెలలో production కు పోతువున్నాయి నీటి విషయం, అక్కడ ఒక బావి త్రవ్వుతున్నారు ఊరుకు చాలదూరమున ఉన్నది. పైపు వేయడానికి వీలులేదు ఎక్కడైనా దూరంగా ఉన్న స్థలంలో బావిని త్రవ్వి ఆ బావినుంచి నీళ్ళు supply చేయడానికి ప్రయత్నం చేసాము.

వి. సత్యనారాయణ. తొమ్మిదింటిలో అయిదు కట్టారు, నాలుగు function చేస్తున్నవి అన్నారు. అటువంటి అప్లికేషన్స్ దాదాపు 38 వున్నాయి.

తతిమ్మవి కట్టకపోవడానికి కారణం, ప్రభుత్వం యిచ్చే సహాయం యొక్క కొరత వల్లనా, లేక యితర కారణాలు వున్నాయా? అయితే దర్యాప్తు చేయించి construction అయ్యేట్లుగా చూస్తారా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య: ఇందులో ప్రభుత్వం delay ఏమీలేదు. మేము plots గా allot చేస్తాం. Individual గా వారు కట్టుకోవాలి financial difficulties వల్ల కొంత జాప్యం అవుతోంది. శీఘ్రంగా కావాలని మేము ఆదేశాలను కూడా పంపించాము.

Aided Industrial Estate at Madanapalli

1031—

* *1363 Q.—Sri D. Seetharamaiah (Put by Sri S. Vemayya):* Will the hon. Minister for Industries be pleased to state:

whether the Government propose to sanction any Aided Industrial Estate or Rural Industrial Estate at Madanapalli, Chittoor District?

Dr. M. N. Lakshminarasayya: No, Sir.

యస్, వేమయ్య: ఎందువల్ల? అక్కడమంది రిప్రజెంటేషన్ లేదా? లేక గవర్నమెంటు యినీషియేటివ్ తీసుకోలేదా?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య: ఈ రూరల్ యిండస్ట్రియల్ ఎస్టేట్స్ మూడవ ప్రణాళికలో 18 ఏర్పాటు చేయాలని. కాని ప్రస్తుత పరిస్థితుల ప్రకారం అయిదు మాత్రం రావడానికి వీలవున్నది. తెలంగాణాలో రెండు ఆంధ్రలో మూడు. రూరల్ యిండస్ట్రియల్ ఎస్టేటు మదనపల్లిలో ఏర్పాటు చేయాలని ఒరిజినల్ ప్లాను. కాని, ఆ జిల్లాలో యిప్పుడు రెండు ఎస్టేట్సు వస్తున్నవి. కాబట్టి రూరల్ ఎస్టేట్సు తీసివేశాము

Auction of Stone Quarries at Eleswaram and Pattipadu

1032—

* *1476 Q.—Sri K. Govinda Rao (Put by Sri M. Pitchayya):* Will hon. Minister for Industries be pleased to state:

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య : 1940 లో డాక్టర్ ఎ.యం. హరాన్ (హైదరాబాద్ జియొలాజికల్ సర్వే డిపార్టుమెంటు) దీనిని సర్వే చేశారు. తరువాత, మిస్టర్ పి. వి. రావు (జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) కూడా సర్వే చేశారు. అక్కడ పురాతన కాలములోని pits కనబడ్డాయని, వాటిని త్రవ్వించూస్తే ఏమీ కనబడలేదని తిరిగి abandon చేశారు.

Iron ore Deposits in Kollapur Reserve Forest Area

1035—

* 2404 Q.— *Sri K. Rangadas:* Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that iron ore is available in copious quantities in Kollapur reserved forest region; and

(b) if so, whether the Government will establish a small size factory to utilise the same?

Dr. M.N. Lakshminarasayya:

(a) No, Sir.

(b) Does not arise.

Arrears of Pay to the Teachers of Social Welfare Department

1036—

* 22 (1432) Q.—*Sarvasri P. Narayana Reddy (Mydukur) and G. Viswanath Reddy (Reddipalli):* Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

(a) Whether it is a fact that the arrears of pay due to the teachers in Social Welfare Department, Cuddapah District were not paid to them since 1-11-1958;

(b) if so, the number of teachers to whom the arrears are still due, together with the reasons for non-payment; and

(c) the steps taken by the Government in this regard?

Sri M. R. Appa Rao :

(a) Complete arrears on account of revision of scales of pay (i.e.) difference between the old and new scales of pay have, since been paid to all the teachers in Social Welfare Department, Cuddapah District.

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీ పి. నారాయణరెడ్డి : ఏ తేదీన చెల్లించారు ?

Sri M. R. Appa Rao : The Proposals were examined and a G.O.No. 2872 was issued to meet the expenditure. The G.O could not be implemented. The Director of Social Welfare has since reported that all the Social Welfare teachers have been paid

శ్రీ యస్. వేమయ్య : ఇంత దీర్ఘకాలంగా ఆలస్యం జరగడానికి కారణం ఏమిటి ?

శ్రీ యం. ఆర్. అప్పారావు : Funds లేకపోవడం. reappropriate చేయవలసివచ్చి, కాని G.Os. issue చేయవలసివచ్చినందువల్ల ఆలస్యం జరిగింది.

Sri P. Anthony Reddy (Ananthapur) : Mr. Speaker Sir, the pay of teachers in Social Welfare are often delayed. They are under dual control. Will the Government see that they are brought under one control and see that there is no delay caused in payment of their salaries.

Sri M. R. Apparao : They were brought under the control of the Samithis. Now no delay will occur.

HOUSE-SITES FOR HARIJANS OF BHADRACHALAM TALUQ

1037—

* 27 (1526) Q.—*Sri Md. Tahaseel (Bhadrachalam) :* **Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :**

(c) whether any persons outside the staff of the Office of the Director of Social Welfare have been appointed as Superintendents and whether any representation in this regard was made by the staff to the Government ?

Sri M. R. Appa Rao :

(a) Rules have been framed in respect of the posts of Superintendents, State After Care Homes. The question of framing rules for the posts of Superintendents,District Shelters, Assistant Superintendents State After-Care Homes and Superintendents, Begger Homes is under consideration of Government.

(b) The rules for the posts of Asst. Superintendents, State Homes and Superintendents District Shelters and Beggar Homes could not be finalised early as no posts are in existence

(c) Yes Sir.

QUALIFICATIONS FOR THE SUPERINTENDENTS OF BEGGAR HOMES, CHILDREN'S HOMES, ETC.

1040—

* 133 (2386) Q.—*Sri A. Sarveswara Rao* : Will the hon. Minister for Excise and Prohibition be pleased to state ;

(a) what should be the qualifications for posts of Superintendents of Children's Homes, Beggar Homes, District Shelters, After-Care Homes and Orphanages : and

(b) does it require training in Social work too ; if so, how many are trained and how many are untrained in Social work appointed by the Government for the above posts ?

Sri M. R. Appa Rao :

(a) No rules have yet been framed for the posts of Superintendents of Children's Homes, Begger Homes and District Shelters. The rules laying down the qualifications for the posts of Superintendents, After-Care Homes and Superintendent, Government Orphanage, Malakpet, have been published in part I of the Andhra Pradesh Gazette as Notification No. 157 Dated 5-4-1962 and Notification No. 134 Dated 16-2-1961 respectively.

(b) No Sir ; it is only a preferential quelification for the posts of Superintendents State Home and Children Home.

REPORT ON THE WORKING OF HYDERABAD MUNICIPAL CORPORATION

1041—

* 1629 Q.—*Sarvasri P. Rajagopol Naidu and Vavilola Gopalakrishnayya* : Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Secretary, Planning Department, was deputed by the Government to make an intensive study of working of the Hyderabad Municipal Corporation :

(b) whether he has submitted any report on it:

(c) if so, whether a copy of the same will be placed on the table of the House;

(d) whether he has suggested any amendments to the Hyderabad Municipal Corporations Act, 1955; and

(e) if so, the action taken thereon ?

The Minister for Municipal Administration (Sri A. Venkata Ramayya) :

(a) The Government have deputed the Secretary to Government in the Planning Department in 1958 to study

ANNOUNCEMENT

re : ARREST OF SRI S. R. DATLA, M. L. A. UNDER D. I. R., 1962.

Mr. Speaker : I have to announce to the House that Sri S. R. Datla, Member from Attili Constituency , West Godavari District, has been arrested on 9-3-64, i. e. yesterday at 4 P.M. at Tanuku under Rule 41 (5) read with rule 41 (1) and 35 (6) (m) of D.I.R. 1962.

PAPER LAID ON THE TABLE

HOUSING PROGRAMME OF THE ANDHRA PRADESH HOUSING BOARD FOR 1963-64 THE BUDGET ESTIMATES FOR 1963-64 AND THE SEHEDULE OF THE STAFF

The Minister for Municipal Administration (Sri Alapati Venkatramaiah) : Mr. Speaker, Sir, I beg to lay on the Table under Section 26 of the Andhra Pradesh Housing Board Act, 1965 copies of the Housing Programme of the Andhra Pradesh Housing Board for 1963-46, the Budget Estimate for 1963-64 and the schedule of the staff as approved by the Government.

అధ్యక్షా, 1956 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు చట్టములోని 26 వ సెక్షను ననుసరించి ప్రభుత్వముచే ఆమోదించబడినప్పటి 63_64 సంవత్సరానికి హౌసింగ్ బోర్డుకు సంబంధించిన బడ్జటు అంచనాలు, సిబ్బంది షెడ్యూలు యొక్క ప్రతులను తమ అనుమతితో సభముందు వుంచుతున్నాను.

Mr. Speaker : Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Point of order Sir. ఈ సెక్షను ప్రకారం యివ్వవలసినది యివ్వకుండా యింకొకటి యిచ్చారు. Section 26 says :

"The Government may sanction the programme, the budget and the schedule of the staff of officers and servants forwarded to it with such modifications as it deems fit. The programme, the budget and the schedule so sanctioned shall be laid before the Legislative Assembly as soon as may be after the programme is published."

Section 24 reads thus: "24 (1) Before the first of December in each year the Board shall prepare and forward

(i) a programme,

(ii) a budget for the next year,

(iii) a schedule of the staff of officers and servants already employed and to be employed during the next year, to the Government in such form as may be prescribed."

అందువల్ల రాబోయే సంవత్సరానిది కాదు వారు పెట్టినది. పాత సంవత్సరానిది. 63-64 కు సంబంధించిన ప్రోగ్రాం, బడ్జటు పెట్టారు. పైగా వారి దగ్గరకు డిసెంబరులో రావాలి, యాజ్ నూన్ యాజ్ అన్నారు కనుక ఇదివరకే వచ్చి వుండాలి. గెజెటులో పబ్లిష్ చేసినది 29-8-63 న. అసెంబ్లీకి ఇచ్చిన తరువాత ఫైనలుగా...27 వ సెక్షనులో ఉన్నది. నేను హౌసింగ్ బోర్డు ఆక్టు చదువుతున్నాను.

"27. The Government shall publish the programme sanctioned by it under section 26, in the Official Gazette." And that is placed on the table of the House.

క్రిందటి సంవత్సరమైనది ఇవ్వాలి. అప్పుడు తప్పు చేశారు. తప్పుచేసినది వెంటనే ప్రకటించడానికి ముందుగా శాసన సభముందు పెట్టలేదు. ఆ తరువాత పెట్టారు. పెట్టవలసినది ఈ కాగితం కానేకాదు. ఈ మూడు కారణాలవల్ల ఇది వుంచడానికి వీలులేదు. యీ సంవత్సరం పెట్టవలసినది పెట్టలేదు కనుక ఇది ఇర్రెగ్యులారిటీ. మీరు తగు చర్య తీసుకొని— సభకు వున్న హక్కును వారు వయొలేట్ చేశారు కనుక మీరు ప్రొటెక్ట్ చేయాలి. ఇది ప్రివిలేజ్ క్రిందకు కూడ వస్తుంది.

Mr. Speaker: I shall get it examined.

PRESENTATION OF THE THIRD REPORT OF THE COMMITTEE ON PETITIONS

Sri Vasudeo Krishnaji Naik (Sultan Bazar): Sir, I beg to move :

'I beg to present the Third Report of the Committee on Petitions (1st meeting of III Session)."

Mr. Speaker ; Report presented.

CONSTITUTION OF THE COMMITTEE ON PUBLIC ACCOUNTS

Sri K. Brahmananda Reddi : Sir, I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Producedure and Condect of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts foı the financial year 1964-65.

That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the financial year 1964-65."

Mr. Speaker : The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1964-65.

That this House recommends to the Andhra Pradesh legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on Committee on Public Accounts of this House for the financial year 1964-65."

The motion was adopted.

Mr. Speaker : In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 18th March, 1964 as the date on or before which notice of nominations for election to the Committee on Public Accounts should reach the Secretary to State Legislature.

The last date for withdrawal is 21st March, 1964.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, eighteen, there will be an election, on 25th March, 1964.

CONSTITUTION OF THE COMMITTEE ON ESTIMATES

Sri K. Brahmananda Reddy : Sir, I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Estimates for the financial year 1964-65."

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1964-65"

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker : The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Estimates for the financial year 1964-65."

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1964-65."

The motion was adopted.

Mr. Speaker : In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 18th March, 1964 as the date on or before which notice of nominations for election to the Committee on Estimates should reach the Secretary to State Legislature.

The last date for withdrawal is 21st March, 1964.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, eighteen, there will be an election, on 25th March, 1964.

CONSTITUTION OF THE COMMITTE OF PRIVILEGES

Sri K. Brahmananda Reddy: Sir, I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from among their number to be members of the Committee of Privileges for the financial year 1964-65."

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker : The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub—Rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from among their number to be members of the Committee of Privileges for the financial year 1964-65."

The motion was adopted.

Mr. Speaker ; In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 18th March, 1964 as the date on or before which notice of nominations for election to the Committee of Privileges should reach the Secretary to State Legislature.

The last date for withdrawal is 21st March, 1964.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, fifteen, there will be an election, on 25th March, 1964.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఒక్క నేను మీ దృష్టికి తెచ్చాను. ఎలక్ట్రిసిటీ బోర్డునుగురించి డిస్కషనుకు తమరు ఎప్పుడు అరేంజి చేస్తారో సెలవిస్తే బాగుంటుంది.

Mr. Speaker : I will fix the time and let you know.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65

VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XXIX — Interest on Capital Outlay on Multipurpose River Schemes, Rs. 4,00,67,000/-

Demand No. XXX — Irrigation Rs. 8,91,23,500/-

Demand No. XXXI — Electricity Rs. 3,78,62,200/-

Demand No. XXXII — Public Works Rs. 11. 91, 55,000/-

Demand No. XLVIII — Capital Outlay on Multipurpose River Schemes- Rs 23,29,12,900/-

Demand No. XLIX Capital Outlay on Irrigation- Rs. 9,01,37,000/-

Demand No. L Capital Outlay on Electricity Schemes- Rs. 7,97,87,200/-

Demand No. LI Capital Outlay on Public Works- Rs 5,16,85,500/-

శ్రీ జి. సి. కొండయ్య: అధ్యక్షా, పి డబ్ల్యు డి ఎలక్ట్రిసిటీ, హైవేస్ వీటన్నిటికీ ప్రభుత్వం ఖర్చుచేస్తున్న ధనంలో సగభాగం ఖర్చు అవుతోంది అంతే కాకుండా ఇది చాల ప్రధానమైన సెక్టారు అనికూడ మనకు తెలుసు. ఆధునిక అభివృద్ధిలో విద్యుచ్ఛక్తి చాల ముఖ్యమైనది. దేశంలో ఇండస్ట్రియల్ బేస్ క్రియేషనుకు, తరువాత, వ్యవసాయాభివృద్ధికి ప్రధానమైన శక్తిగా విద్యుచ్ఛక్తిని వాడుతున్నాము. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచినట్లయితే నాకు అర్థంకాని సమస్య ఒకటివుంది. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రేటు ఎందుకు ఎక్కువగా వుందో అర్థం కాలేదు. మద్రాసులో యూనిట్‌కు 14 నయాపైసలు, మైసూరులో 10 నయాపైసలు, ఒరిస్సాలో 11 నయాపైసలు, బొంబేలో 16 నయాపైసలు వున్న ఎలక్ట్రిసిటీ ఆంధ్రప్రదేశ్‌లో 22 నయాపైసలు వున్నది. దీనికి కారణం నా కర్థం కావడంలేదు

(Mr. Deputy Speaker in the Chair)

ఇతర రాష్ట్రాలలో generate చేసే భాగం distribute చేసే భాగం ఎలక్ట్రిసిటీ బోర్డు క్రిందనే ఉండబట్టి ఖర్చులు లాభాలు వేసి బడ్జెటు వేసినపుడు నష్టంరాకుండా చూడానికి ఏమైనా వీలున్నదేమో నాకు తెలియదు. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం electricity generation గవర్నమెంటుక్రింద distribution బోర్డుకు ఇచ్చారు Generate చేస్తున్న cost 2 nP per unit అవుతున్నట్లుగా లెక్కల ప్రకారం తెలుస్తోంది. గవర్నమెంటు యూనిట్ రెండు నయాపైసలు చొప్పున produce చేసిన electricity ని బోర్డుకు యూనిటు 6 నయాపైసలు వంతున అమ్ముతున్నారు అంటే 200% లాభం వేసుకుని అమ్ముతున్నారు. దీనిని బోర్డు consumens కు ఇచ్చేటప్పుడు industries కు అయితే 23 నయాపైసలు వంతున అగ్రికల్చరునకయితే 38 నయాపైసలు వంతున అమ్ముతున్నారు. ఇంత లాభం వేసుకుని బోర్డు అమ్మినప్పటికిని కూడా బోర్డుకు నష్టమే వస్తున్నదని చూపించడం చూస్తే చాలా విచిత్రంగానే కనిపిస్తుంది. Industries తరఫున representations జరిగిన తరువాత అందుకు 15 నయాపైసలు అన్నారు : public lightingకు 31 నయాపైసలన్నారు, అప్పుడుకూడా బోర్డుకు loss వస్తున్నట్లుగానే చెబుతున్నారు. ఈ విధంగా loss కి కారణం ఏమిటి? విజయవాడ మునిసిపాలిటీ industries కు 9 nP. per unit ఇస్తున్నారు; public lighting కు 25 న పై. చొప్పున ఇస్తున్నారు. అయినప్పటికి సంవత్సరానికి 7 లక్షల లాభం విజయవాడ మునిసిపాలిటీకి వస్తోంది, విజయవాడ మునిసిపాలిటీ సప్లైచేసిన దానికంటె అధికమైన ధరలకు బోర్డు సప్లైచేస్తున్నా నష్టం వస్తోందంటే నాకు అర్థం కాకుండా ఉంది, దానికి కారణం ఏమిటో తెలియదు, మొత్తంమీద generate చేస్తున్న గవర్న

మెంటుకు నష్టం వస్తున్నట్లు చూపడంలేదు. Sell చేస్తున్న బోర్డుకే నష్టం చూపిస్తున్నారు. నష్టం బోర్డుమీదనే లాభం ప్రభుత్వం తీసుకుంటోందని అనుకోవడానికి అవకాశం ఉంది, లేకపోతే బోర్డు ఖర్చులక్రింద top heavy administration పూడ్చుకోవడానికి consumer నెత్తిన రేట్లు విపరీతంగా పెంచడంవల్ల అధికంగా పెరిగిందేమో తెలియదు. కాని ఈ రకంగా చేయడం ద్వారా అగ్రికల్చర్‌కు కాని industries కు కాని లాభం ఉండదు, ఇక్కడ విద్యుచ్ఛక్తి రేట్లు విపరీతంగా ఎక్కువగా ఉండడంవల్ల, industries కు విద్యుచ్ఛక్తి దొరకకపోవడంవల్లను, ప్రక్క రాష్ట్రాలలో తక్కువరేట్లకు liberal గా industries కు సప్లై కావడంవల్ల అక్కడకు పరిశ్రమలు పెట్టేవారు వెడుతున్న విషయంకూడా ప్రభుత్వానికి తెలుసునని నేను అనుకుంటున్నాను. common budget చేసి చూచినట్లయితే loss రావడానికి వీలు లేదనే తెలుస్తోంది. అంతేగాకుండా కేంద్రప్రభుత్వం ఈ మధ్య రాష్ట్రాలలో వ్యవసాయం దెబ్బతింటున్న కారణంగాను agricultural production increase చేయడం ప్రధానమైనదిగా భావించడంవల్లను agriculturists కు తక్కువ రేట్లకు విద్యుచ్ఛక్తి సప్లై చేయాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చినట్లు విన్నాము. దానిని common budget క్రింద తీసుకుంటారో, ఏరకంగా చేస్తారో కాని agriculturists కు తక్కువరేట్లకు విద్యుచ్ఛక్తి ఇస్తే తప్ప agricultural production ఎక్కువ కాదని గుర్తించాలని కోరుతున్నాను. నాకు అర్థమైనంతవరకు, ఇందులో ఎక్కువగా pilferage కూడా ఉన్నట్లు తెలుస్తోంది Electricity supply కి maintenance ఖరీదు చేస్తున్న సామానులు, ఖరీదు చేసినట్లు ఉపయోగిస్తున్నారా? లేక ఉపయోగించిన తరువాత storage చేయడానికి ఏర్పాట్లు ఉన్నాయా? దానిలో దుర్వినియోగం ఎంత జరుగుతోంది, ప్రభుత్వం check చేస్తున్నదా - ఇటువంటి వన్నీ విచారించి అన్ని రాష్ట్రాలలోకంటె విపరీతమైన ధరలు వుండి loss రావడానికి కారణం ఏమిటో చూడడానికి ఒక కమిటీని వేస్తే బాగుంటుంది మరొక్క అనామలీ ఉంది. Consumers ఎలక్ట్రిసిటీ బోర్డువద్ద కంట్రాక్టు తీసుకుంటారు. ఎన్ని యూనిట్లు కావాలో కంట్రాక్టు తీసుకుని సప్లైకి వెళ్ళేసరికి connect చేసిన load కు contracted load కు difference ఉంటోంది Consumers point out చేసి ఆ difference మాకు ఇవ్వాలని అన్నా అది సాధ్యం కాదని తిరస్కరించినట్లు వింటున్నాము. కొంతమంది industrialists బోర్డు ఛైర్మన్‌ను కలుసుకుంటే ఏదో enquire చేస్తామని చెప్పారట. ఇటువంటి అనామలీస్ లేకుండా ప్రభుత్వం తీవ్రమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. Electricity distribution విషయంలో ప్రభుత్వానికి ఒక phased programme ఉంటే బాగుంటుందని అనుకుంటున్నాను. Public lighting కు అలంకారములకు ఇతర

purposes కు lighting ఇచ్చేదానికంటె ప్రధానంగా అగ్రికల్చరుకు ఇస్తే మంచిది. Industrial base create చేయడమనేది రెండవ preference గా పెట్టకుంటే బాగుంటుంది. ఇంతకుపైన ప్రొడక్షన్ లేనట్లు చెబుతున్నారు Generation తక్కువ అన్నప్పుడు ఇంకా ఎక్కువ generate చేయగలిగితే ఇంకా ఇవ్వవచ్చును ప్రస్తుతం ఈ రెండింటికి ప్రధానంగా ఇవ్వాలని అభిప్రాయపడుతున్నాను అగ్రికల్చరుకు సంబంధించి కూడా పెద్దపెద్ద ప్రాజెక్టులు కడుతున్నాము. వాటి అవసరం చాలా ఉంటుంది ; చాలా ఉపయోగం ఉంటుంది ; మంచిదే. ఈ మధ్య చిన్నచిన్న ప్రాజెక్టులద్వారానే ఎక్కువ భూములను irrigate చేయడానికి వీలుంటుందని ప్రభుత్వం గుర్తించినందుకు సంతోషం. మైనర్ ఇరిగేషన్ పనులను speed up చేయడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటున్నందుకు congratulate చేస్తున్నాను. అయితే ఇదివరకు ప్రారంభోత్సవం చేసిన ప్రాజెక్టులున్నాయి ; వరుసగా రాళ్ళు గుచ్చుకుంటూ వెళ్ళినవి. వాటిసంగతి తీసుకోకుండా క్రొత్త ప్రాజెక్టులకు రాళ్ళు వేసుకుంటూ పోయినంతమాత్రాన ఏమి ఉపయోగం ఉంటుంది ? అది మంచిదికూడా కాదు ప్రజలలో దురభిప్రాయాలు కలుగడానికి ఇట్లా రాళ్ళు వేసుకుంటూపోతారు, కట్టేది నిజమా అనే అనుమానం రావడానికి ఆస్కారం ఉన్నది. ఇదివరకు ప్లాన్‌లో నిర్ణయించుకుని ఖర్చుచేసి ప్రారంభోత్సవాలు, చేసిన ప్రాజెక్టులను ఖచ్చితంగా అమలు జరుపుకొంటే తరువాత మిగిలినవాటిని తీసుకోడం మంచిదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు 1961 లోనో ఎప్పుడో కావలి కనుపూరుకాలువకు ప్రారంభోత్సవాలు జరిగాయి. కనుపూరు కాలువకు 15 లక్షలు ఈ సంవత్సరం చూపించారు ఇది చాలా తక్కువ. అంటే కోటి రూపాయలపైగా ఖర్చయే దానికి 15 లక్షలు చూపిస్తుంటే పూర్తి కావడానికి పది సంవత్సరాలు పడుతుంది. ఇంత చిన్న ప్రాజెక్టుకు పది సంవత్సరాలు పడితే ప్రజలకు ఏమి ఉత్సాహం ఉంటుంది ? ఇటువంటివాటిని speed up చేయండి. అదేవిధంగా కావలి కాలువకు కూడా ప్రారంభోత్సవం చేసారు. దాని ప్రస్తావన బడ్జెటులో లేకపోవడం విచారకరమైన విషయం. వీటిని తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. తక్షణం ఉపయోగం ఉండి తక్కువ ఖరీదుతో కట్టగలిగిన ప్రాజక్టులలో సోమశిల ఒకటి. ప్రతిసంవత్సరం చెప్పుకోవడమే కాని ప్రయోజనం కనిపించడంలేదు. తక్షణ ఉపయోగం, తక్కువ ఖర్చు అయ్యేటటువంటి ప్రాజెక్టులను గూర్చి రాష్ట్రప్రభుత్వం ధైర్యంగా కేంద్రప్రభుత్వంతో చెప్పి include చేసేటట్లు చూడాలి Highways కు సంబంధించి మా జిల్లాకు సంబంధించినంతవరకు మంత్రిగారికి తెలియనివిలేవు గూడూరు వెంకటాచలం మధ్య ప్రతిసంవత్సరం ప్రవాహం వచ్చినపుడు ఏదో ఒక బ్రిడ్జి పడిపోతూనే ఉంది. ప్రతిసంవత్సరం రిపేర్సు చేయడానికి లక్షలు ఖర్చు చేస్తున్నారు. అయినా వర్షాకాలంలో diversion of traffic జరుగుతోంది అదృష్ట

పశాత్తు, అది trunk road కూడా. కేంద్రప్రభుత్వం అజమాయిషీక్రింద ఉందో, రాష్ట్రప్రభుత్వ అజమాయిషీక్రింద ఉందో తెలియదు. కాని ప్రతిసంవత్సరం ఇట్లాగే జరుగుతున్నపుడు basic defect ఎక్కడ ఉందో ప్రభుత్వం ఆలోచించకుండా ఉన్నదని మనవి చేస్తున్నాను. ప్రక్కనే రైల్వే లైను ఉంది. గూడూరు వెంకటాచలం నాలుగైదు రైల్వే బ్రిడ్జిలు ఉన్నాయి. వాటి విస్తీర్ణం, పొడుగు ఎంతఉన్నదో, అదే విధంగా ఫర్లాంగుదూరంలో రోడ్డుపై బ్రిడ్జిలు ఎంతవెడల్పు ఉన్నాయోచూస్తే అందులో నాలుగవ భాగమైనా ఈ బ్రిడ్జిలులేవు. అంత వెడల్పు బ్రిడ్జిలనుంచి వచ్చే నీరు ఇంత ఇరుకైన బ్రిడ్జిలనుంచి కొట్టుకుపోలేక బ్రిడ్జిలను కోసుకుపోవడం జరుగుతున్నదని అభిప్రాయపడుతున్నాను. చాలామంది వాటిని చూచిన ఇంజనీర్లు టెక్నికల్ people basic defect ఇదే అని చెబుతున్నారు. ఆ దృష్టితో వాటిని పరిశీలించి, ఎన్నిసార్లు రిపేరు చేసినా కొట్టుకుపోవడం మామూలు అయిపోతోంది కనుక, దండగ అయి నష్టం వస్తున్నపుడు, అటువంటివిరాకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

పంచాయతీలకు, సమితులకు, జిల్లా పరిషత్తులకు కొన్నిరోడ్లు ఇచ్చారు. పది మైళ్ళపైన ఉన్నరోడ్లను వారికి ఇస్తే వారిదగ్గర డబ్బులేదు. పది, పన్నెండు మైళ్ళ రోడ్లు రెండుమూడు సమితులకు connect అయి ఉంటాయి. వారిని రిపేరు చేయాలంటే చేయరు. హైవేస్ రోడ్లు పంచాయతీకి అప్పగించామని హైవేస్ వారు చెబుతున్నారు. Net results రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. కొంతకాలం డబ్బు వచ్చినప్పుడు మట్టిపోయడం, అది కొట్టుకునిపోవడం జరుగుతున్నది. ఆ విధముగా కాకుండా పదిమైళ్లో, పదిహేను మైళ్ళో length fix చేసి దానికిపైన ఉన్నరోడ్లు హైవేస్ తీసుకొని బాగుచేసిపెడితే తప్ప మోక్షం కలగదని అభిప్రాయపడుతున్నాను. మంత్రిగారికి తెలుసును. నెల్లూరు — మూనుమూడి రోడ్డు పద్నాల్గుమైళ్ళ రోడ్డు కాటిపర్తివరకు పోతుంది. అది సమితి రోడ్డు అన్నారు. సమితి దాని ముఖం చూపిన పాపానపోలేదు. పంచాయతీలను చేయమంటే నాలుగైదు పంచాయతీలను connect చేస్తూ రోడ్లుంటాయి. వారికి డబ్బులేదు. వెనుకబడిన పేద ప్రాంతం, అక్కడ ప్రయాణం చాలా కష్టం, అందుచేత ఆ రోడ్లను ప్రత్యేకంగా హైవేస్‌కి కలపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. వి. కృష్ణంరాజు (తుని): అధ్యక్ష మహాశయా గౌరవనీయులైన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, భవనాలు, కమ్యూనికేషన్సు మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్లను బలపరుస్తున్నాను. వారు ప్రతిపాదించిన నాలుగు డిమాండ్ల సందర్భంలో కూడా అన్ని రంగాలలోను ఎంతో ఉత్సాహంతో, ప్రోత్సాహంతో పురోభివృద్ధికాంచిన యీ సందర్భంలో నేను వారి కార్యకలాపాలను గురించి అభినందిస్తున్నాను. రాష్ట్ర

స్థాయిలో ప్రస్తుతం ఉండే ఎమర్జెన్సీ సందర్భంలో దృష్టిలో పెట్టుకుని లేదా దేశ వ్యాప్తంగా ప్రజాక్షేమాన్ని సాంఘిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బ్రహ్మాండమైన వంతెనలు ఏర్పాటు చేయడం విషయంలోకూడా నాకు చాలో సంతోషంగా ఉంది ఎందు చేతనంటే గోదావరిపైన ఆలమూరుదగ్గర భద్రాచలందగ్గర అంతేకాకుండా రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి రాజమండ్రిదగ్గర గోదావరిపైన వంతెనలు ఏర్పాటు చేస్తున్నారంటే ఇది వరకు నేను చెప్పినట్లుగా ప్రస్తుతం దేశానికి ఉండే విపరీత విపత్కర పరిస్థితులలో ఎమర్జెన్సీలో ఇలాంటి పెద్ద నదులపైన రెండుమూడు వంతెనలు ఒకప్పుడు దేశానికి చాలా అవసరమని నా ఉద్దేశ్యం. అంతే కాకుండా గౌతమిపైన సిద్ధాంతముదగ్గర ఇక బ్రిడ్జిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఎప్పటినుంచో చాలకాలంగా ప్రజానీకం ఆశించిన సందర్భములో యిప్పుడు వీరి హయాంలో యిలాంటి ప్రాముఖ్యమైన పనులు చేయడం విషయంలో తప్పనిసరిగా వీరు చేసే కార్యకలాపాలనే భగవంతుడు ఆశీర్వ దిస్తాడు అట్టి పరిస్థితులలో ఈ రోజున రోడ్డు రవాణా సౌకర్యాలే కాకుండా విద్యు చ్ఛక్తి సరఫరా విషయంలో కూడా రాష్ట్రం రాబోయేసరికి per capita 3 units నుంచి ఈ రోజున ఉజ్వలమైన కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలు సును. గ్రామాల విషయంలోనేకాకుండా వ్యవసాయరంగంలోనేకాకుండా ఇండస్ట్రీల సందర్భంలోకూడా విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో రాష్ట్ర స్థాయిలో చేసే కార్య కలాపాలు దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే ఎందుచేతనంటే ఇదివరకు పరిసర రాష్ట్రాలతో మనకుండే విభేద పరిస్థితులను పురస్కరించుకుని ఎంతోకాలంగా శ్రీశైలం వగైరా వగైరా చాలా ఉన్నాయి వాటిలో తగాదాలద్వారా కాలయాపన అవుతున్న సందర్భంలో, మన కాంగ్రెసు నాయకులు డాక్టరు నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో సుబ్బారెడ్డిగారు ఈ కార్యకలాపాలకు మంత్రిగా ఉన్న సందర్భంలో ఉభయులు కలిసి పొరుగు రాష్ట్రాలతో సంప్రదించి స్నేహభావం ఉత్సాహంతో ఎంతోకాలంగా ఉండే తగాదాలను తగ్గించేసి బ్రహ్మాండమైన ప్రాజెక్టు లకు అవకాశం కల్పించడం దేశవ్యాప్తంగా అంతా ఆమోదించిన విషయం. ఎందు చేతనంటే సాధారణంగా మనకు వ్యవసాయరంగంలోనేకాకుండా, ఇండస్ట్రీస్‌కేకాకుండా అన్ని విషయాలలోనూ కూడా వర్తమానంలో కావలసినది విద్యుచ్ఛక్తి సరఫరా. అది అయినప్పుడు మనకు ఉన్నటువంటి ప్రణాళికా బద్ధమైన కార్యకలాపాలను చక్కని స్థాయిలో చేయడానికి వీలవుతుంది. అది ప్రధానంగా కోరుతున్నాం దాని విషయంలో ప్రస్తుత కార్యక్రమంవల్ల లక్షలాది మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా అయే దృష్టిలో అనుకున్న కార్యకలాపాలు అచిరకాలంలోనే సాధించడానికి అవకాశం కలిగించారు బ్రహ్మాండమైన సమస్యను పరిష్కరించడం ద్వారానే వారిని ఎక్కువ అభినందిస్తు న్నాను. అంతేకాదు. యావత్ ప్రజానీకం అభినందిస్తున్నదని తమ ద్వారా మనవి

చేస్తున్నాను. అట్టి పరిస్థితులలో నాగార్జునసాగర్ వగైరా పెద్దపెద్ద ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరుగుతూవస్తున్నది దానికి కోట్లకొలది డబ్బు ఖర్చు చేయడం, రాష్ట్ర స్థాయి ఆర్థిక పరిస్థితిని పురస్కరించుకుని అమలు చేయడం గురించి యోచించాలి. దాని విషయంలో కూడా యిదివరకు ముఖ్యమంత్రిగారు ప్రస్తుతం మీ నాయకులు, సుబ్బారెడ్డిగారు కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి దానికి అయ్యేటటువంటి ఖర్చు కేంద్ర స్థాయిలనే తీసుకువచ్చే ప్రయత్నం చేయడం జరుగుచున్నది. అది తప్పని సరిగా సఫలీకృతం అవుతుందని మేము అనుకుంటున్నాము. మన రాష్ట్రానికి నదుల రాష్ట్రమని ప్రతీతికలదు మనకు చాలా చిన్న నదులున్నాయి. పెద్ద కట్టడాల కాల విలంబనవల్ల సత్వరం ఉపయోగపడడానికి వీలుపడేవి చిన్న నదులే. వాటిలో నీటిని సరఫరా చేసుకొని దేశాన్ని సస్యశ్యామలం చేయవచ్చునని గుర్తించుకోవాలి. చిన్న నదులపైన ప్రాజెక్టులు కట్టి తద్వారా దేశానికి ఎక్కువగా ఆహార సమస్యను తీర్చడమే కాకుండా ఎన్నోరకాల ఉపయోగించవచ్చునని అందరికీ తెలుసును. అట్టి పరిస్థితులలో నేను తమద్వారా వారికి విశాఖపట్నం జిల్లా, శ్రీకాకుళం జిల్లా, తూర్పు గోదావరి మెట్టప్రాంతం నదులు ఏలేరు, పంప, తాండవ, వరాహ, శారద, గోస్తని వగైరా నదులున్నాయని మనవి చేస్తున్నాను. వాటిమీద తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి. ఎక్కడైతే నదులున్నాయో వాటిమీద ప్రాజెక్టులు కడితే దేశవ్యాప్తంగా మెట్ట ప్రాంతాలకు నీరు సరఫరా అయి సస్యశ్యామలం అయి దేశం ఆర్థికంగా వ్యవసాయికంగా అభివృద్ధి పొందడానికి అవకాశం ఉంది. వారుకూడా అదే ప్రయత్నంతో ఉన్నట్లు నాకు తెలుసును. వారి ప్రయత్నం సఫలీకృతం చేయవలసినదని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అట్టి పరిస్థితులలో మెట్ట ప్రాంతాలవారు నిత్యం కరువు కాటకాలతో కృంగి కృశించి విసిగివేసారుచున్న సంగతి పదేపదే మనవి చేయడం జరుగుతూవస్తున్నది. ప్రస్తుతం ఏలేరు, తాండవ, పంప నదులపైన investigation జరగడం, పంప, తాండవపైన foundation stone వేయడం కూడా జరిగింది. అట్టి పరిస్థితులలో అవి తప్పనిసరిగా తీసుకుని సత్వరం వాటి కార్యకలాపాలు చేయడం అవసరం. రోడ్లు విషయంలో ఇదివరకే చెప్పినట్లు వర్తమానంలో ఉండే పరిస్థితులను పురస్కరించుకుని శ్రీకాకుళంలో ఇచ్ఛాపురం లగాయితు నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేటవరకు కోస్టల్ ఏరియా సముద్ర ప్రాంతం 600 మైళ్ళు ఉన్న మాట అందరికీ తెలుసును. ఆ ప్రాంతంలో కూడా సముద్ర ప్రాంతంలో ఫిషరీస్ కార్యకలాపాలకోసం connect చేయడం.అక్కడక్కడ రోడ్లు వేయడం జరుగుచున్నది. ఎమర్జెన్సీ సందర్భంలో తప్పనిసరిగా కోస్టల్ ఏరియాలో రోడ్డు రవాణా అవసరం. దేశానికి అన్ని రంగాలలో protection ఇవ్వడానికి సముద్రతీరానికి తగిన బందోబస్తు ఉండాలి. Inter—state communications ఉండాలి. నదుల

పైన కట్టడాలకు దురదృష్టితో చూస్తే వర్తమాన పరిస్థితులను పురస్కరించుకుని ప్రాధాన్యం యిచ్చి దేశాన్ని పరిరక్షించుకోడానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించి దాని విషయంలో విమగ్నులై ఆ కార్యకలాపాలు చేయడం దేశానికి అన్ని రంగాలలో శుభదాయకమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

సాధారణముగా గోదావరి జిల్లా, గోదావరి జిల్లా అని చెప్పుకొనడం జరుగుతూ వుంటుంది. గోదావరి జిల్లాలోని 4 తాలూకాలకు మాత్రమే గోదావరినది యొక్క నీరు సరఫరా అవడం, తద్వారా సుభిక్షం జరగడం, కాటన్‌దొర ప్రయత్నము, కృషివల్ల గత 100 సంవత్సరాలనుంచి సస్యశ్యామలంగా, పుష్కలంగా వున్నమాట వాస్తవము. రాజమండ్రి, పెద్దాపురం, పిఠాపురం తాలూకాలు మెట్ట తాలూకాలు అలాగే విశాఖ జిల్లాలోకూడ మెట్ట తాలూకాలున్నవి. విద్యుచ్ఛక్తి సరఫరా విషయములోకూడ అన్ని జిల్లాలకన్న ఎక్కువగా వున్నమాట వాస్తవము. జిల్లా కోటా ప్రకారము చూసినట్లయితే ఏ 4,5 సంవత్సరాలకోగాని తూర్పు గోదావరి జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యే అవకాశములేదు. ఏయే తాలూకాలలో విద్యుచ్ఛక్తి సరఫరా అయినది చూసినపుడు తుని మొదలైన తాలూకాలలో ఈనాటికి సరఫరా కాలేదు. కాని ప్రభుత్వము యొక్క అమూల్య సహకారమువల్ల రైతులకు subsidy wells ని ఇచ్చారు. తద్వారా అభివృద్ధికొరకు ఎంతో ప్రయత్నము జరుగుతున్నమాట వాస్తవము. Subsidy wells ద్వారా జరిగే కృషికి విద్యుచ్ఛక్తి కూడ సరఫరా చేస్తే ప్రభుత్వము ఆశించిన గమ్యస్థానానికి చేరే అవకాశము కలుగుతుందని మరొకసారి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రాజెక్టు ఏరియా కాని మెట్ట ప్రాంతాలకు, subsidy wells ఇస్తున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి, విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించవలసినదగా మనవి చేస్తున్నామ. ప్రస్తుతము జరుగుతున్న కార్యక్రమాన్ని బట్టి చూసినపుడు, కొద్ది రోజులలోనే విద్యుచ్ఛక్తి ఎక్కువగా సరఫరా అవుతుందని అనుకొంటున్నాము. అట్టి పరిస్థితులలో ఈ విషయాన్ని పదేపదే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాము. తుని తాలూకాలో coastal area వుంది. ఆ ఏరియాకు నీటి సరఫరా తక్కువ. ఏలేరు పొంగినపుడు ఆ ప్రాంతములోను చాల గ్రామాలను ముంచుతూ వుంటుంది. తుని తాలూకాకు 2 రకాలుగా ఇబ్బంది కలుగుతున్నది. ఒకటి drought conditions. రెండవది నవంబరు నెలలో పడిన అధిక వర్షాలవల్ల ఏలేరు, పంపా, తాండవ నదులు పొంగి 4, 5 అడుగుల ఎత్తున ప్రవాహము వచ్చి చాల ప్రాంతాలను ముంపుచేయడము జరుగుతూ వుంటుంది. ఈ నీరు సముద్రములోకి పోవడానికి కొన్ని కాల్వలు త్రవ్వించినట్లయితే ఈ ముంపులేకుండా పోతుంది. గత సంవత్సరము నవంబరులో పడిన వర్షాలకు కొన్నివేల ఎకరాలు submerge అయి

నది. రెవెన్యూ మంత్రిగారు వచ్చిచూశారు. 10 సంవత్సరాలలో 7 సంవత్సరాలు ఈ ముంపు దెబ్బతిని ప్రజలు కరువు కాటకాలతో బాధపడుతూ వుంటారు. ఇలాంటి విషయాలను ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని, అక్కడున్న ప్రజానీకానికికూడ అన్ని రంగాలలో అవకాశము కల్గించవలసినదిగా మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. పిచ్చయ్య : అధ్యక్షా, విశాఖ జిల్లాలో సాగుకు పనికివచ్చే సారవంతమైన భూమి 35 లక్షలనుంచి 40 లక్షల ఎకరాలవరకు వుంటుందని అంచనా వేయబడింది. ఇంతపెద్ద సంఖ్యలో సాగుకు భూమి వున్నప్పటికి ప్రస్తుతము 8 లక్షల ఎకరాలు మాత్రమే సాగు అవుతోంది. ఈసాగు అయ్యే భూమిలోకూడ ఏటి కాలువలద్వారా 2 లక్షలు, చెరువులక్రింద 2 లక్షలు, మిగతా భూమి వర్షాధారముతోను సాగు చేయబడుతూ వుంది. ఆ జిల్లాలో పంట సగటు రాలుబడి చూసినట్లయితే ఎకరానికి 5 నుంచి 12 బస్తాలవరకు మాత్రమే వుంటున్నది. ఆ జిల్లాలో పండే పంట ఆ జిల్లా ప్రజల అవసరాలకు 3, 4 మాసాలకుమించి సరిపోవడంలేదు. మిగిలిన కాలానికి ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి తీసుకోవలసిన అవసరం వుంది. వరాహా, తాండివ, శారద మొదలైన నదులున్నవి. మా జిల్లాలో ఏడువేల irrigation sources వున్నవి. వాటన్నింటిని develop చేయవలసిన అవసరం ఏంతైనా వుంది. లక్షల ఎకరాలలో వున్న ఈ భూమిని ఏ రకముగా సాగుకు తీసుకొని రావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఈ రోజువరకు లేకపోవడం చాల విచారకరమైన విషయము. ఆ ప్రాంతములో వున్న చెరువులకుగాని, Supply channels కి గాని ఎస్టేటుదారుల కాలములో ఎలాంటి మరమ్మతులు జరుగలేదు. 1947 లో estates taken over అయినవి. ఇప్పటివరకు ఆ 7, 8 వేల irrigation sources లోను సరియైన మరమ్మత్తులు లేవు. ఉన్న చెరువులకు వరదలు వచ్చి గండ్లు పడడము జరుగుతున్నది. తాండవ, వరాహ నదులకు అనేక ప్రాంతాలలో గండ్లు పడడము జరుగుతోంది. ఉన్న నీటి వనరులైన ప్రతి సంవత్సరము దెబ్బతింటూ వుంటే ప్రభుత్వము ఏ రకమైన శ్రద్ధ చూపకుండా అలక్ష్యముగా వ్యవహరిస్తోంది అని మనవి చేస్తున్నాను. ఇతర జిల్లాలలోని పెద్ద ప్రాజక్టులకు కొన్నికోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. విశాఖ జిల్లా విషయము చూస్తే ఉదాహరణకు తాండవా రిజర్వాయరు గురించి మనవి చేస్తాను. దానిపైన కొన్ని లక్షలు ఖర్చుపెట్టికూడ ఈ medium size project ని పూర్తిచేయకుండా వాయిదా వేస్తున్నారు. ఈ రిజర్వాయరును నిర్మించుట పూర్తిచేసినట్లయితే అదనముగా కొన్నివేల ఎకరాల మెట్టభూమిని సాగులోకి తీసుకొని రావచ్చు తాండవా రిజర్వాయరు విషయములో ఇప్పుడైన ప్రభుత్వము శ్రద్ధ చూపించి execute చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. రేఖవాని

పాలెంపగర తాండవానదికి medium size project ను కనుక కట్టినట్లయితే ఇటు గోదావరి జిల్లాకు, అటు విశాఖ జిల్లాకు వరద నిరోధక ప్రాజెక్టుగాను, ఇరిగేషన్ ప్రాజెక్టుగాను రెండు రకాలైన ప్రయోజనాలను ఇచ్చే ప్రాజెక్టుగా తయారవుతుందని ఎన్నో విజ్ఞప్తులు చేయడము జరిగింది. మొదటి ప్రణాళికలో ఈ ప్రాజక్టును చేర్చారు. అది కేంద్రముయొక్క అనుమతికి పంపబడినది. కొంతమంది స్వప్రయోజనపరుల వత్తిడి మూలముగా అప్పుడు drop చేయబడినది. ఇప్పుడు అయినా మంత్రిగారు ఆలోచించి ఈ ప్రాజక్టును నిర్మించినట్లయితే విశాఖ జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలలోని రెండురకాల ప్రయోజనాలను serve చేయడానికి ఉపయోగ పడుతుంది. అందువల్ల ఇదికూడ ఆలోచించాలని కోరుతున్నాను. లోయర్ వరహా ప్రాజక్టును ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీ దగ్గర 1935 లోనే నిర్మించడానికి కావలసిన ఎస్టిమేట్సును వేయడం జరిగింది. టెండర్లు పిలవడము జరిగింది ఈ ప్రాజక్టు నిర్మాణము జరిగినట్లయితే ఎలమంచిలి తాలూకాలో సారవంతమైన భూములలో చెరకును, వరిని పండించడానికి వీలుంటుంది. ఈ ప్రాజక్టు లేకపోవడంవల్ల ఎలమంచిలి ఏ తాలూకాలో సముద్ర ప్రాంతాలలో వున్న కొన్నివేల ఎకరాలు ప్రతి సంవత్సరము వరదలకు గురిఅయి పోవడము, బస్తా పంటకూడా కాకుండా పోవడము, వున్న భూములలో ఇసుకమేట వేయడము జరుగుతున్నది. అందువల్ల లోయరు వరాహా ప్రాజక్టు విషయములో కూడ ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరము తాండవా, వరాహ, శారదా నదులకు వరదలు వస్తున్నవి. వరదలు వచ్చినపుడు రాష్ట్రములో వున్న ప్రవీణులైన ఇంజనీర్లు ఆ spot కి వెళ్ళి, వరదలు వచ్చిన ప్రదేశాలను తనిఖీచేసి, దానికి కారణాలు ఏమిటో పరిశీలించి నిర్ణయాలు తీసుకొనడానికి బదులు వరదలు వచ్చినవని డజనులకొద్ది టెలిగ్రాములు ఇచ్చినప్పటికి ఆ ఏరియాను పరీక్షించడానికి ఇంజనీరింగు సిబ్బందికి తీరికవున్నట్లు కన్పించదు. అందువల్ల ఆ జిల్లాలో వున్న medium size project ను, minor irrigation projects ను develop చేయడానికి కావలసిన వనరులను క్షుణ్ణంగా పరిశీలించి ఆ జిల్లాయొక్క అభివృద్ధికి కృషి చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఏజన్సీ ప్రాంతాలు వున్నాయి. అక్కడ చిన్నచిన్న గడ్డలకు కట్లు కడితే సారవంతమైన భూమి కొన్ని వేల ఎకరాలు సాగులోనికి తీసుకురావచ్చు. కొన్నిచోట్ల గడ్డలకు కట్లు కట్టిన ఫలితంగా వరిపైరు ఎలా పండుతున్నది మనకున్న కొద్ది అనుభవంలో తెలుస్తున్నది. ఏజన్సీ ఏరియాలో వ్యవసాయాన్ని డెవలప్‌చేయటానికి మిగతా ఏ పద్ధతి అవలంబించినా తీవ్రంగా విఫలం అవుతుందని చరిత్ర చెప్పిన అనుభవం. అందువల్ల ఏజన్సి ప్రాంతంలో వున్న వనరులు ఏమిటి, అక్కడ

గడ్డలకు కట్లు కట్టటానికి వీలవుతుందా, అక్కడ భూమిని ఎలా సాగులోనికి తీసుకు రావటానికి వీలుంది అనే విషయాలను పరిశీలించటానికి ఒక కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టును House ముందు పెట్టి ఒక plan ప్రకారం అక్కడ వ్యవసాయాన్ని అభివృద్ధిచేయటానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తాండవ నదికి గత సంవత్సరం సత్యవరం గ్రామం దగ్గర గండ్లు పడ్డాయి. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడింది. గండ్లు పూడ్చనందువల్ల పెద్ద గండిగా తయారై 10 గ్రామాలు మునిగిపోవటం వరిపొలాలు పూర్తిగా దెబ్బతినటం జరిగింది. కాల్ ఎటెన్షన్ ద్వారా మంత్రిగారి దృష్టికి ఆ విషయం తీసుకురాగా ఆ గండ్లు పూడ్చటానికి ఏర్పాట్లు చేస్తామని శాసన సభలో హామీ యిచ్చారు. కాని ఈరోజు వరకు టెండర్లు పిలవటంకాని, గండ్లు పూడ్చటంకాని జరగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఆ గండ్లు పూడ్చించటానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. రేఖవాని పాలెం దగ్గర భూమి కాలువకు కంపకర్ర గట్టు కడుతున్నారు. ఎగువ తాండవ నదికి వున్న గట్లు రాతితో కట్టారు. ప్రతి సంవత్సరం కంపకర్ర గట్టుకు వేయిరూపాయలకు పైగా ఖర్చుపెట్టబడుతున్నది. ప్రతి సంవత్సరం అలా ఖర్చుపెట్టటం వేస్ట్ అవుతుంది. రైతులకు సకాలంలో నీరు అందక వంతుల ప్రకారం వాడుకోవలసి వస్తున్నది. కాల్ ఎటెన్షన్ ద్వారా రాతిగట్టు కట్టాలని నేను కోరితే రాతిగట్టు కట్టటానికి అభ్యంతరం లేదని చెప్పారు. కానీ ఈరోజు వరకు రాతిగట్టు కట్టటానికి పూనుకోలేదు జిల్లా లెవెల్‌లో వున్న ఇంజనీర్లను అడిగితే ఈ సంవత్సరం చేస్తాం, ఆ సంవత్సరం చేస్తాం అని చెప్పటం తప్పితే దానికి పూనుకోలేదు కర్రకంప గట్టు గత సంవత్సరం నీటిపాలు కావటంకంటే 2000 రూపాయలు ఖర్చు అయినా రాతి గట్టు కట్టించాలని కోరుతున్నాను.

ప్రభుత్వం విశాఖ జిల్లాకు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకంగా ఇరిగేషన్ పద్దులో కోటి కోటిన్నర కేటాయించి 5,6 సంవత్సరాలలో 7,8 వేల మైనర్ ఇర్రిగేషన్ సోర్సెస్‌ను జిల్లాపరిషత్, సమితులకు అప్పగించింది కాని వారికి వున్న ఆర్థిక పరిస్థితి చాలా పరిమితమైనది. వారికి వున్న డబ్బులో ఆ పదవిలో సైక్లిక్ ఆర్డర్ ప్రకారం చేయటానికి పూనుకొంటే చెరువులన్ని మరమ్మత్తు చేయటానికి ఏ పది సంవత్సరాలో పడుతుంది. అందువల్ల సమితుల, పరిషత్తుల ప్రమేయం లేకుండా direct గా P.W.D. minor irrigation శాఖవారు మరమ్మతు చేసి వాటిని

వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కోటి రూపాయలు కేటాయించి 5,6 సంవత్సరాలలో ఇవన్నీ సంపూర్ణంగా మరమ్మత్తు అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను

(Sri P.V. Sivayya in the Chair)

అందుకు ఒక కమిటి వేయాలని కోరుతున్నాను. ఎలమంచిలి తాలూకాలోని మెట్ట గ్రామాలలో, సముద్ర ప్రాంతంలో వున్న గ్రామాలలో గత 5,6 సంవత్సరాలలో వర్షాలు కురువక చెరువులు నిండక బాధపడుతున్నారు. అనేక గ్రామాలలోని రైతాంగం, కూలీలు వలసలు వెడుతున్నారు. డొంకాడ, పురిపాడు, జగన్నాధపురం మొదలైన గ్రామాలలో 15 ఎకరాలు వున్న రైతాంగంకూడా మైగ్రేట్ అయి వెళ్ళిపోవటం జరుగుతున్నది. పెద్ద ప్రాజెక్టులు, మీడియమ్ సైజ్ ప్రాజెక్టులు కట్టటానికి కొంత సమయం పట్టినప్పటికీ ముందు చిన్నచిన్న గడ్డలకు కట్లు కడితే కొన్ని వేల ఎకరాలు సాగవుతుంది చీకటి ముఖాసా దగ్గర గొర్రెవాక కొండనపల్లి కొండకుమధ్య ఒక కట్టుకడితే 7,8 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. చెవుడు ఎస్టేటులో వున్న కాలంలో ఎస్టిమేట్స్ తయారుచేయబడి టెండర్స్ పిలవటం జరిగింది. ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు పంపుకొన్నా ఇంతవరకూ పట్టించుకోలేదు. కనీసం చిన్నచిన్న గడ్డల విషయంలో కూడ శ్రద్ధ తీసికొనకపోతే రైతాంగంయొక్క ఆర్థిక పరిస్థితి ఇప్పటికన్న దిగజారిపోయేటట్లుగా వుంది అందువల్ల ప్రభుత్వం నేను మనవి చేసిన అన్ని విషయాలపై శ్రద్ధ వహించి రైతాంగానికి సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ పి. శేషావతారం (నర్సాపూర్) : అధ్యక్షా, నీటిపారుదల సౌకర్యాలకు బహుళ-ప్రయోజక నదీ పథకాల పెట్టుబడికి, అమాంబాపతు నాలుగు పద్దుల క్రింద 45 కోట్ల, 22 లక్షల, 39 వేల రూపాయలు—చాల పొడుగైన పద్దును మంత్రిగారు ప్రవేశపెట్టారు. మన రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులకోసం ఖర్చుచేయబడుతున్న మొత్తాలు చాల హెచ్చుగా వున్నాయి. అవి ఒక రకంగా ఆంధ్ర ప్రభుత్వానికి భారంగా కూడా వున్నాయి, సుదీర్ఘకాలానికి కాని ఫలితానికి వచ్చేవి లేవు. ఇట్టి పరిస్థితిలో చిన్ననీటి పథకాలపై ఎక్కువ ఖర్చుచేసి వాటిని త్వరితగతిలో ఎక్కువ ప్రయోజనకరంగా చేయాలనే ఉద్దేశంతో మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇప్పటికి గరిష్ఠ పరిమితిగా వున్న 1250 లక్షలను 1808 5 లక్షలకు పెంచుకోవటం మిక్కిలి శ్లాఘనీయమైన విషయం. ఈ విధముగా నిర్ణయించినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. చిన్ననీటి పారుదల విషయంలో మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి 5 లక్షల 69

వేల 963 ఎకరాల భూమిని సేద్యంలోకి తీసుకురావాలని అంచనా వేసుకొని 3 వ ప్రణాళికలో మూడవ సంవత్సరం గడిస్తున్న సమయానికి లక్ష 71 వేల ఎకరాలు మాత్రమే సాగులోకి తెచ్చామంటే నాలుగో వంతు కూడా పూర్తి చేయలేక పోయామని అర్థం అవుతున్నది.

అందుచేత రాబోయే 2 సంవత్సరాలలో కూడ తతిమ్మా 3 వంతుల భాగాన్ని కూడ పూర్తి చేసుకోవలసినది. అందుకు కావలసిన మొత్తాన్ని మనం ఖర్చు చేయవలసిన అవసరం ఉన్నది. దానికి అనుగుణంగానే పంచాయతీలకుగాని లేకపోతే అక్కడ ఉండేటటువంటి ఆయా కట్టుదారులకు గాని అక్కడ ఉండే మురుగు కాలవ మరమ్మతులు కాని చిన్న నీటివనరుల యొక్క సదుపాయాల విషయంలో బాగుచేతల కాని, సర్వమూ వాళ్ళకే అధికారం ఇచ్చి వాళ్ళకు అనాహవాన్ని, వాళ్ళకు ఉండేటటువంటి ప్రయోజనాన్ని వాళ్ళే దృష్టిలో పెట్టుకొని చేసేటటువంటి పావకాశాన్ని కలుగజేసినందుకు కార్యక్రమాలు రూపొందించడంలో వారు ప్రవేశపెట్టిన పద్ధతికి మిక్కిలి అభినందిస్తున్నాను. అయితే ఈ సందర్భంలో మన పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అనగా గోదావరి జిల్లా ప్రాంతంలో ఇప్పటికీ ఉన్నటువంటి 2వ పంటకు నీటి సదుపాయాల స్థిరీకరణ చేసిన తరువాతనే ఇక ఏమైనా గోదావరి నీరు కమక అదనంగా లభ్యం అయేటటువంటి సదుపాయములున్నప్పుడు దానిని పెంచడం ఎట్లాగా అనేటటువంటి సందర్భం వచ్చినప్పుడు ఈ మధ్యనే పశ్చిమ గోదావరి జిల్లాలలో జరిగినటువంటి ఇరిగేషన్ కాన్ఫరెన్సుగాని, లేకపోతే ఇప్పుడు చూస్తున్నటువంటి, పరిస్థితులను బట్టి చూసినట్లైతే ఇది ఒక రీతి ఒక వైఖరి, ఉన్నట్లుగా కనపడడంలేదు. దీనిని మంత్రిగారి దృష్టికి మీ ద్వారా ప్రత్యేకంగా తీసుకొని రాదలచుకున్నాము. ఒక cusec గాని లేక ఒక 500 cusec లు గాని అదనంగా వచ్చినదని అనుకున్నట్లైతే దానిని ఏ రకంగా పంచాలి దేనికి పంచాలి అనేటటువంటి మాత్రం ఇక్కడ సరైనటువంటి పద్ధతిని చేసి అమలు చేయించాలని నేను మనవి చేస్తున్నాను. 9-1-1964 సంవత్సరంలో జరిగినటువంటి ఈ పశ్చిమ గోదావరి జిల్లా ఇరిగేషన్ కాన్ఫరెన్సులోకూడ ఇది చాల క్లిష్టమైన పరిస్థితికి దారితీసింది. సుమారుగా 5 వేల ఎకరాలకు నీరు అదనంగా ఇస్తామని అనుకొన్నప్పటికీ ఏ భూమికి ఇస్తారు, ఎలాంటిపంట, ఆ పంట పండినదానికి ఇస్తారా? 0.20 పంట పండినదానికి ఇస్తారా? లేకపోతే బాగా పంటపండినదానికి ఇస్తారా? లేకపోతే చాలాకాలముకు ఇస్తారా, లేకపోతే నివారణ ఉన్నటువంటి ప్రాంతాలకు ఇస్తారా? లేక రెండవ కాంటూరులా, తక్కువ కాంటూరులో ఉన్నటువంటి భూమికి ఇస్తారా? లేకుండేటట్లైతే పూర్తిగా రెమిషన్ పొందడానికి అర్హతపొందిన భూములకు మాత్రం ఇస్తారా అనేటటువంటి నిర్ణయానికి సవరూపము ఏమి లేకుండగా ఇది కేవలం వారి ఇష్టాయిష్టాలమీద ఆధారపడి

మాత్రమే ఈ పంపకము కనుక జరిగితే రైతులకు నిజముగా మనం అన్యాయం చేసిన వాళ్ళము అవుతాము. దీనివల్ల మన ఉదార పద్ధతిని మరొకరకంగా దుర్వినియోగం చేసేవాళ్ళ చేతులలో ఈ విషయములు పెట్టినవాళ్ళము అవుతాము తద్రీత్యా మన ప్రభుత్వానికి అప్రతిష్ట వస్తుందే తప్ప ప్రతిష్ట రాదని ఈ సందర్భంలో ఈ అదనపు నీటి పంపిణీ సూత్రాన్ని స్పష్టముగా స్పష్టీకరించవలసినదని, ఆ విధముగా అధికారులకందరికు ఆదేశాలు ఇప్పించవలసినదిగా ప్రభుత్వాన్ని మీద్వారా నేను కోరుతున్నాను ఇక రెండవ విషయం ఏమిటంటే మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కార్యక్రమాల సందర్భంలో ఇందులో విద్యుచ్ఛక్తి అనేది అందులో ఈ socialist తరహా సమాజాన్ని స్థాపించాలని అనుకొనేప్పుడు దీనికి ఉన్నటువంటి ప్రాముఖ్యత ప్రాధాన్యత ఇంక దేనికిలేదని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. అయితే మన రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం కనుక ఎక్కువ వ్యవసాయ వ్యవహారాలకు ఖర్చు పెట్టాలి. విద్యుచ్ఛక్తిని అనేటువంటి సందర్భం మాత్రమే మనం ఆలోచించుకున్నట్లైతే సంపూర్ణమైన దృష్టి మనకు ఉన్నట్లుగా మనకు తోచదు. కనుక మన రాష్ట్రంలో పరిశ్రమలను ఒక వైపున చూచుకోవాలి. వ్యవసాయ రంగాన్ని మరొక వైపున చూచుకోవాలి రెండూ రెండుకళ్ళుగా భావించి ఇది పూర్తి చేయవలసినటువంటి అవసరం ఉన్నదని చెబుతున్నాను. Planning Commission వాళ్ళుకూడ అభిప్రాయపడి industrial revoution మనకు ప్రధానమైన కర్తవ్యముగా ఈవాళ Planning Commission వారు మనకు నిరూపించారు. అందుచేత వ్యవసాయాన్ని కూడ పారిశ్రామికకరణ చేసేటటువంటి పద్ధతులలో మనము దేశాన్ని తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఉన్నది అంతేకాదు. ఈవాళ వ్యవసాయములో కాకుండా, పరిశ్రమలలో అందులో చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో ప్రత్యేకంగా అభివృద్ధి చేసుకోవాలి. ఒకవేళ పంజాబులో ఎంత బాగా చేసుకుంటున్నారో మరొక రాష్ట్రంలో అంతకన్న బాగాచేసుకుంటున్నారు. అని మనము అయినా చెప్పుకుంటున్నాము తప్ప మన రాష్ట్రంలో దానిని అమలు పరచడం విషయంలో మాత్రం తగినటువంటి ప్రోత్సాహాలు మనము చేయగలుగుతున్నామా లేదా అనేది ఈ సందర్భంలో ఆలోచించవలసిన విషయం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటు చేసుకొన్న తరువాత ఈ మధ్య రేట్లు పెంచుకున్నారు. ఈ రేట్లు పెంచడంబట్టి చిన్నతరహా పరిశ్రమలు ఏ విధంగా ఎఫెక్టు అవుతున్నాయో నిరుత్సాహ పరచబడినాయో మనం చూచుకున్నట్లైతే ఉదాహరణకు ఒక స్టీల్ ఇండస్ట్రీలో 225% ఈ tariff పెంచడం అనేది జరిగింది. అలాగే మెటల్ ఇండస్ట్రీకి కూడ 10% పెంచడం జరిగింది. అదేవిధంగా ఫౌండ్రీస్‌లో work చేసేవారికి 350% పెరిగింది. వాటి యొక్క రేటును వాటి యొక్క ఖర్చును జాగ్రత్తగా ఆలో

చించినట్లైతే 400 unit లు వాడుకొనేవాళ్లు 15 nP. పెట్టుకొనేటటువంటి వాళ్ళు 92 రూపాయలు ఇప్పుడు చెల్లిస్తున్నారు. ఈ క్రొత్తరేటుల ప్రకారంగా, పాతరేటు ప్రకారం రు. 60 చెల్లించేవారు. అంటే రు. 32 లు అదనం అయినటువంటి ఖర్చు పెరుగుతోంది అలాగే స్టీలు ఇన్‌డస్ట్రీని కనుక తీసుకున్నట్లైతే ఇదివరకు ఉన్నటువంటి percenatge కిని ఇప్పుడు ఉండేటటువంటి percentage కిని 20.5% ఎక్కువ పెరిగింది. అంటే వాటికి గిట్టింపు రేటు పెరిగిపోయింది. ఈ పరిస్థితులలో ఇతర రాష్ట్రములు ఉత్పత్తి చేసినటువంటి సరుకులు ఇక్కడ మనకు విపరీతంగా అమ్మకం జరుగుతుంది. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలద్వారా ఉత్పత్తి అయే సరుకులు ఆ పోటీకి ఆగలేనటువంటి పరిస్థితులలో పడుతున్నాయి. తద్రీత్యా వాళ్ళు నిరుత్సాహ పరచబడుతున్నారు. కనుకనే ఏమైనాసరే అవసరమైతే సబ్సిడీ ఇచ్చి అయినాసరే ప్రభుత్వం నష్టంవస్తుంది అనేటటువంటి మాట ఇది ఒక కోణంనుంచి ఆలోచిస్తుంటే ఎదురుగుండా నష్టం రావచ్చు. ఈవాళ బోర్డు నష్టం వస్తుందని చెప్పేసి ఎదురుగుండా అంకెలైతే మనకు కనుపించవచ్చు కాని industries ప్రోత్సహించుకోడంవల్ల ఇది చెల్లించే పన్నులు ఇతర సుంకాలు దీనివల్ల పోషింపబడే కార్మికులు, దీనివల్ల అనేకమందికి వచ్చేటటువంటి ఉద్యోగాలు వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరొక విధముగా తెచ్చుకొనేటట్టు పన్నులు దృష్టిలో పెట్టుకొన్నప్పటికి కూడ ఈ income అంతా చూచుకున్నపుడు ఈ నిరుద్యోగ నివారణకు కావలసినటువంటి సదుపాయాలు చూచుకున్నపుడు ఈ పరిశ్రమలు ఎంత పెరిగితే ఎంత ప్రోత్సాహముచేస్తే ఎంత మనము subsidies ను వాటికి ఇచ్చి వాటికి ప్రోత్సాహము కల్పించగలుగుతామో అంతా బాగా ఈ industries వల్ల మనకు అభివృద్ధి జరుగుతుంది దేశానికి క్షేమము అని అర్థం చేసుకోవాలని కోరుతూ, ఏ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుచ్ఛక్తి రేట్లను మనరాష్ట్రంలో పెట్టుకోవడం అనేటటువంటిది చూచాము. ఈవాళ ఒక small scale industry విషయమే తీసుకుంటే పంజాబులో 8% ఉంటే Mysore లో 10% ఉంటే, Madras లో 14% ఉంటే, Orissa లో 11% ఉంటే, బొంబాయిలో 16.5% ఉంటే, ఆంధ్రదేశం వచ్చేసరికి 23 nP. లు మనకు పెరుగుతున్నది. ఇది వేషదం అనేటటువంటిది జరిగింది. ఒకసారి పరిశోధన చేయవలసిందని అడుగుతున్నాను. మనకు నష్టాలుకూడ వస్తున్నాయని చెప్పేసి మనకు అంకెలుకూడ కనిపిస్తున్నాయి. అయితే నష్టాలు దొంగవాడకంవల్ల ఎంతవరకు వస్తున్నాయి అనేటటువంటి విషయాన్నికూడ ప్రభుత్వం పరిశోధించవలసినదని చెప్పినేను కోరుతున్నాను. ఎందుకంటే ఎక్కడెక్కడ ఈ విద్యుచ్ఛక్తి బోర్డుకి ప్రజలనుంచి సలహా సంఘాలను ఏర్పాటుచేసి తద్రీత్యా వీటికి తగినటువంటి పరిస్థితులు

ఎక్కువ లాభదాయకంగాను, ప్రయోజనాత్మకంగాను ఉండేటట్లు చేయుటకు దీనిమీద ఓ ప్రత్యేకమైన దృష్టి పెట్టుకోవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇదే విధంగా రోడ్ రవాణా సౌకర్యాల విషయంలో ఏలూరువద్ద వచ్చేటటు వంటి railway crossing అక్కడ railway over bridge వేయడం విషయంలో కాని లేకపోతే తాడేపల్లిగూడెం దగ్గర over bridge వేయడం విషయంలో కాని ఇచ్చినటువంటి కేటాయింపు సొమ్ముకు నేను ప్రత్యేకంగా మంత్రిగారికి ధన్య వాదాలు అర్పిస్తున్నాను. అదేవిధంగా ఈవాళ నరసాపురం దగ్గర వశిష్టనది మీద వంతెన నిర్మాణం గురించి ఇదివరకే 25 లక్షలకో ఎంతకో ఒక ఎస్టిమేటు చేసి దానికి ఒక క్రొత్త పద్ధతిలో design చేసి ఒక సంవత్సరంపాటు పట్టినప్పటికి తయారుచేసి ఉం రు. దానికి ఎంతో ఎక్కువ సొమ్ముకాదు. ఇన్నికోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి అవకాశం ఉన్నటువంటి మంత్రిగారు సుమారు 4, 5 లక్షలు ఈ సంవత్సరానికి కేటాయింపు చేయడం ఆయనకు అంతపెద్ద కష్టమైనటువంటి విషయం కాదు. అందుచేతనే విశాలంగా ఆలోచించి ఈ వశిష్టనది మీద నరసాపురం—సకినేట్ పల్లి అక్కడ సుమారు రెండు జిల్లాల సంతటిని ఏకంచేయడానికి వర్తక వాణిజ్య సదుపాయాలకుకూడ చాల ఉత్తమమైనటువంటి చోటు అంతేకాక అక్కడ ఓడరేవు స్థలంఉన్నది కనుకనే ఓడరేవు అభివృద్ధి చేయడంకోసం పూనుకుంటున్నారు కనుకనే ఇది చాల ముఖ్యమైనటువంటి వంతెనగా భావించి దానిని తక్షణమే చేయించ వలసిన దని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్) : అధ్యక్షా, గౌ. సుబ్బారెడ్డి గారు ప్రతిపాదించిన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, భవనాలు, కమ్యూనికేషనులకు సంబంధించిన డిమాండును నేను బలపరుస్తున్నాను. మన బడ్జెటులో డిమాండ్లు అసలు దేశంయొక్క భవిష్యత్తును తీర్చి దిద్దవలసినటువంటి ప్రధానమైనటువంటివని నేను వేరే చెప్పవలసిన పనిలేదు. డిమాండ్లు ఎంత పెద్దవి అయినప్పటికిని ఇన్ని కోట్ల రూపాయలు దీనిపైన ఖర్చుచేయబడుతున్నప్పటికిని ఈ శాఖలను నిర్వహించే సుబ్బారెడ్డిగారినడిగి విచారించుకున్నట్లైతే ఈ డిమాండ్లు అంతనిడివిగా లేవేమోనని పిస్తుంది. వారి కుతూహలం ప్రకారంగా వారు అందజేసినటువంటి ఈ policy statement చదువుకుంటే బోధపడేదేమిటంటే వారు ఆశించిన విధంగా ఆంధ్ర దేశంయొక్క భవిష్యత్తుకు ముఖ్యంగా విద్యుచ్ఛక్తి, కమ్యూనికేషనులు, నీటిపారుదల ఈ శాఖలకు కావలసినటువంటి అభివృద్ధిని శీఘ్రగతిని సాధించాలనుకున్నా ఇంకా ఎంతలేదన్నా 4, 5 రెట్లు ఈ డిమాండ్లకు అదనంగా డబ్బు ఉన్నట్లైతే చాల ఘనంగా అయినటువంటి కార్యక్రమం సాధించగలిగే వాళ్ళము. కాని డబ్బు లోపము

చేత ఇప్పుడు ఉన్న మేరకు ఈయొక్క కార్యక్రమాలన్నీ నిర్వహింప బడుతున్న వనేది తెలిసినటువంటి విషయమే. ముఖ్యంగా సంతోషించదగిన విషయం ఏమిటంటే గత సంవత్సరం మనకు నదీజలాలకు సంబంధించినటువంటి సమస్య ఒకమేరకు పరిష్కారము అయినదనుకొని శ్రీశైలం పోచంపాడు ప్రాజక్టులకు సంబంధించినంత వరకు మన భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూగారిచేత శంకుస్థాపన చేయించుకోవడం జరిగింది చాల సంతోషించ వలసినటువంటి విషయం. అయినప్పటికిని పోచంపాడు ప్రాజక్టు విషయంలో ఈరోజువరకు కూడాను clearance రాకుండా ఉండడం అనేది కొంత నిరుత్సాహం కలిగిస్తూ ఉన్నది. అందు విషయంలో ప్రభుత్వం తీసుకున్నటువంటి ఏవైతే చర్యలున్నాయో వాటినికూడ మేము హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాము. కేంద్రప్రభుత్వంపైన ఇతోధికమైనటువంటి ఒత్తిడిని తీసుకొని రావలసినటువంటి అవసరం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను.

తుంగభద్ర ఎగువకాల్వ అయితేనేమి, వంశధార అయితేనేమి, రాజోలిబండ అయితేనేమి, కడం ప్రాజెక్టు అయితేనేమి వీటన్నింటిమీద ఏవైతే, కార్యక్రమాలు నిర్వహింపబడడానికి బడ్జెటులో మొత్తము కేటాయించినారో అవన్నీకూడా స్పష్టంగా మనము నీటిపారుదల సౌకర్యాలను అభివృద్ధి పరచుకోవాలనే విషయాన్ని రుజువు చేస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఇక చిన్నతరహా నీటి పథకాలు ఏవైతే ఉన్నాయో, వాటికి గత రెండు ప్రణాళికలకంటె ఈ మూడవ ప్రణాళికలో విశేషంగా ప్రాధాన్యత ఇచ్చి, ఇవి గ్రామాలలో సత్వర ఫలితాలను తీసుకువచ్చేందుకు, వాటిని త్వరగా పూర్తిచేయడానికి కావలసిన కృషి ప్రభుత్వము చేస్తున్నందుకు నాయొక్క హర్షాన్ని వెలిబుస్తున్నాను. ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం ఉన్నది. ఈ policy statement లో కూడా ఏదో ఆశించిన విధంగా పని జరుగుతున్నదని కొద్దిగా సంతృప్తి కనపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మేము నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వాళ్ళము కాబట్టి ఒక విషయము మాత్రము స్పష్టము చేయదలచుకొన్నాను. మేము అనేక మంది ఇంజనీర్లను కలుసుకున్నప్పుడు, ఈ నిర్మాణము యొక్క ప్రగతి గురించి ఆలోచించినప్పుడు మేము అర్థం చేసుకొన్నది ఏమిటంటె, ప్రభుత్వము పెట్టుబడి పెట్టేటటువంటి శక్తిలేక చాలాపనులు కుంటుపడుతున్నాయి. కాని ఈవేళ మనము కాస్త అక్కడ establishment కు, engineering and technical staff కు ఖర్చుపెట్టేటటువంటిది చూసుకున్నట్లయితే ప్రతి సంవత్సరం ఖర్చుపెట్టే 10 కోట్లే కాకుండా, 40 కోట్లు ఖర్చుపెట్టవలసి వుంటుందన్నమాట. ఈ staff కు సంవత్సరములో 4 మాసాలు మాత్రమే చురుకుగా పని ఉంటున్నది. మిగతా కాలములో కేవలం files త్రిప్పుకొంటూ కూర్చొంటున్నామని ఆ staff చెప్పి

తున్నారు. అందుకుగాను, ప్రభుత్వము ఇదివరకు, నాగార్జునసాగర్ ప్రాజెక్టులాంటి జాతీయ projects ఏవైతే ఉన్నాయో, వాటిని కేంద్ర ప్రభుత్వము నిర్వహించవలసిన అవసరం ఉన్నదని ఏదైతె చెప్పిందో, దానిని ఇక్కడి ప్రజలు, శాసనసభ ఏకగ్రీవంగా మద్దతు చేస్తుంది కేంద్రప్రభుత్వము అటువంటి సత్వరమైన నిర్ణయం చేయడానికి ప్రభుత్వము గట్టిగా కృషిచేయవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ విషయము వచ్చినప్పుడు, ఏయే గ్రామాలు దానిక్రింద మునిగిపోతున్నాయో, ఆ గ్రామాలప్రజలయొక్క త్యాగాల ఫలితంగానే మనకు భవిష్యత్తులో, పురోగతి ఉంటుందని చెప్పకతప్పదు. అటువంటివి సుమారు 35 గ్రామాలు ఉన్నాయి. 35 గ్రామాలలో 4 వేలనుంచి 5 వేలవరకు కుటుంబాలు ఉన్నాయి. అటువంటి వాళ్ళ విషయంలో ప్రభుత్వము చేయవలసినటువంటి కృషి. ప్రభుత్వము తరఫున ఈరోజువరకు కూడా జరపబడలేదంటె, పొరపాటు కాదేమోనని నేను భావిస్తున్నాను. ప్రభుత్వము ఇంతవరకు కొంత ఆలోచన చేసినమాట వాస్తవమే. కొన్ని కార్యక్రమాలు నిర్వహింపబడడానికి 1960 సంవత్సరములో, 1962 సంవత్సరములోను అందుకు సంబంధించిన G. O. లు అధికారులకు అందజేసినమాట వాస్తవమే. ఇవి అందజేసినప్పటికి, 35 గ్రామాలలో ఈరోజువరకు ఎన్నిగ్రామాల వాళ్ళకు rehabilitation కలుగజేశారు? ప్రభుత్వము చెప్పుతున్నటువంటి సమాచారాన్ని బట్టి సుమారు 4 గ్రామాలవాళ్ళకు అటువంటి సౌకర్యము కలుగజేయబడింది. నందికొండ, పుల్లారెడ్డిగూడెం, కళ్ళేపల్లి, శాంతినగరు అనేటటువంటి చోట్ల వాళ్ళకు కొంత సౌకర్యము కలుగజేయబడిందని అనుకొంటున్నారు. అయితే ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వములో ముఖ్యంగా పనిచేస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారు, P. W. D. మంత్రిగారు, Revenue Minister గారు, వీరందరి దృష్టికికూడా తెచ్చాము. ముఖ్యంగా P. W. D. Minister గారు సానుభూతితో ఈ విషయాన్ని పరిశీలించి నాగార్జునసాగర్ బోర్డు మీటింగు జరగకముందు ఈ అన్ని శాఖలకు సంబంధించినటువంటి మంత్రులతో కూర్చొన్నటువంటి సమావేశములో ఈ సమస్యను తీసుకువచ్చి సమగ్రంగా పరిశీలించి దీనిని సత్వరంగా పరిష్కారం చేయడానికి వారికి సెలవు ఇచ్చినారు. ఈ కార్యక్రమం చాలా త్వరితగతిని, అమలుచేయడానికి పూనుకోవలసిన అవసరం ఉన్నదని మరొకసారి P. W. D. Minister గారికి తమద్వారా విజ్ఞప్తి అందజేసుకొంటున్నాను ఇక నాగార్జునసాగర్ కాలవలయొక్క నిర్మాణానికి కావలసిన భూములను కాస్తా ప్రభుత్వము సేకరించే పద్ధతి చూడవలసిందని కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతములో Hyderabad Tenancy Act అమలులో ఉన్న కారణంగా ఈ రోజుకూడా పట్టేదార్లు ఎవరైతె ఉన్నారో వారు అనేకమంది అమ్ముకునేటప్పటికి,

అమ్మకం పైన, కొనుగోలు పైన కొంత నిర్బంధన ఉన్నందువలన కాగితాలమీద అమ్మకాలు, కొనుగోలు మనకు కనపడక పోయినప్పటికీ, చాలాచేతులు మారినాయి. తరువాత ప్రభుత్వానికి వచ్చినప్పుడు, ఈ land acquisition proceedings జరిగినప్పుడు ఏదో గత కొన్ని సంవత్సరాలయొక్క average rate తో ఈ compensation ను determine చేస్తామనే దృక్పథము పెట్టుకొన్నప్పటికి, ఏ 10, 15 సంవత్సరాల క్రిందటనో register అయిన documents చూడవలసిన పరిస్థితి వస్తున్నది. యధార్థంగా చెప్పాలంటె, మనకు తెలిసినంతవరకు ఈ మధ్య కాలములో register చేసుకొని విక్రయం చేసుకొన్న బాపతు చాలా తక్కువగా ఉన్నవి. ఈ వేళ మనము చూస్తున్నాము. ఈ ప్రాజెక్టు నిర్మాణం ఇదిగో యీ దశకు అవుతుందని మొదట అంచనా వేసుకున్నాము. 100 కోట్లనుంచి 140 కోట్ల వరకు ఈ విధంగా పెరిగిపోతున్నది. ఇదే ప్రత్యక్ష సాక్ష్యమని నేను మనవి చేస్తున్నాను. భూముల ధరకూడా ఎప్పుడో 10, 20 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి ధరమీద వాళ్ళ compensation determine చేయడం న్యాయంకాదు ఈ రోజున market value ఏదైతే ఉన్నదో అది ఈ బడ్జెట్ లో ఉండేటటువంటి ఈ లెక్కలద్వారా determine చేయకుండా, ఈ సమాచారం కనీసం కొనుక్కొన్న వాళ్ళను అడిగినా తెలుస్తుంది. ఆ విధంగా రైతుకు లాభము అయ్యే పరిస్థితిలో compensation determine చేయవలసిన అవసరం ఉన్నది. అంతే కాకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్టుయొక్క కాలవలయొక్క ఖర్చు కొంత తగ్గింపు చేయాలనే ఉద్దేశంతో ఒకసారి పరిశీలన జరిపి. మొట్టమొదట estimate లో ఏవైతె projects కోసం proposals జరిగినాయో, ఆ proposals లో ఒక 7, 8 projects తీసివేయాలనేటటువంటి ఆలోచనకు బోర్డువారు వచ్చినట్లు తెలుస్తుంది. అయితే నేను మనవి చేసేది, ఏయే గ్రామాలనుంచి అయితే కాలవ పోతుందో, ఆ గ్రామాల సౌకర్యార్థం అక్కడి ప్రజల సౌకర్యార్థం కాలవకు ఎగువలో ఉన్నటువంటి భూములకు నిత్యం 24 గంటలు పనిచేయవలసిన పరిస్థితి ఉన్నది. ఆ విధంగా ఎన్ని దోమలు అయితే. ఒక ఏమగ అవుతుందో తెలియడంలేదు. ఈ కొద్దిపాటి సౌకర్యం ప్రజలకు లేకుండా ఇందులోనే కొన్ని లక్షలు, కొన్ని కోట్లు మిగిలించుకొందామని ఆలోచిస్తే స్థానికంగా అక్కడ ప్రజలను ఇబ్బంది పెట్టినట్లు అవుతుందని నేను మనవి చేస్తున్నాను. అటువంటి అస్కారం లేకుండా రైతుల, కూలీల, వీళ్ళయొక్క సౌకర్యాన్ని గుర్తు పెట్టుకొని, ఆ projects కు మొట్టమొదట ఏవైతె estimates వేసుకొన్నారో, ఏ ప్రాజెక్టులు కట్టాలనుకున్నారో, వాటిని కట్టడానికి ప్రభుత్వము పూనుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇక Electricity కి సంబంధించి ఒక విషయం మాత్రం మనవి చేయదలచుకొన్నాను. ఈవేళ గ్రామీణ

ప్రాంతాలలో ముఖ్యంగా వ్యవసాయోత్పత్తికి, వ్యవసాయదారులకు సంబంధించినంత వరకు ఎక్కడా లేని demand ఉన్నది. ఇన్నికోట్లు ఋణము కావాలంటె, అను కొన్న గడువులోపలనే అప్పు వచ్చింది. ఈ వేళ డబ్బులేదనే సాకు కాకుండా ఎట్లాగో మన వ్యవహారం నడుస్తుంది. ఈ డిమాండు మీద మూడు రోజులనుంచి నడుస్తున్నటు వంటి చర్చ గమనించినట్లయితే, ఒక విషయం బోధపడుతుంది. ఈ demand మీద ఇంత డబ్బు ఎందుకు పెడుతున్నారు అనేటటువంటి విమర్శ ఎక్కడా రాలేదు. ఈ డబ్బు చాలదు ఇంకా ఎక్కువ కావాలి, ఈ పనులు సక్రమంగా జరగాలి అనే టటువంటి ఒక్క విమర్శ వస్తుంది తప్పితే మరొక విమర్శ ఏదీరాదు. ఈ పనులకు దుబారా జరుగుతున్నదనే విమర్శ ఏమీలేదు. అవసరమైతే, ఇంకా ఎక్కువ మొత్తాలు కేటాయించాలనే అందరు చెప్పుతున్నారు. Electricity కి సంబంధించినంతవరకు ఈ సంవత్సరం కేంద్రము కొంత అదనంగా సహాయము చేసినప్పటికి, policy statement లో ఈ సహాయము చాలదు అని దృవపడుతున్నది. కాకపోతే, ఒకే సారి ఒక 10 లక్షలు ఋణము కావాలంటె, ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కావలసిందేమిటి శీఘ్రగతిని ఒక ప్రక్కన అభివృద్ధిచేయాలని పంటలు ఎక్కువ పండించాలని చెప్పుతూ ఆ రైతుకు కావలసిన సౌకర్యాలు మనము అందించే స్థితిలో లేకపోతే అభివృద్ధికి తొందరగా చేరుకొనే అవకాశం ఉంటాయని నా మనవి. ఇక నా నియోజకవర్గంలో open air jail campaignఉన్నది.అది ఆదర్శప్రాయంగా ఉన్నదనే విషయము సభవారికి తెలిసినదే. అది ఆదర్శ ప్రాయంగా నడవాలని, ఈ కాలవ నిర్మాణానికి అక్కడపెట్టిన విధానము అంతాకూడా ప్రజలచేత నిర్వహింప బడుతుంది. ఇదివరకు ప్రభుత్వ విధానం ప్రకారం పని ఏదైతె జరుగుతున్నదో అది ఆశించిన మేరకు జరగడంలేదు. వారికి అక్కడ విద్యుచ్ఛక్తి సరఫరా లేకపోవడం ఒక ప్రధాన కారణంగా కనపడుతున్నది. అక్కడ ఆ open air jail campaign యొక్క Budget వివరాల కాస్త గమనించినట్లయితే, సుమారు ఒక లక్ష రూపాయలు దానికి కాస్తా lights, water supply వాటికోసం కావల సిన diesel sets కొనుక్కోడానికిని, వీటన్నిటిమీద ఖర్చుపెట్టడానికి కూడా మొత్తం ఉన్నది.

అదే గ్రామానికి సంబంధించి 3 సంవత్సరాలక్రింద బేతవోలు 5 విల్లేజెస్ స్కీముకు టెక్నికల్ శాంక్షన్ అయినది. Electricity Board శాంక్షన్ చేసింది. దానికి financial commitment ఇస్తూ work order ఇవ్వాలి. అది ఇస్తే 1 లక్ష రూపాయలు జైలు వ్యవసాయానికి ఖర్చుపెట్టితే లక్ష మిగులుతుంది. ఆ విధంగా ఆ గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరం ఆపని ప్రారంభం అయ్యేందుకు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రోడ్డుకు సంబంధించి P. W. D. శాఖక్రింద నిర్వహింపబడేది, కొంత ఆలస్యంగా జరిగినా, కొంత సక్రమంగా కనబడుతున్నది. జిల్లా పరిషత్తుల క్రింద కొన్ని సమితులక్రింద కొన్ని రోడ్లు, ఆ శాఖక్రింద కొన్ని ఈ శాఖక్రింద కొన్ని. జిల్లా పరిషత్తుల క్రింద వేరే ఇంజనీరింగ్ శాఖ, ఇన్ని ఇంజనీరింగ్ శాఖలు ఏర్పడుటలో క్షేమం లేదనే భావన కలుగుతోంది. ఇవన్నీ ఒకే శాఖక్రింద—Public Works Department క్రింద తీసుకుంటే బాగుంటుంది. ఒక P. W. D. road చూస్తే ఎస్టిమేట్సు ఎక్కువ ఉన్నవి, బాగా ఉన్నది. అని చెప్పుకుంటున్నారు. జిల్లా పరిషత్తులకు ఇచ్చే డబ్బు తక్కువ, తినేవారు ఎక్కువ ఉన్నారు కాబట్టి బాగుండలేదంటున్నారు. తినేవారు ఎక్కడఉన్నా కొద్దో గొప్పో తింటారు— పొట్ట క్షేమం కోసంతిని తరువాత దేశక్షేమంకోసం పనిచేసే వారున్నారు. ఇప్పుడు అనేక రోడ్లు వేస్తున్నారు, అవి ఏమవుతున్నవో మళ్ళీ వాటిమీద మట్టి పోస్తున్నారో లేదో, అవి ఎవరి యాజమాన్యంలో నిర్వహిస్తున్నారో, ఎంత మొత్తం కేటాయించారో, అనే వివరాలు తయారుచేసి మొత్తంమీద ఆ రోడ్డు, బిల్డింగ్స్, ఒకే శాఖక్రింద నిర్వహిస్తే సత్ఫలితాలు సాధించడానికి వీలుంటుంది. మనం చేసేపని ఇంకా కొన్నాళ్ళు ప్రజలు హర్షించ దగినదిగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి : అధ్యక్షా, ఈ పబ్లిక్ వర్క్సు శాఖ డిమాండు ఇక్కడ ప్రవేశపెట్టిన దానితో ఏకీభవించలేక పోతున్నాను—అయితే ఈ మంత్రిగారు చాల గొప్ప మనిషి ; వారినిగురించి కొన్ని ప్రశంసనీయమైన వాక్యాలు చెప్పవలసిన అవసరం ఉన్నది. వారు మనిషికి తగినట్లు చాల గొప్ప భావాలుకూడ కలిగినటువంటివారు ; ముఖ్యంగా సత్యం, అహింస ధ్యేయంగా పెట్టుకొన్నటువంటి కాంగ్రెసు పార్టీకి చెందిన వారు. వారు ఈ మధ్య మా తాలూకాకు మా ఆహ్వానాన్ని అంగీకరించి వచ్చియున్నారు. వారికి వయస్సు 68 సం॥లు అనుకుంటాను, వారు ఎప్పుడూ వృధాగా వాగ్దానం చేసే వారుకారు. చేసిన వాగ్దానం తప్పకుండ నెరవేర్చగలిగిన వ్యక్తి. వారు ఎప్పుడూ అసత్యం అనేది పలికి ఉండరు ఇది నేను చెప్పే మాటలు కావు. వేరే ప్లాట్‌ఫారం నుంచి ఇవే మాటలు చెప్పారు. మా ప్రాంతానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న జనం అంతా వీరిని చూచి చాల ఆనంద పడినారు. వారు చేసినటువంటి assurances, ఇచ్చినటువంటి వాగ్దానాలు అన్నీ తప్పకుండ నెరవేరుస్తారని గొప్ప ఆశ పెట్టుకొని ఉన్నారు. ముఖ్యంగా తుంగభద్ర ఎగువ కాలవది ఎన్నడో మెకంజీ స్కీము వేశారు. దానిప్రకారం మొట్టమొదట అనంతపురం జిల్లాలో జరిగిన తరువాత మా పులివెందల తాలూకాకు కూడ తప్పకుండ వస్తుందని వాగ్దానం ఇచ్చారు. మేము విన్నవించుకున్నాము— ఈ కాలవ వస్తుంది అంటే వస్తుందని చెప్పండి, రాదనంటే రాదని

చెప్పండి. రాదని చెప్పితే ఆవిధంగా ప్రజానీకానికి చెప్పి ఆ కాలవ రాదని, మనం ఈ విధంగా కష్టపడవలసినదేనని, మనం ఈ వర్షంలేని గడ్డలో ఉన్నప్పటికీ అందరితోబాటు పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వానికి సహాయం చేస్తూందాము. మరి ఎందుకు ఈ సంకుచిత భావాలతో కాలవ రాకుండా చేస్తున్నారో, అయినప్పటికీ ఓర్చుకుందాము_ అని ప్రజలకు నచ్చచెప్పి ఊరుకుందామా అంటే, మంత్రిగారువచ్చి తప్పకుండ ఆ కాలవ వస్తుందని వాగ్దానం చేశారు. పులివెందల ప్రాజెక్టు తప్పకుండా చేబట్టుతామని చెప్పారు. ఈ మధ్య ఇరిగేషన్ కమిటీ మీటింగులో ఒక అవకాశం కల్పించుకొని అడిగితే ఈ ప్లానులో ఆ ప్రాజెక్టులేదని, నాల్గవ ప్రణాళికలో చూస్తాము, అప్పుడుకూడా సెంటరు వప్పుకుంటుందో లేదో అని సందేహాస్పదముగా చెబుతున్నారు_ అయితే మంత్రిగారు వాగ్దానము నెరవేరుస్తారా అనేది ఇప్పుడు చూడడానికి మాకు అవకాశం వచ్చింది. ఒక్క కాలవ విషయమేకాదు, విద్యుచ్ఛక్తి విషయంకూడ దానిలో చెప్పారు. విద్యుచ్ఛక్తి విషయములో ప్రభుత్వము పెట్టిన పాలసీని నేను వ్యతిరేకిస్తున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు చాల తక్కువ మొత్తము కేటాయించారు. మనది ఎక్కువ వ్యవసాయంమీద ఆధారపడిన జనాభా కలిగిన రాష్ట్రం. అధిక ఆహారోత్పత్తి కావాలని ఇతర దేశాలకుకూడ పంపేందుకు చెరకు మొదలైన పంటలు పండించాలని అంటున్నారు. విదేశీ ద్రవ్యం సంపాదించాలంటున్నారు, అటువంటప్పుడు వ్యవసాయాభివృద్ధికి ఎంతో సహాయం చేయవలసివున్నది. ముఖ్యంగా నీరు కావాలి, నీరు తోడుటకు విద్యుచ్ఛక్తి ఎంతో అవసరమని ఎన్నిసార్లు విన్నవించుకొన్నా చెవిటివానిముందు శంఖం ఊదినట్లున్నది. మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు చెప్పారు_పవరు ఉత్పత్తి తక్కువగా ఉన్నదని హంపీలో రెండు జనరేటర్సు దాదాపు జనవరి ఫిబ్రవరికి తయారవుతవని అప్పటికి తప్పకుండ బలపనూరు సబ్‌స్టేషన్, వేంపల్లి సబ్‌స్టేషన్ కట్టించి తప్పకుండ సప్లయి చేస్తామని వాగ్దానం చేశారు. మాకుకూడా తెలుసు__హంపీలో తయారైనది. ఇప్పటికైనా ఈరెండు సబ్‌స్టేషన్స్ చేబట్టుతారాఅంటే అదీ కనబడుటలేదు. ఎలక్ట్రిసిటీబోర్డులోనైనా ఈ ప్రణాళికలు ఉన్నవా అంటే అదికూడ సందేహాస్పదముగా_ఉన్నది. ఇటువంటి వాగ్దానాలుచేసి, ఎన్నడూ అబద్ధం చెప్పనటువంటి గొప్పమనిషి ప్రజానీకానికి ఎస్యూరెన్సుఇచ్చి, ఇక్కడ బడ్జెటులో చేర్చలేదంటే ఆశ్చర్యముగా ఉన్నది. ఇప్పుడు విద్యుచ్ఛక్తి ఉన్నప్పటికీ రైతాంగం కోర్కెలు నెరవేర్చడానికి వెనకాడుతున్నారు. కరువు కాటకాలతో ఉండేటట్టువంటిది మా ప్రాంతం. మాకు దిగువన నెల్లూరు జిల్లా ఉన్నది. తుంగభద్ర నీరు పెన్నలోపడి, ఆ పెన్ననుంచి అది మా ఇంటి ముందునుంచి ప్రవహిస్తూ నెల్లూరుకు పోతుంది. హంపీనుంచి పోయే విద్యుచ్ఛక్తి తీగెలు, పోల్సు, మా నెత్తిమీదనుంచి పోతుంటాయి. మేము మాత్రం ఆ నీరు చూస్తూంటాం,

ఈ తీగెలు చూస్తూంటాం. మేము క్షామంతో బాధపడాలి. మా దిగువ జిల్లా భూములు సారవంతంగా ఉండాలి. వారికి నీరు విద్యుచ్ఛక్తి కావాలి. మేము వెనుకబడి ఉన్నవారమని ఎంత బ్రతిమాలి చెప్పుకున్నా ఇంతవరకు మాకు ఒక్క స్కీముకూడ చేపట్టుటలేదు. ఇదిచాల ఘోరముగ ఉన్నదని మరీ మరీ విన్నవించుకుంటున్నాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టటానికి మనకు డబ్బులేదు కాబట్టి అది సెంట్రల్ గవర్నమెంట్ తీసుకోవాలని మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటుతో పోరాడటం హర్షించదగిన విషయము మనం భరించలేం కాబట్టి పెద్దపెద్ద ప్రాజెక్టులు కేంద్రం తీసుకొంంటే బాగుంటుంది. రాష్ట్రప్రభుత్వం పెద్ద ప్రాజెక్టులకు ఖర్చుపెట్టేడబ్బు చిన్న ప్రాజెక్టులపై ఖర్చుపెట్టి ఆ డబ్బు సద్వినియోగం చేయమని కోరుతున్నాను. కొంత డబ్బు చెఱువుకట్టలు కట్టేదానికి వాగులు కట్టేవానికి ఇస్తామని చెప్పారు. మా తాలూకాలో, పులివెందల తాలూకాలో నాయుడుచెరువు అని ఒక చెరువు ఉంది. అది ఎప్పుడో పూర్వంపెద్దలు నాయుడుగారు కట్టించారు. దానికి ఒక మోట తెగిపోయింది. అది రిపేర్ చేయటానికి లక్ష రు ॥ 75 వేల రు.॥ అవుతుంది. అది చిన్నపని. చిన్న నీటివసరులకు మేము సదుపాయాలు చేస్తున్నామని ఇక్కడ ఉపన్యాసాలు బ్రహ్మాండంగా చెబుతూఉంటారు. కాని యీ చిన్నపని — ఆ చెరువు రిపేర్ ఇంతవరకు చేయలేదు. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వారి స్కిల్ ఏమిటో నాకు తెలియదుగాని — ఈ చెరువులో ఎక్కువ నీరు నిండదని, యీ నదికి నీరురాదని అన్నారు. నీరు హెచ్చువచ్చినపుడే చెరువుకట్ట తెగిపోతుందనేది పల్లెటూళ్ళలో ఎవరికైనా అర్థం అవుతుంది. చెరువుకట్ట తెగిపోయిందంటే అర్థం ఏమిటి? నీరులేకుంటే కట్ట తెగిపోదు. చివరకు ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వారిని బ్రతిమాలి నీరువస్తుందని వారిని ఒప్పిస్తే, వెనకమైన్స్ ఉన్నవి, అవి మునిగిపోతాయని అంటారు. వారు ప్రత్యక్షంగా అక్కడకువచ్చి చూసి, కాలితలు ఎత్తి, ఇక్కడమైన్స్ ఉన్నవి, దీనికి నీళ్లురావు అన్నది చూపిచెప్పే ప్రమేయమే కలుగలేదని చెప్పటానికి విచారంగా ఉంది. వేల్పులో బుగ్గచెరువు ఉంది. అది శాంక్షన్ చేసినామన్నారు. ఇప్పటికి సంవత్సరమైనది. ఇంతవరకు అది చేపట్టలేదు. వాసుదేవరావుగారు చెప్పినట్లు డిపార్ట్‌మెంట్‌వారిని అడిగితే సమితివారిని అడగమంటారు. సమితివారిని అడిగితే పరిషత్‌వారిని అడగమంటారు. జిల్లాపరిషత్‌లో ఉన్న పి.డబ్ల్యు డి వారిని అడిగితే ఎప్రూవ్ చేయాలి. అదఇంకా కాలేదు అంటారు. ఈ విధంగా ఆలస్యం జరుగుతున్నప్పుడు—మనం అధికోత్పత్తి, అధికాహారోత్పత్తి చేయాలంటే సాధ్యంకాదు. మనం సమితికి ఇక్కడనుండి డబ్బు పంపించినపుడు ఒక సంవత్సరానికిగాని ఆ డబ్బు అక్కడకు చేరటంలేదు ప్రభుత్వం యీ విషయంలో తగినశ్రద్ధ తీసుకొని త్వరగా యీ చిన్న పనులు చేయటానికి కృషిచేయాలని కోరుతున్నాను. గోదావరిపై రోడ్ కడుతున్నారు; సంతోషమే. మా ప్రాంతంలో చిన్నచిన్న రోడ్స్ ఉన్నవి. మద్రాస్

నుండి బొంబాయి పోయేరోడ్—సివిల్ రోడ్—చాలా ముఖ్యమైనరోడ్ ఉన్నది. దానిపై ఎంతో ట్రాఫిక్ ఉంటుంది. ఆ రోడ్ చిత్రావతి దాటాలి. పెన్నానది దాటాలి. కొండాపురందగ్గర చిత్రావతిపైన వంతెన కాకపోయినా చిన్న చప్పటఅయినా కట్టి వెహికిల్స్ పోయేదానికి సదుపాయం కలుగజేయాలని కోరుతున్నాను. నేను చెప్పినవి చాలా చిన్న పనులు. మంత్రిగారు అక్కడి ప్రజలకు ఎస్యూరెన్స్ ఇచ్చి వచ్చినారు. వారు పెద్దవారు "58 సంవత్సరాలలో నేను ఎప్పుడూ అబద్ధం పలకలేదు" అని వారు అన్నారు. వారుచేసిన వాగ్దానాలను ఇప్పటికైనా నెరవేర్చి తాము సత్యవంతులని రుజువు చేసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ పద్దు చాలా విస్తృతమైన పద్దు. తిండి, విప్పు, నీరు, ఆహారానికి సంబంధించినది. ఇది ఒక ఇరిగేషన్ యేకాదు; ఇరిగేషన్, రెవెన్యూ, ఎగ్రికల్చర్ యీ మూడింటికి సంబంధించిన సబ్జక్ట్ గనుక, ఇది చాలా కీలకస్థానం తీసుకొంటున్నది. కేటాయింపులసంగతి ఎలా ఉన్నప్పటికీ, ఆ కేటాయింపుల వినియోగం విషయం చూసినపుడు కొంత విమర్శకు ప్రభుత్వం గురికావల్సే అవకాశం కనబడుతున్నది. ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టులు, డామ్‌లు కట్టలేకపోవచ్చును. చిన్న తరహా పనులు, తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాలువచ్చే గణనీయమైన పనులుకూడ చేయటానికి పూనుకోక అశ్రద్ధ చేస్తున్నారు. ఒక ఉదాహరణ చెబుతాను. బెజవాడ ఏలూరు కెనాల్‌కు సంబంధించిన విషయము. అది దాదాపు 40 మైళ్ళ పొడుగు ఉంటుంది.మూడువంతులు కృష్ణా జిల్లాలో, ఒకవంతు పశ్చిమ గోదావరిజిల్లాలో ఉంది ఇక్కడకోటాను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనక్కరలేదు. కాని, ఆ కాలవను మాత్రం ఇంప్రూవ్‌మెంట్ చేయవలసిన అవసరం ఉంది. బేరేజ్ కట్టటం జరిగింది. షట్టర్స్ పెంచటం జరిగింది. కాని ఆ కృష్ణ కాలవలో నీరు ఉండేది చాలా తక్కువ. మొట్టమొదట దానిక్రింద ఆయకట్టు ఉద్దేశించింది 38 వేల ఎకరాలకు. కాని యీనాడు కొల్లేటి బెడ్‌తోసహా కలుపుకొన్నట్లయితే లక్ష 28 వేల ఎకరాలదాకా ఆయకట్టు ఉంది. ఒక ఏలూరు సెక్షన్‌లోనే 55 వేల ఎకరాలు ఉంది. మన లక్ష్యానికి, ఆయకట్టుకు ఆ కాలువకట్టిన రోజుల్లో ఉన్న పరిస్థితికి ఏమీ సంబంధంలేకుండా ఒకదానికొకటి కో-ఆర్డినేషన్‌లేకుండా ఉండటంవల్లనే ఆహారపంటలు తగ్గటానికి యీనాడు ఆస్కారమైనది. ఆహారముయొక్క ప్రాధాన్యత, ఆహారముకొరకు కొన్ని కోట్ల రూపాయలు మనం ఖర్చుపెడుతున్న సంగతి, గత సంవత్సరం ముఖ్యంగా ధాన్యం పంట తగ్గిందన్నసంగతి మనకు తెలుసు. అయినప్పటికీ ఈ విషయంలో శ్రద్ధ వహించకపోవటం నిజంగా క్షమార్హం కాదని నేను అనుకొంటున్నాను. ఏలూరు రెగ్యులేటర్‌దగ్గర వాటర్ లెవల్ పదిన్నర, పన్నెండున్నర అడుగులవరకు మెయిన్‌టెయిన్ చేయవలసి

ఉంటుంది. అలాగే ఈస్టరన్ లాక్స్‌వద్ద తొమ్మిదిన్నర, పదిన్నర అడుగులవరకు వాటర్‌లెవల్ మెయిన్‌టెయిన్ చేయవలసి ఉంటుంది. ఆ విధంగా చేసినపుడు కొంత వరకు మనకు ఉపయోగపడటానికి అవకాశం ఉన్నది. ముఖ్యంగా యీ కాలవకు సంబంధించినంతవరకు మెరక ప్రాంతంనుండి వచ్చే మురుగు పోవటానికి అనేక టన్నెల్స్ ఉన్నవి. ఆ టన్నెల్స్‌కు సంబంధించిన వెంట్స్ చాలా చిన్నవి అవటంవల్ల ఒక్కొక్కసారి నీరు పొంగటం జరుగుతుంది. కాలవకు తూట్లుపడటం, గండ్లుపడ టంవల్ల పంటలు పాడవుతున్నవి బెజవాడ—ఏలూరు కాలవను డ్రైడెన్ చేయించ వలసి ఉన్నది. లోతు చేయించవలసి ఉన్నది. ఇంప్రూవ్‌మెంట్ చేయించవలసి ఉన్నది. విజయవాడ, గుణదల, కేసరపల్లి, పెరికేడు, పెదపాడు, రామిలేరు, తేంప్రోలు, వట్లూరు, వగైరా ప్రాంతాల్లో ఉన్న అండర్ టన్నెల్స్‌ను అక్కడ ఉన్న బ్రిడ్జిలను వెడల్పుచేస్తే తప్ప యీ సమస్య పరిష్కారంకాదు. దానిగురించి శ్రద్ధ వహించవలసి ఉన్నది. మినిమమ్ రిపేర్స్, మినిమమ్ ఇంప్రూవ్‌మెంట్ ఏమిటంటే- యీ వేసవికాలంలో త్రవ్వటం అన్నమాట. కాంట్రాక్టర్స్‌కు భూదేవికి ఉన్న సంబంధం అర్థం అవుతుంది తప్ప అధికారులకు వారికి ఉన్న సంబంధం ఏమిటో అర్థంకాదు. కాలవను త్రవ్వుతామంటారు. అంటే అక్కడ భూదేవిని త్రవ్వవలసి వస్తుంది. కాని అక్కడఉన్న కాంట్రాక్టర్స్ భూదేవిని లాలిస్తూ ఉంటారు, దువ్వుతూ ఉంటారు. గోకుతూఉంటారు. కాని త్రవ్వరు. కాని దానిఫలితంగా వచ్చేడబ్బును మాత్రం అనుభవిస్తారు. అందువల్ల మనకు వచ్చిన ఫలితం ఏమిటంటే - పంటలు పండకపోవటం, రైతులు ఇబ్బంది పడటం. ఈ పరిస్థితి సరిదిద్దవలసి ఉంది. ఈస్టరన్ లేక్స్‌నుండి ఒక చిన్న ఛానల్ త్రవ్వారు. అది పది, పదకొండుమైళ్ళు ఉంటుంది. అక్కడ నీరు అందదు. దానికితోడు వేరే పంపింగ్ స్టేషన్‌కూడా పెడుతున్నారు. అది పెట్టి అదనంగా 1500 ఎకరాలకు నీరు ఇవ్వటానికి ఉద్దేశించారు. అది తప్పేమికాదు. కాని ఆ కాల్వలో నీరు మెయిన్‌టెయిన్ చేయాలంటే కనీసం తొమ్మిదిన్నర, పదిన్నర అడుగులవరకు నీరును మనం నిలపవలసిఉన్నది. అక్కడనీరు నిలిపే శ్రద్ధలేదు. ఊరికే కళ్ళనీళ్ళు తుడవటానికి అక్కడొక పంపింగ్ స్టేషన్, ఇక్కడొక పంపింగ్ స్టేషన్‌పెట్టి ఆశలు రేకెత్తించటం తప్ప, ఫలితం మాత్రం శూన్యంగా ఉంది. వరదలు వాగులవల్ల చాలానష్టం వస్తున్నది సెంట్రల్ గవర్నమెంట్‌దానికి సంబంధించిన డేటా ఇవ్వమంటున్నారు. ఈ ప్రభుత్వం డేటా ఇచ్చామంటున్నారు ఆ డేటా తమదగ్గర ఉన్నదని మంత్రిగారు అంటున్నారు. కాని ఆ డేటా సెంట్రల్ గవర్నమెంట్‌కు చేరలేదని మాకు తెలుసును ఏఏ వాగులకు అడ్డగట్లు కట్టినట్లయితే వరదలు నివారింపబడి. పంటలు కాపాడగలమనేది వివరంగా వరద నివారణ పథకాలు తయారు చేయవలసిఉంది. ఫలానా యీ రిజర్వాయర్స్ కడితే, యీ ఫ్లడ్‌కంట్రోలు మెజర్స్ తీసు

కొంటే ఇంతధాన్యం పండించవచ్చును; ఫలానా యీ వాగుకు యీ కట్టకడితే ఇన్ని ఎకరాలలో పంట కాపాడవచ్చును; అని వివరంగా డేటా తయారుచేసి, ఆ డేటా సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపిస్తే మనం అందుకు ఫండ్స్ తెచ్చుకొనే అవకాశం ఉంది. ఆ డేటా కావాలని మా పార్లమెంట్ సభ్యురాలుకూడ యీ ప్రభుత్వానికి వ్రాసింది ఆ డేటా ఇంతవరకు వారికి చేరలేదు. ఆ డేటా ఇచ్చినట్లయితే తమ్మిలేరు, ఎర్రకాలవ సెంట్రల్ గవర్నమెంట్ దృష్టి ఆకర్షించటానికి యీ మీడియమ్ ప్రాజెక్టులను శాంక్షన్ చేయించటానికి అవకాశం ఉంది. ఆ డేటా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను ఏలూరులో తరచుగా కరెంట్ ఫెయిల్ అవుతూఉన్నది. మా ప్రాంతంలో పగటిపూట చాలా అద్భుతంగా దీపాలు వెలుగుతూఉంటాయి. అయినప్పటికి కొన్ని ప్రాంతాలలో పగటి పూట చాల అద్భుతంగా దీపాలు వెలుగుతాయి రాత్రిపూట దీపాలు వెలగడంలేదు. అనేకసార్లు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు దృష్టికి, Electricity Department దృష్టికి తెచ్చాను పగటిపూట లైట్లు వెలగడం, రాత్రిపూట దీపాలు మానివేయడం సరిపోతున్నది. ఇది మరొకసారి house దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను P. W. D. సంగతి చూసినట్లయితే మొత్తంమీద ప్రపంచం సంగతి ఎట్లా ఉన్నా ఇండియాలోచెడ్డ అంతా దీనిలోనే మూర్తిభవించి ఉన్నదా అనేదిమాత్రం కన్పిస్తోంది. ఈ department యొక్క ప్రాధాన్యత, కీలక స్థానాన్నిబట్టి యిటువంటిది జరిగిఉండవచ్చు. కాని ఈ విషయంలో శ్రద్ధ వహించకపోయినట్లయితే funds చాలవరకు waste అవడానికి అవకాశం ఉన్నది దానివల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. ఇంతకంటె ఎక్కువ control ఇంతకంటె ఎక్కువ అజమాయిషీకూడ కావలసివస్తుంది. కొన్ని ఉదాహరణలు చెపుతాను. Budget కు సంబంధించినంతవరకు యిక్కడ House లో pass అయిన తరువాత, కేటాయింపులు చేసుకున్నతరువాత రకరకాలుగా మార్చేస్తున్నారు. అంచనాలకు. revised అంచనాలకు actual కు వ్యత్యాసాలు చాలఅమితంగా కన్పిస్తున్నాయి ఒక rule, rhyme లేకుండా పోతున్నాయి. ఇక్కడ House లో pass చేసిన తరువాతకూడ అంచనాలు మారడం, రకరకాలుగా తలక్రిందులు అవడం జరుగుతోంది. ఈ మధ్య house కు సమర్పించిన report ఉన్నది. 622 క్రొత్తపనులు, ఒక్కొక్కటి రు. 20 వేల, లేక 20 వేల రూపాయలకుపైన ఖర్చు అయ్యేది. Specific గా budget sanction లేకుండా చేసేశారు. ఇంక House సంగతి ఏమిటో యిక్కడ pass చేయడం ఏమిటో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 622 పనులు ఒక్కొక్కపని రు. 20 వేలు, 20 వేలకుపైన విలువచేసేవి. specific గా budget sanction కాకుండానే జరిగిపోయినాయి. అవి కాకుండా 37 పనులు ఉన్నాయి. కాంట్రాక్టరులకు అగ్రిమెంట్లులేవు. సంతకాలు లేవు. ఏమీలేకుండా 37 పనులు జరిగిపోయినాయి. 37

పనులకు జరిగినమేరకు డబ్బు యివ్వడంకూడ జరిగింది. కాని కంట్రాక్టరు సంతకం పెట్టిన పాపానపోలేదు. ఇవి చూసినట్లయితే మన ఆజమాయిషీ, మన శ్రద్ధ ఎలా ఉన్నదో కన్పిస్తున్నది—ఇందాక చెప్పాను. అంచనాకు revised అంచనాకు, actual కు సంబంధం ఉండడంలేదు. ఈ విధంగా సంబంధంలేకపోవడంవల్ల డబ్బు ఏవిధంగా పాడు అవుతున్నదో, లేకపోతే designs మార్చినందువల్ల ఎంతనష్టం వస్తున్నదో చెప్పవచ్చును. ఉదాహరణకు మూసీ ప్రాజెక్టు సంగతి చూసుకుందాము. మూసీప్రాజెక్టు అంచనా రు. 118 లక్షలు వేశారు. Revised అంచనా రు. 215 లక్షలు. ఆఖరికి actual గా అయింది రు. 277 లక్షలు అవి చెప్పారు. ఈ ప్రాజెక్టువల్ల మంచి return ఉంటుంది. లాభం ఉంటుంది అంటారు. ఆ లాభంకూడ చెప్పారు. మొట్టమొదట మనం 3.80 return అన్నారు. తరువాత 2 47 అన్నారు. తరువాత nil అని చెప్పారు. అంతా తయారైన తరువాత వచ్చేటటువంటి return పెద్దసున్న అన్నమాట. నారాయణపురం ఆనకట్ట ఉన్నది. దానికికూడ 54 లక్షలపైన అంచనా వేశారు. అది revised అంచనా 99 లక్షలు వచ్చింది. ఆఖరికి 75 లక్షలకు తగ్గిపోయింది. దానికికూడ return వేశారు. 6.2 అని వేశారు. Revised వచ్చేటప్పటికి 3.5 అన్నారు Actual గా తయారైన తరువాత . 06 అన్నారు. ఇలా చూసుకున్నప్పుడు చాల అన్యాయం జరుగుతోందని చెప్పవచ్చును. హడావిడిగా డిజైనులు మార్చివేయడం. తలక్రిందులు చేయడం యివన్నీ చూసుకున్నట్లయితే గజిబిజిగా వ్యవహారం జరిగి డబ్బు సద్వినియోగం జరగకపోవడానికి వీలుఉన్నది కంట్రాక్టరుల ఎడ వీరికి యింత అభిమానము, ప్రేమ ఎందుకో నాకు అర్థం కావడంలేదు. ఒక కంట్రాక్టరు తనపని పూర్తిచేసిన తరువాత గవర్నమెంటుకు యివ్వవలసిన డబ్బు యివ్వకపోయినాసరే చప్పుడుకాకుండా చాలకాలం ఊరుకుంటారు. కొన్ని examples నేను చెపుతున్నాను. ఒక కంట్రాక్టరు 1959లో పని పూర్తిచేసి వదలివేశాడు. అతను దగ్గర దగ్గర $6\frac{1}{2}$ లక్షల రూపాయలు యివ్వాలి. $6\frac{1}{2}$ లక్షల రూపాయలు ఆ contractor దగ్గరనుంచి గవర్నమెంటు recover చేయాలి. కాని చేయలేదు. ఒక పెద్ద ఆసామి ఉన్నాడు. ఆయన రు. 1,18,000 విలువచేసే tools గవర్నమెంటుకు return చేయాలి. ఆయన చేయలేదు. 4 సంవత్సరాలు చేయకపోయినా గవర్నమెంటు చప్పుడు కాకుండా కూర్చున్నది 1962 వ సంవత్సరం వరకుకూడ ఆయన చేయలేదు మరి కొందరు contractors ఉన్నారు. వారు 4 సంవత్సరాలక్రితమే పని ముగించి వేశారు. రు. 2,78,000 విలువచేసే tools పని చేయడానికి గవర్నమెంటు వారికి యిచ్చారు ఆ tools వారు return చేయలేదు. 4, 5 సంవత్సరములు return చేయకపోయినా ఊరుకుంటున్నారు. ఈ విధంగా నాలుగైదు సంవత్సరాలు ఊరుకున్నట్లయితే వాటి గతి ఏమిటి? ఆ tools ఎక్కడ ఉన్నట్లు? చివరకు realise చేయ

డానికి మనకు వస్తాయా, రావా అవి చూసుకున్నట్లయితే నష్టం కలుగుతుంది. మరొక contractor రు. 1,12,000 hire charge యివ్వాలి వాళ్ళు యివ్వలేదు. ఇవ్వక పోయినా గవర్నమెంటు చూస్తూ కూర్చున్నది. ఎప్పుడో realise చేస్తాము అంటారు. అంతా అయిన తరువాత, వాడు దివాళా అయిన తరువాత realise చేస్తే చాలనష్టం. ఆఖరికి లెక్క చూసుకుంటే మూసీ ప్రాజెక్టు వ్యవహారంలో అవసరంగా 4 లక్షల రూపాయల సామాను ఎక్కువ తెప్పించారు అని తేలింది. Plan వేసుకున్నాము ఇబ్బంది వస్తే ఎప్పుడో ఒకప్పుడు plan మార్చుకుంటే మార్చుకోవచ్చు కాని అనేక ప్లాన్‌లు తలక్రిందులు చేయడం budget అంచనాలు తలక్రిందులు చేయడం allotment ఖర్చు కాకపోవడం, అర్థరాత్రివేళ క్రొత్తవి రావడం, specific budget sanction లేకుండా allotment కావడం, ఇదంతా చూచాక తయారైనట్లయితే ప్రజల డబ్బుకు న్యాయంగా సరైన విలువరాదు సరైన ఉపయోగం కాదని మీ దృష్టికి తెస్తున్నాను సుబ్బారెడ్డిగారు correct అయిన మనిషి, నికార్సు అయిన మనిషి అని పేరు ఉన్నది ఆయన పూనుకొని, యివన్నీ సవరిస్తారని, సవరించడానికి House కూడ తోడ్పడుతుందని, ఆ హామీ మనం అందరము యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఇకనుంచి అయినా ఈ చరిత్ర బాగుంటుందని నమ్ముతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) : అధ్యక్షా, ఈ demand ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు జరిగినాయి. పోచంపాడు. శ్రీశైలం, నందికొండ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించినటువంటివి శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఉన్నది. ఆ వంశధార ప్రాజెక్టు విషయంలో కనీసం 10 సంవత్సరములనుంచి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న M. L. A. లు అందరము కలిసి ఎన్నో విధాలుగా ప్రభుత్వానికి నివేదిస్తున్నాము. శ్రీకాకుళం జిల్లా ప్రజలయందు ప్రభుత్వానికి చిన్నచూపు ఉన్నదేమోనని విచారిస్తున్నాను గత జూన్, జూలై నెలలలోనే వంశధారకుకూడ foundation వేస్తారని అనుకున్నాము. అది కాలేదు మా దురదృష్టమేననుకొంటాను. శ్రీకాకుళం జిల్లా రాయలసీమకంటె వెనుకబడిన జిల్లా, ఆ జిల్లాలో పెద్దనదులలో ఒకటి—14, 13 కోట్ల రూపాయలతో ఖర్చు అయ్యేటటువంటిది. 3, 4, లక్షల ఎకరాల భూమిని రెండుపంటలు పండించగలిగినది జీవనది అలాంటినదికి యింతవరకు ఏవిధమైన ప్రాజెక్టులేకుండా చేశారు పూజ్యులు సంజీవరెడ్డిగారు, ప్రజానాయకులు 1963 వ సంవత్సరం జూన్‌లో వచ్చినప్పుడు గొట్టవద్ద బ్యారేజి కడతాను. ఆ బ్యారేజికి తక్కువ డబ్బు అవుతున్నది 5, 6 కోట్ల రూపాయలతో బ్యారేజి అవుతుంది. 2 లక్షల ఎక

-రాలు కలుస్తుంది నిపుణులు, యింజనీర్లు చెప్పారు. వారుకూడ బారేజి కడతాము అన్నారు. పాతపట్టణం తాలూకాలో 60 గ్రామాలు మునిగిపోకుండా పోతున్నాయి 60 వేల ఎకరాలభూమినికూడ మునగకుండా పోతున్నది అందుచేత ఆ బ్యారేజి కట్టినందువల్ల 2 లక్షల ఎకరాలభూమి రెండుపంటలు పండడానికి అవకాశం కలుగుతుంది. ఇంజనీరులు estimate చేసినటువంటి 5, 6 కోట్ల రూపాయల ఖర్చుతో త్వరలోనే అవుతుందని తెలవిచ్చారు. పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు, ఆంధ్రదేశ నాయకులైన పూజ్యులు సంజీవరెడ్డిగారి ద్వారా వంశధార foundation వేయించి, ఆ జిల్లాలో ప్రజలను అనేకవిధాలుగా ఉత్సాహవంతులుగా చేసి, ఆ జిల్లా సస్యశ్యామలంగా పండేటట్లు చేస్తారని ప్రభుత్వాన్ని తమద్వారా వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. నేరేడు దగ్గర వంశధారకు బ్యారేజ్ కడుతున్నారు. దానికి యించుమించుగా కోటి రూపాయలు అంచనా వేశారు. 10, 15 లక్షల రూపాయలు బ్యారేజ్‌కి ఖర్చుపెట్టారు. కొంతపని జరిగింది. ఆ పనికూడ ఆపివేశారు. ఎందుకంటే అది sanction కాలేదని వింటున్నాము. ఇంజనీరు మొదలైనవారు India Government sanction యివ్వలేదు అంటున్నారు. ఆ నేరేడు బ్యారేజ్‌కి sanction యిచ్చి, దానికి ప్రతిసంవత్సరం 10, 20 లక్షల రూపాయలు యిచ్చి, రెండుమూడు సంవత్సరాలలో ఆ పని పూర్తిచేసి 50 వేల ఎకరాలభూమి కలియడానికి ఏర్పాటు చేస్తారని నేను వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

అధ్యక్షా, సోంపేట తాలూకాలో చిన్నచిన్న జీవనదులు వున్నాయి. నరసన్నపేట తాలూకాలోకూడా కొన్ని చిన్న గడ్డలు వున్నాయి. బొబ్బిలి తాలూకాలో వేగావతి వున్నది. పార్వతీపురం తాలూకాలో జంఝావతి వున్నది. ఒకకోటి రూపాయలు గనుక ఖర్చుపెట్టినట్లయితే యీ స్కీములన్నీ పూర్తయి ఆ జిల్లాలో అనేక పంటలు పండి అధికోత్పత్తి సాధించడానికి వీలవుతుంది. ప్రజలుకూడా ఎంతో ఉత్సాహముతో ముందుకు వస్తున్నారు. కనీసం, వెనకబడిన శ్రీకాకుళం, వైజాగ్ జిల్లాలో ఒక డెవలప్‌మెంటు బోర్డును ఏర్పాటుచేసి ఆ చిన్న స్కీమును వెంటనే పూర్తిచేసే ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నందికొండ, శ్రీశైలం మొదలైన ప్రాజెక్టులు వద్దని అనడంలేదు. అవి ప్రారంభించిన పదేళ్ళకుగాని నీరు యివ్వడానికి వీలువుండదు. చిన్నచిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరగా ఫలితానికి వస్తాయి. పూజ్యులు సంజీవరెడ్డిగారు ఒకప్పుడు సెలవిచ్చారు. ప్రతికుటుంబానికి ఒక బావి గనుక యిచ్చినట్లయితే ఆ కుటుంబం పోషించుకోవడానికి వీలవుతుంది అని. ఈ శాసనసభలోనే వారు సెలవిచ్చారు. ప్రజలందరును వారియొక్క నాయకత్వం స్థిరస్థాయిగా వుండాలని వారి ఆయురారోగ్యాలకు దేవుని ప్రార్థిస్తున్నారు. అలాగే అన్ని జిల్లాలలోకూడా 50

లక్షలు, కోటి రూపాయలు ఖర్చుపెట్టి యీ చిన్న చిన్న ప్రాజెక్టులను గనుక పూర్తి చేసి నట్లయితే ఒక సంవత్సరంలోనే అవి ఫలితానికొస్తాయి.

అధ్యక్షా, రాజకీయంగా శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిపోయినది. మేము చెప్పుకొనడానికి ఎవరూ లేరు. ఈ పరిస్థితిలో పూజ్యులు, ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు, ప్రధాన నాయకులైన సంజీవరెడ్డిగారు మా జిల్లాను రాజకీయంగా ప్రోత్స హించి వారియొక్క సన్నిధిలో వుండడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరు తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయంలో, లచ్చన్నగారు రెండు సంవత్సరాలు మంత్రిగా వుండగా కర్నూలునుండి సోంపేట, యిచ్ఛాపురం వరకు విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేశారు. ఆ రెండు సంవత్సరాలు రాజకీయంగా ఆ జిల్లాకు కొంత ప్రాతినిధ్యం లభించింది. అడవిలోకూడా దీపాలు వెలగడానికి అవకాశం కలిగింది. ఆవిధంగా, రాజకీయంగా ఆ జిల్లాను ముందుకు తీసుకెళ్ళవలసిందిగా వినయపూర్వకంగా ప్రార్థి స్తున్నాను

అధ్యక్షా, వంశధారను దృష్టిలో వుంచుకుని జూన్ నెలలోపల మన ప్రధాన నాయకులు పూజ్యులు, శ్రీ సంజీవరెడ్డిగారి ద్వారా గొట్టదగ్గర బ్యారేజి కట్టడానికి, ఫౌండేషన్ వేసి ఆ జిల్లా అభివృద్ధికి అన్నివిధాల ప్రయత్నించవలసిందిగా కోరు తున్నాను. నాకీ అవకాశం కలుగజేసిన తమకు హృదయపూర్వక ధన్యవాదాలు అంద జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామదేవ్ (హైకోర్టు): అధ్యక్షా, పబ్లిక్ వర్క్సు శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తాను హైదరాబాదు సిటీలో డ్రింకింగ్ వాటర్ స్కేర్సిటీవలన ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. ఈ స్కేర్సిటీని తొలగించి, ప్రజలకు వెంటనే సౌకర్యం కలుగజేయవలసిందిగా కోరుతున్నాను.

రెండవది. మొదట ప్రైవేట్ హౌసెస్‌లో కనెక్షన్‌పై టాక్సు 11 రూపా యలు వుండేది. ఇప్పుడు half inch connection కు 36 రూపాయలు వసూలు చేశారు. 3/4 inch కు 23, 24 రూపాయలు వుండేది 84 రూపాయలు చేశారు. 300% కంటే ఎక్కువ చేశారు. ప్రజలు దీనివలన ఎంతో బాధపడు తున్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఎన్నో లొకాలిటీస్ వున్నాయి. చుడీబజార్, బేగంబజార్, గోషామహల్, మంగల్‌ఘాట్ మొదలైన ప్రదేశాలు. సిటీ వాటర్ వర్క్సు యింజ నీరును తీసికెళ్ళి చూపించాను. ఇంతవరకు ఆ స్కేర్సిటీ అట్లానే వున్నది. ప్రజలు బాధపడుతున్నారు.

సిటీ వాటర్‌వర్క్సు బొంబాయి కార్పొరేషన్ అధీనంలో వున్నది మద్రాసులో కూడా అట్లానే ఉన్నది ఇక్కడ మాత్రం P. W. D. అధీనంలో వున్నది. ఇక్కడ, మూడు నాలుగేళ్ళ క్రితం హైదరాబాదు కార్పొరేషన్ను వారు యూరినల్సు, లెట్రీన్స్ కట్టించారు. వాటర్ కనెక్షన్సు లేకపోవడంచేత అవి అట్లానే వుపయోగం లేకుండా వుండిపోయాయి. ఆ యిబ్బందిని దూరంచేయడానికి ప్రభుత్వం వెంటనే పూనుకొనవలసి వున్నది. ఆ విభాగాన్ని కార్పొరేషన్‌కు యిస్తే బాగుంటుంది. మొత్తం డిపార్టుమెంటు కాకపోయినా, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ వరకైనా వారికియిచ్చి చేయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

Power shortage వల్ల సిటీస్‌లో power failure యిబ్బంది ఎక్కువగా వస్తున్నది. ఈ విషయానికి సంబంధించి మంత్రిగారు policy statement 18 వ పేజీలో చెప్పారు. అందులో గ్యాస్‌టర్బో సెట్ గురించి చెప్పారు. ఒక సెట్ యిదివరకు complete అయింది, 26 జనవరినాడు ఇంకొకటి మార్చి ఆఖరికి అవుతుంది అన్నారు. 55 లక్షలు earmark చేశామని చెప్పారు. అందుకు వారికి అభినందనలు తెలుపుతున్నాను. హైదరాబాదు సిటీలో రోజురోజుకు జనాభా పెరిగి పోతున్నది. Buildings వందలకొద్దీ కట్టబడుతున్నాయి, Power shortage పూర్తిగా తొలగించవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవి జేస్తున్నాను.

మరొక విషయం హైదరాబాదు సిటీలో ప్రయిమరీ, మిడిల్, హైస్కూల్సు 500 లకు పైగా ఉన్నాయని నా information దాదాపు అన్ని స్కూల్సు ప్రయివేటు బిల్డింగ్సులోనే వున్నాయి. Last year P. W. D. డిమాండుపై చర్చలలో పాల్గొంటూ నేను అభిప్రాయ పడిందేమంటే — వీటి రెంట్‌కొరకు ఎంతో ఖర్చు పెట్టవలసి వస్తున్నది. అంతేగాక యీ buildings మంచి స్థితిలో లేవు. వెంటిలేషన్ సరిగాలేదు, మంచి క్వాలిటీస్‌లోలేవు. పిల్లలకు play grounds లేవు. మంచి వాతావరణం లేదు, ఒక ప్రోగ్రాంలేదు, ప్రతి సంవత్సరం యింతడబ్బు అని allot చేసి buildings కట్టడంద్వారా యీ అసౌకర్యాన్ని దూరం చేస్తేగాని లాభం లేదు. ఈ సంవత్సరం పదిలక్షల రూపాయలవరకు దానికొరకు కేటాయించామన్నారు. చాలా సంతోషం. ఇందులో ఈ విధంగా చెప్పారు.

Under education, Almost all the schools are located in private buildings.

A sum of Rs. 10 lakhs is required by the Education Department for purchase of private buildings and acquisition of sites for the primary schools for boys and

High Schools for girls. The House owners are pressing for vacating the buildings and in view of the difficulties in securing alternative accommodation.........

అయితే ఆ స్కీము యేమిటి, ఎన్నేళ్ళకు సంబంధించి, పదిలక్షలు సరిపోతుందో ఆ details లేవు, ఆ వివరాలన్నీ చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ టి. పాపారావు (నాగరికటకం) : అధ్యక్షా, ఇరిగేషను శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తున్నాను. వారు చాల ఉదారాశయంతో, దూరదృష్టితో ఆంధ్రదేశాన్ని జల విద్యుచ్ఛక్తులచే అభివృద్ధిపరచే ఉద్దేశంతో సాధ్యమైనంతవరకూ తాపత్రయపడి తయారుచేసిన డిమాండు యిది. చాల సంతోషం. ఇరిగేషను శాఖామాత్యులు మనకు కొత్తకాదు. మైసూరు, మహారాష్ట్రలతో వున్న తగవులు మన నాయకులు సంజీవరెడ్డిగారి నాయకత్వంపైన అతి సమర్థతతో చక్కబెట్టిన సంగతి మనందరికి తెల్సినదే. సంజీవరెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు కలిసి ఒక combination గా బ్రహ్మాండమైన ఇరిగేషను ప్రాజెక్టులు పోచంపాడు, శ్రీశైలం రావేమోనని ఒకసారి అనుకొన్నవికూడా సమర్థతతో సంపాదించిపెట్టినందుకు వారికి ధన్యవాదాలు. వారుచేసే కృషికి అభినందనలతోపాటు మనం గర్వించదగినదని మనవి చేస్తున్నాను. అన్నీ సవ్యంగనే ఉన్నాయిగాని అల్లునినోట్లో శని అన్నట్లు మా శ్రీకాకుళం జిల్లాకు వీరి సామర్థ్యాన్ని ఎంతమాత్రం చూపించకుండా వున్నారో లేక చిన్నచూపు చూస్తున్నారో లేక ఆ జిల్లా వారిపై వుండే అభిమానం కుంటుపడిందో నాకు తెలియదు కాని వంద సంవత్సరాలనుంచీ మాతాత, తండ్రుల కాలంనుంచీ ఏక కంఠంగా కోరుతున్నాము. ఇకముందు generation లో కూడా యిది యిట్లాగే నలుగుతుందేమో — దీనిని ఒక chronic disease లా పెంచుతు వస్తున్నారుగాని వంశధార ప్రాజెక్టుమాత్రం చక్కబడటంలేదని మనవి చేస్తున్నాను. వంశధారకు 6 మాసాలక్రిందట రిజర్వాయర్సులేవు, నేరేడి దగ్గర ఒక బారేజి, గొట్టవద్ద ఒక బారేజి — రెండు బారేజీలు కట్టుతున్నామని ప్రభుత్వ ప్రకటన వెలువడింది. దానికి 5 కోట్లు అవుతుందని కూడ rough గా estimate ప్రకటించినట్లు నాకు జ్ఞాపకం. మొన్న కౌన్సిలులో ఎం. ఎల్. సి కూర్మాచార్యులుగారి ప్రశ్నకు ఇరిగేషన్ శాఖామాత్యులు సమాధానమిస్తూ నేరేడి దగ్గర ఒక బారేజి తయారవుతుంది, గొట్టదగ్గర రిజర్వాయరుకు proposals కేంద్ర ప్రభుత్వానికి

వెళ్ళాయి, దానికి ప్లానింగు కమీషను ఆమోదముద్రే తరువాయి అని చెప్పారు. ఈ స్కీముకాదని అది, ఆ స్కీముకాదని ఇది అనకుండా బారేజిగాని, రిజర్వాయరు గాని, వేగం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ఒరిస్సా గవర్నమెంటుతో నాయకులు సంజీవరెడ్డిగారు గత సంవత్సరం మాట్లాడినప్పుడు విజయానంద్ పట్నాయక్ గారితో ఒక అగ్రిమెంటుకు వచ్చినట్లు ఒరిస్సా గవర్నమెంటు అడ్డంకూడ లేనట్లుగా ఆరోజుల్లో చెప్పారు. అయితే మళ్ళా దాని ప్రసక్తిలేదు. ఈ ఏడాది బడ్జెటులో token వున్నది తప్ప అంతకంటె ఏమీ allotment వున్నట్లు లేదు ఇరిగేషన్ శాఖామాత్యులు, నాయకులు సంజీవరెడ్డిగారు, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ వహించి పేద జిల్లా, neglect చేయబడిన జిల్లా అయిననూ శ్రీకాకుళం జిల్లాను ముందుకు తెస్తామని ఒక నిర్ణయానికి రావలసిందని కోరుతున్నాను. బ్రహ్మానందరెడ్డిగారు కొత్తగా ముఖ్యమంత్రి అయినారు. వారు యిదివరకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి నాయకత్వంలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను సాధించారు. మన దేశంలో బాక్రనంగల్‌కంటే ముఖ్యమైన నాగార్జున సాగర్ సాధించారు. కాబట్టి వారు క్రొత్త ముఖ్యమంత్రిగా వెనుకబడిన మా శ్రీకాకుళం జిల్లాకు వంశధార ప్రాజెక్టును తమ కానుకగా యివ్వవలసిందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. నారాయణపురం ప్రాజెక్టు వున్నది. గౌ॥ సభ్యులు చెప్పినట్లుగా దానికి ఒకప్పుడు 99 లక్షలని ఎస్టిమేటు వేయడం, అది 75 లక్షలకు దిగడం వాస్తవమే. Plan తయారుచేసి remodel చేస్తామని అది తగ్గించేశారు. Old

[Mr. Speaker in the Chair]

system తప్ప నూతనమైన ఏర్పాట్లు లేవు. 80 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన project కు right side canal head work ఒక crack యిచ్చింది రెండవ వేల దగ్గర క్రిందినుంచి ఒక బుగ్గవెడుతోంది. అది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వారు ప్రత్యేక దృష్టితో చూడవలసిందని మనవిచేస్తున్నాను. ఇంజనీర్లకు instructions యిచ్చి cracks వంటివి లేకుండా చేయాలి లేకపోతే కోటిరూపాయల ప్రాజెక్టుకూడ 3-4 ఏండ్లలో పోతుందని మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి రేట్లు యీనాడు ఎక్కువగా వుండడం విచారకరం. అన్ని పన్నులు అధికం చేశారు. ఇరిగేషన్ శాఖా మంత్రిగారుకూడా నేనెందుకు పన్ను వేయకూడదనే దృష్టితో వేశారేమో కాని వారు చాల ఉదారంగా, దూరదృష్టితో ప్రజలయందు దయ వాత్సల్యాలతో వుండే మనిషి ఇకముందైనా తిరిగి ఆలోచించి రేట్లు తగ్గిస్తారని ఆశిస్తున్నాను. నారాయణపురం ప్రాజెక్టు 38 వేల ఎకరాలన్నారు. అందులోనుంచి వద్దాదభావల్ second class క్రింద convert చేసేటప్పుడు 20 వేల ఎకరాలే వున్నది కాబట్టి 30 వేల

ఎకరాలపైగా ఉన్న ఆయకట్టు demand తగ్గించవలసిందని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాను neglect చేశారు. కాబట్టి రోడ్లు, రహదార్లు ప్రత్యేక దృష్టితో develop చేయాలని కోరుతున్నాను సుబ్బారెడ్డిగారు ఆ జిల్లాలోని ప్రజలపై ప్రత్యేకాభిమానంతో చూచి, వారికి నీరివ్వవలసిందని ప్రార్థిస్తున్నాను. గౌ॥ గున్నయ్యగారు చెప్పినట్లు వైజాగ్ మరియు శ్రీకాకుళం జిల్లాలకు ఇరిగేషన్ బోర్డు వేయాలి. వంశధార ప్రాజెక్టు కొంతమంది వద్దంటున్నారు. కొంతమంది కావాలంటున్నారు. కొంతమంది రెగ్యులేటర్స్ కావాలంటున్నారు. కొంతమంది రిజర్వాయర్స్ కావాలంటున్నారు, కొంతమంది బారేజీ కావాలంటున్నారు అని చెబుతున్నారు. ఏదో ఒకటి తేల్చుకోడానికి ఆ బోర్డులే—మాకే—అవకాశం యిస్తే...వంశధారకు యివ్వవలసిన 15 కోట్ల రూపాయలు కూడ మాకే యిస్తే ఆ బోర్డులో బారేజీలు అవసరమైతే బారేజీలు, రిజర్వాయరు కావాలంటే రిజర్వాయరు ఏది కట్టుకోవాలంటే అది కట్టుకోవడానికి అధికారం యివ్వవలసిందని మనవిచేస్తున్నాను. కడగండి ప్రాజెక్టు రిజర్వాయరున్నది. 5—6 లక్షలైతే సరిపోతుంది. సమితి ఏరియాలో జంపాడ మెట్ట, ఖడక్వలసలకు మధ్య ఒక wall కట్టినట్లయితే రిజర్వాయరు తయారై 30 గ్రామాలకు మంచి ఇరిగేషను సౌకర్యాలేర్పడతాయి. కాబట్టి ప్రభుత్వం investigation చేయవలసిందని మనవిచేస్తున్నాను. 150 ఏండ్ల క్రిందట శ్రీకాకుళం దగ్గర నాగావళి నదిపై ఒక bridge వుండేది అది శిధిలావస్థలో వున్నది, నాగావళి పైన bridge గాని, వంశధారపైన బ్రిడ్జికాని లేవు కాబట్టి శ్రీకాకుళం జిల్లాలో నారాయణపురం ప్రాజెక్టునే బేరేజిగా convert చేసి దానిమీద road-bridge కట్టినాసరే లేదా వాల్తేరు దగ్గర బల్సలరేవు దగ్గర మార్కండేయ స్వామి గుడి దగ్గర ఒక బ్రిడ్జి కట్టితే బాగుంటుంది. Sugar cane cess fund లో నుంచి అయినాసరే కట్టినట్లయితే షుగర్ ఫాక్టరీ వున్నది కాబట్టి వ్యవసాయదార్ల యిబ్బందులు కూడా తీరుతాయి. కాబట్టి నాగావళిపైన ఒక బ్రిడ్జి కట్టించవలసిందని మరోసారి ప్రార్థిస్తున్నాను. ఇందాక మంత్రిగారు లేరు కాబట్టి మరొకసారి చెబుతున్నాను. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టు సాధించిన సమర్థతతో మాకు వంశధారనుకూడ సాధించవలసిందని ఇరిగేషను శాఖా మంత్రిగారినీ, ముఖ్యమంత్రిగారినీ, మన నాయకులనుకూడా మరోసారి ప్రాధేయపడుతూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి వినయపూర్వక అభివందనములు తెలుపుతూ ముగిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) مسٹر اسپیکر آج یہاں جن مطالبات پر بحث
ہے ان کے تعلق سے میں یہ عرض کروں گا چونکہ میرا تعلق سٹی سے ہے اس لئے میں سٹی کے
کے متعلق ہی کہوں گا۔ یہاں پر سٹی میں عوام کو پینے کے پانی کی زیادہ تکلیف محسوس
ہے۔ خاص طور پر شہر حیدرآباد میں پینے کے پانی کیلئے دقتیں اور تکالیف محسوس
ہو رہی ہیں۔ عموماً یہاں کے نلوں میں پانی نہایت ہی کم مقدار میں آتا ہے۔ شہر حیدرآباد میں آج نئی نئی
قائم ہو رہی ہیں۔ ان کو نئے کنکشن دیے جا رہے ہیں لیکن پرانی آبادیوں میں اور پرانے شہر میں
پانی دقت محسوس کی جا رہی ہے۔ اس تعلق سے گزشتہ کئی برسوں سے محضر گزرانے جا رہے
یہ دلائی جا رہی ہے لیکن اس تکلیف کو دور کرنے کیلئے خاطر خواہ انتظام نہیں کیا گیا۔ جن مقامات
وہاں پر یا تو پانی نہیں آتا یا پھر ان نلوں کی ٹوٹیاں خراب حالت میں ہیں۔ دوسری چیز یہ ہے
ے قریب ہی پہاڑی شریف مسلمانوں کا ایک مقدس مقام ہے جہاں کثرت سے لوگ جاتے ہیں
ہاں پر بھی پینے کے پانی کا خاطر خواہ انتظام نہیں ہے۔ خود میری کانسٹی ٹیونسی میں میر مومن صاحب
ں واقع ہے جو شہر کے باہر ہی ہے۔ جو شہر کے باہر ہی ہے وہاں بھی پینے کے
انتظام نہیں ہے۔ اب تک کئی درخواستیں نواب میر احمد علی خان صاحب کے زمانے میں
ی ہیں۔ وہاں پر کافی آبادی ہے لیکن اس کے باوجود آج تک پینے کے پانی کا انتظام
سکا۔ وہاں کے لوگ باؤلیوں کا پانی پیتے ہیں جس کی وجہ سے ان کی صحت متاثر
ہے۔

رقی کے تعلق سے میں یہ عرض کروں گا کہ اس میں شک نہیں کہ حکومت کی جانب سے کوششیں
ہی ہیں لیکن اس کے باوجود شہر حیدرآباد میں اس کا خاطر خواہ انتظام نہیں ہے۔ اس
ہے کہ عوام کو اس تعلق سے کافی دقتیں محسوس ہو رہی ہیں۔ اس سلسلے میں محکمہ بلدیہ اور
کے درمیان کچھ جھگڑا چل رہا ہے اور اس جھگڑے کے نتیجے کے طور پر عوام کو
سے دوچار ہونا پڑتا ہے۔ مسٹر اسپیکر اب میں خاص طور پر ایک اہم
رف توجہ دلانا چاہتا ہوں۔ سابق میں پی۔ ڈبلیو۔ ڈی کی جانب سے اوس زمانے
ں کو مکانات فیملی کوارٹرس کے طور پر دیے گئے تھے۔ لیکن پولس ایکشن کے بعد
۴۸ء کے تقریباً ایک ہزار آدمیوں کو ان مکانات سے خالی کرایا جا کر [illegible]
ے گورنمنٹ کے حوالے کیا گیا۔ حالانکہ یہ مکانات ریاستی حکومت کے تھے۔ پی۔
ان مکانات کا کرایہ وصول کیا کرتا تھا۔ یہ مکانات ۱۹۰۲ء میں تیار کئے گئے تھے

ان مکانات کو خالی کروانے کے بعد گورنمنٹ کے حوالے کر دیا گیا۔ لیکن یہ مکانات آج بھی پڑے ہوتے ہیں۔ اب مزید آٹھ ہزار فوجیوں کو ان مکانات سے خالی کرا کر بے دبرباد کیا جا رہا ہے۔ مجری لائینز میں (۲۰۹) مکانات ہیں۔ حیدرائن گڑھ میں ۱۷ مکان فرسٹ لانسرز میں بھی کئی مکانات ہیں۔ ان سب مکانات میں تقریباً آٹھ ہزار لوگ ہیں۔ انتہائی افسوس کا مقام ہے کہ اب ان لوگوں کو ۵ تاریخ تک مکانات خالی کر ہدایت دی گئی ہے اور یہ کہا گیا ہے کہ اگر خالی نہ کیا گیا تو فوج اور پولیس کے ذریعہ خالی جائے گا۔ آخر یہ کہاں کی انسانیت ہے کہ ان سابق فوجیوں کو بے خانماں و برباد ایک طرف تو ہم ہمارے ملک کے ڈیفنس کے سلسلہ میں نوجوانوں کو فوج میں بھرتی کی ہمت افزائی کر رہے ہیں۔ لیکن دوسری طرف جو نوجوان اس وقت لداخ اور محاذ پر ہیں اور جن کے بیوی بچے اس وقت محمدی لائنس کے مکانات میں مقیم ہیں ان گھر کیا جا رہا ہے۔ جب اون کے بیوی اور بچوں کو بے گھر کیا جائے گا تو ان فوجیوں حالت ہوگی۔ حکومت کے اس عمل کی وجہ سے کیا ان رکروٹوں پر جو اس وقت ٹھہرے ہوئے ہیں برا اثر نہیں پڑے گا۔ کیا وہ لوگ محسوس نہیں کریں گے کہ سا فوجیوں کے ساتھ حکومت کا یہ سلوک ہے تو ہمارے ساتھ بھی اسی قسم کا سلو ان کو صرف ساڑھے پانچ سو روپے اور تھوڑی سی زمین یعنی ۱۲۱ گز زمین د کو وہاں سے بے دخل کیا جا رہا ہے۔ اس سے پہلے حیدرآباد کارپوریشن نے ایک ۵ لاکھ روپے میں خریدی تھی جس پر لوگ ناجائز طور پر قابض ہو کر جھونپڑیاں ڈال دیے ان ناجائز تخلیوں کو برخواست کروانے کیلئے کارپوریشن فی ۵ سو روپے دینے تیار ہے لیکن فوجیوں کے مکانات کا کرایہ پی۔ ڈبلیو۔ ڈی آج تک برابر وصول کرتا ر لوگ کرایہ دیتے رہے لیکن اون سے یہ کہا جا رہا ہے کہ آپ ساڑھے پانچ سو رو لے لو اور مکانات کا تخلیہ کر دو۔ اون فوجیوں کے بچے مقامی مدرسوں میں تعلیم پا ر اون کے امتحانات کا زمانہ ہے۔ اگر ان لوگوں کو اس وقت بے دخل کیا جائے گا تو بچوں کی تعلیم پر اثر پڑے گا۔ جب ہم اس سلسلہ میں نمائندگی کے لئے جاتے ہیں تو سے یہ کہا جاتا ہے کہ اس کا تعلق ریونیو سے ہے۔ جب ریونیو ڈپارٹمنٹ میں جاتے

کہا جاتا ہے کہ اس کا تعلق چیف منسٹر صاحب سے ہے۔ چیف منسٹر صاحب کے پاس ہم جاتے ہیں
تو اون کا رویہ ایسا ہوتا ہے کہ میں اس کو ایوان میں دھرانا نہیں چاہتا۔ مجھے ایسا محسوس ہوتا
ہے کہ شاہی دور میں بھی ایسا نہیں تھا۔ چیف منسٹر صاحب ہم سے کہتے ہیں "میں کچھ نہیں جانتا
خالی کر دینا پڑے گا"۔ حکومت کے اس طرز عمل کی وجہ سے آٹھ ہزار آدمی برباد ہو جائیں گے
آخر یہ لوگ کہاں جائیں گے۔ اون کو ایک ایسے مقام پر لبانے کی کوشش کی جا رہی ہے
جہاں نہ تو لائٹ کا انتظام ہے اور نہ نلوں کا انتظام ہے۔ اون کے لئے پیشاب خانوں
اور پاخانوں کا انتظام وہاں پر نہیں ہے۔ اون سے یہ کہا جا رہا ہے کہ آپ ساڑھے پانچ
روپیے لے لیجئے اور یہاں پر بس جائیے۔ آخر یہ کہاں کی انسانیت ہے۔ شاہی دور کو
بھی ایسا ظلم و ستم روا نہیں رکھا گیا جیسا کہ اس حکومت کے دور میں ہو رہا ہے۔ اس طرح آخر
کب تک آپ چلاتے رہیں گے۔ آپ کے اس طرز عمل کا خود ہمارے ملک پر برا اثر پڑے گا
جو نوجوان آج نیفا اور لداخ کے محاذ پر لڑ رہے ہیں۔ اگر اون کے بیوی بچوں کو آپ بے گھر
کر دیں گے تو کیا اس کا اثر دوسرے فوجیوں پر نہیں پڑے گا۔ وہ لوگ یہی سوچیں گے کہ آج
یہ سلوک تو ان لوگوں کے ساتھ کیا گیا ہے تو کل ہمارے ساتھ بھی یہی سلوک کیا جائے گا۔
چیف منسٹر صاحب سے گزشتہ تین دن سے ملنے کی ہم کوشش کر رہے ہیں لیکن آج
ملتا ہوں کل ملتا ہوں کہہ کر ٹال مٹول کر رہے ہیں۔ اگر آپ کو اس معاملہ میں کچھ کرنا نہیں ہے تو
واضح طور پر کہہ دینا چاہیئے کہ ہم نہیں کر سکتے۔ اسی ٹال مٹول میں ۱۵ تاریخ گزر
جائے گی۔ پھر چیف منسٹر صاحب اس اثنا میں دہلی چلے جائیں گے۔ اور ادھر فوج اور پولیس
کے ذریعہ مکانات کا تخلیہ کروا دیا جائے گا۔ پھر وہ لوگ کہاں جائیں گے۔ جب وہ لوگ آپ
کے اس طرز عمل کے خلاف چیخ و پکار کرتے ہیں تو کہا جاتا ہے یہ لوگ غیر جمہوری طریقہ اختیار
کر رہے ہیں۔ بلاوجہ ہڑتالیں کر رہے ہیں۔ ستیہ گرہ کر رہے ہیں۔ احتجاج کر رہے ہیں لیکن
جب آپ کے سامنے جائز مطالبات کیے جاتے ہیں تو اون پر توجہ نہیں کی جاتی۔ ہم سابق چیف
منسٹر صاحب کے مشکور ہیں۔ انہوں نے یہ طے کیا تھا کہ دو دو ہزار روپے اور کچھ زمین ان فوجیوں کو
دے دی جائے۔ خود جب میں نے شری بھوانیڈی صاحب سے ملاقات کی تھی۔ انہوں نے مجھ سے
کہا تھا کہ دو دو ہزار روپے دلوانے کیلئے راضی ہوں۔ اس پر میں نے اون سے کہا تھا کہ زمین تو

نوجوانوں کو اس معاملہ میں راضی کر لوں گا۔ البتہ اونکو دو تین مہینوں کی مہلت ملنی چاہیئے تاکہ ان کے بچوں کی تعلیم مکمل ہو سکے لیکن اب تو وہ رعایت بھی ختم کر دی گئی ہے اور کہا جا رہا ہے کہ ساڑھے پانچ سو روپیہ دیدیے جائیں گے اون سے تخلیہ حاصل کی جا رہی ہیں اور کہا جا رہا ہے کہ اگر تخلیہ نہیں کرینگے تو اون کو نکال دیا جائیگا۔ آخر یہ کہاں کی انسانیت ہے کہ ان کو اس طرح بے گھر کر دیا جائے۔ وہ لوگ وہاں مقامی طور پر جمے ہوئے بیٹھے ہیں اگر ان کو اس طرح بے خانماں دربدر کیا جائیگا تو وہ لوگ آخر کہاں جائیں گے۔ کیا یہی آپ کا سوشلسٹ پیٹرن آف سوسائٹی ہے۔ اگر کوئی منسٹر صاحب منسٹری سے ہٹ جاتے ہیں تو دو دن کے اندر اندر اون کیلیے مکان کا انتظام ہو جاتا ہے۔ لیکن ان آٹھ ہزار آدمیوں کے لیئے ______ کوئی متبادل انتظام نہیں کیا جاتا۔ اون پر دباؤ ڈالا جا رہا ہے کہ حکومت کو ان مکانات کی ضرورت ہے۔ میں حکومت کی ضرورت پر اعتراض نہیں کرتا۔ لیکن یہ کہوں گا کہ اون لوگوں کیلیے متبادل انتظام کرنا ضروری ہے جب ہم اس سلسلہ میں پی ڈبلیو ڈی سے نمائندگی کرتے ہیں تو کبھی کہا جاتا ہے کہ اس کا تعلق ریونیو سے ہے کبھی کہا جاتا ہے کہ اس کا تعلق چیف منسٹر سے ہے۔ چیف منسٹر صاحب کہتے ہیں کہ اس کا تعلق سنٹر سے ہے سنٹر سے احکام آتے ہیں۔ آخر اس طرح کا ٹال مٹول کرنے سے کیا فائدہ ہے۔ اگر آپ اس مسئلہ کو حل نہیں کرنا چاہتے تو صاف کہہ دیجئے کہ یہ مسئلہ ہم حل نہیں کر سکتے۔ اس لئے میں شری سبا ریڈی صاحب سے خاص طور پر اپیل کروں گا کہ اس پر انسانی نقطہ نظر سے غور کریں۔

اس کے بعد میں حیدرآباد میں عمارات کی قلت کے بارے میں کہوں گا۔ حیدرآباد کے لئے فائیو ایئر پلان نا لکھو افسوس کی بات ہے کہ یہاں پر بہت کم عمارتیں تعمیر ہوئی ہیں۔ آج حال یہ ہے کہ اسکولوں اور مدرسوں کی چھتیں بیٹھ جاتی ہیں تو ان کیلیے دوسری بلڈنگ کا انتظام نہیں ہو سکتا۔ مدرسے کے بچے شفٹ سسٹم میں اسکولوں کو جا رہے ہیں لیکن اس کے باوجود عمارتیں کافی نہیں ہو رہی ہیں۔ عمارتیں نہ ہونے کی وجہ سے اسکول قائم نہیں ہو رہے ہیں اور طلباء کو پریشانی کا سامنا کرنا پڑ رہا ہے۔ اس لئے میں یہ عرض کروں گا کہ مدرسوں کیلیے کافی عمارتیں شہر میں تعمیر کی جائیں۔ پانی کی مناسب سربراہی اور بجلی کے انتظام کے تعلق سے حکومت کو کافی غور کرنا چاہیے۔ اس سلسلہ میں میری رائے یہ ہے کہ واٹر ورکس کا محکمہ کارپوریشن کے تفویض کر دینا چاہیئے۔ آپ کارپوریشن کے تفویض کرنے راضی تو ہیں لیکن یہ بھی کہتے ہیں کہ ایک کروڑ روپیہ کا تصفیہ کیا جائے۔ یہ شرط رکھنا ضروری نہیں ہے۔ آپ کو یہ معلوم ہونا چاہیئے کہ یہ اسمبلی جس میں ہم بیٹھے ہیں کارپوریشن کی عمارت ہے۔ اگر کارپوریشن اس کی واپسی کا مطالبہ کرے تو وہ اس مطالبہ میں حق بجانب ہوگی۔ میں کہوں گا کہ ان پرانے جھگڑوں میں گئے بغیر واٹر ورکس کا انتظام کارپوریشن کے حوالے کر دیا جائے۔ [illegible] ختم کرتا ہوں۔

శ్రీ పి. వెంకటరెడ్డి (నందికొట్కూర్) : అధ్యక్షా, మహాశయా, పబ్లికు వర్క్సు శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ మీ ద్వారా వారి దృష్టికి కొన్ని ముఖ్య విషయాలు తీసుకురాదలచాను. గడచిన ఆర్థిక సంవత్సరం పోచంపాడు శ్రీశైలం మొదలగు ప్రాజెక్టులను ప్రతిభావంతులైన శ్రీ సంజీవరెడ్డి గారి నాయకత్వాన రాష్ట్రప్రభుత్వం సాధించి మొదలుపెట్టడం గర్వకారణం. అదే విధముగా పెద్ద ప్రాజెక్టులకు పూర్తిగా కృషిచేస్తారని నెల్లూరుజిల్లా మెట్ట ప్రాంతాలకు ప్రణాళికా బద్ధంగా నాగార్జునసాగర్ రెండవ దశ సాధించి ప్రజలు బ్రతకడానికి అవకాశం కలిపించాలని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకాలో గండిపాలెం ప్రాజెక్టు గురించి 50—60 సంవత్సరాలనుంచి ఆందోళన చేస్తున్నారు. కృష్ణదేవరాయల కాలంలో కట్టిన కొద్ది రోజులలోనే గండిపడి తెగిపోయింది బ్రహ్మాండమైన కట్టడం. దానికి 50 లక్షల రూపాయల ఎస్టిమేట్లు తయారుచేసినారు. కాని ఈ సంవత్సరంకూడా దానిని చేర్చకపోవడం, దానికోసం ఏమాత్రం నిర్మాణం కావడానికి అవకాశం లేకుండా పోయింది అని విచారంగా ఉంది. మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యరూపం దాల్చడానికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. మైనరు ఇరిగేషనులో చిన్న చిన్న చెరువులు వెంటనే ఫలితం యిచ్చే వాటికోసం ప్రయత్నించడం హర్షించతగ్గ విషయం. మారుమూల ప్రదేశంలో వంకలు వాగులు విషయంలో చాలా శ్రద్ధ వహించి వాటిక చెరువులు వేయడానికి staff వేసి చేయిస్తున్నారు. చాలా వెనుకబడిన ప్రాంతం రోడ్లులేని ఆ ప్రాంతంలో ఇంజనీర్లు ఎంతోకష్టమైనా ఓర్పుతో పోయి చేస్తున్నారు. కాని staff చాలనందువల్ల వారు ఒకచోటికి పోతే మరొకచోటికి పోవడానికి రెండుమూడు నెలలు పడుతుంది. ఇలాంటి పరిస్థితులలో అభివృద్ధి తొందరగా జరగడానికి వెంటనే స్కీములు మంజూరు కావడం కష్టం. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చాను. జనవరి 25-వ తేదీన మంత్రిగారు చీఫ్ ఇంజనీరు నెల్లూరు Camp చేసినప్పట్లో వారి దృష్టికి తీసుకవచ్చినప్పట్లో కందుకూరు సబ్-డివిజనుకు ప్రత్యేకంగా ఇద్దరు సూపర్వైజర్లను వేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఇంతవరకు జరగలేదు. దయచేసి అలా చేసినప్పుడే మారుమూలనున్న వెనుకబడిన ప్రాంతంలోని వాగులు చిన్నచిన్న చెరువులు వినియోగపడతాయని గుర్తించాలి. రాయలసీమ తెలంగాణా ప్రాంతాలు ఎంత వెనుకబడి ఉన్నాయో వాటికంటె ఇంకా అన్యాయమైన పరిస్థితి ఉందని మంత్రిగారికి తెలుసును. దానికోసం ప్రత్యేకంగా staff వేయిస్తారని ఆశిస్తున్నాను. మైనరు ఇరిగేషన్ చెరువులు కట్టడానికి అవకాశం లేని ప్రాంతం నా నియోజకవర్గంలో చాలా ఉన్నది. మోపాడు ప్రాజెక్టు Catchment area క్రింద ఉన్నందువల్ల చిన్నచిన్న చెరువులను నిర్మించడానికి అవకాశం లేదు. మోటబావుల ద్వారా సేద్యం చేస్తున్నప్పట్లో ఎద్దులు చనిపోయి రైతులు అప్పులపాలవు

తున్నారు. కూలినాలి చేసుకొని బాధలుపడుతున్నారు. ఎలక్ట్రిసిటీ యిస్తే బావుల ద్వారా నీటిని సప్లయి చేసుకుని పండించుకునే అవకాశం ఉంటుంది. వేరే గత్యంతరం లేదు ఆ విషయం ఎన్నోసార్లు మంత్రిగారి దృష్టికి తెచ్చాను. దానికి ప్రయారిటీ యివ్వాలి. ఎక్కువగా చెరువులు, ఇరిగేషను అవకాశాలు ఉండేచోట అక్కడే యిస్తూ వెనుకబడిన ప్రాంతాలకు యివ్వకపోవడంలో అన్యాయం జరుగుచున్నది. ఈ విషయాలు చాలాసార్లు మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పట్లో పవరులేదు, డబ్బులేదని వారు చెప్పినప్పట్లో ఆ ప్రాంతానికి మోక్షం లేదు నిరాశాజనకంగా ఉంది. కాబట్టి మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధతో విచారించి భవిష్యత్తులో ఏనాటికైనా నాగార్జునసాగర్ second phase గాని మైనరు ఇరిగేషను చెరువులు వేయడానికిగాని ఎటువంటి అవకాశాలు లేని ప్రాంతమని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతానికి యీ సంవత్సరమైనా కొన్ని గ్రామాలకైనా తప్పకుండా rural electrification వ్యవసాయంకోసం చేస్తారని హృదయపూర్వకంగా ఆశతో ఎదురుచూస్తున్నాం. ప్రత్యేక దృష్టి చూపించి వారు చేయించాలని ప్రార్థిస్తున్నాను రోడ్ల విషయం రహదారి సౌకర్యాలు సరిగా లేనందువల్ల ఏ ప్రాంతమూ అభివృద్ధి చెందదు. మంత్రులు జిల్లా అధికారులు ఆ ప్రాంతానికి రావాలంటే జీపులైనా పోవడానికి అవకాశంలేని పరిస్థితులలో ప్రజలు తరతరాలుగా వెనుకబడి ఉన్నారు పంచాయతీలకు అధికారం యిచ్చామన్నారు కాని పంచాయతీలకు డబ్బులేదు హైవేస్ డిపార్టుమెంటుకి రోడ్లు యిస్తే బాగుగా వేస్తారు. కాని ప్రజలలో చైతన్యం వచ్చి రోడ్లు కావాలని అనుకున్నప్పుడు పంచాయతీలకు యివ్వడం, పంచాయతీలకు డబ్బు లేకపోవడం జరిగింది. ఒక్కొక్క రోడ్డు 20—30 మైళ్ళ పొడవు ఉంది. వెలిగండ్ల బ్లాకు 570 చదరపు మైళ్ళు. దానిలో 8 మైళ్ళ హైవేస్ రోడ్డుంది. 14 మైళ్ళ ఎక్స్ జిల్లాబోర్డు కంకర రోడ్డుంది. చిన్నచిన్న రోడ్లైతే అవకాశం ఉంది. పెద్దపెద్ద రోడ్లకు శ్రమదానం అంటున్నారు. 10 మైళ్ళకు మించిన రోడ్లు హైవేస్ డిపార్టుమెంటు తీసుకుంటే తప్ప వాటికి ముక్తి లేదు. పంచాయతీ సమితులకు జిల్లాపరిషత్తులకు డబ్బులేదు. ప్రజలు శ్రమదానం యిస్తే తప్ప వీలులేదని క్లియరుగా జి వోలున్నాయి. మట్టిరోడ్లు, కల్వర్టులు లేని ప్రాంతం మాది. అక్కడ రోడ్లుపని హైవేస్ డిపార్టుమెంటుకి అప్పచెబితే తప్ప రవాణా సౌకర్యాలు లేకుండా పోతాయి. ఆ ప్రాంతం బాగుపడడానికి వీలుండదు. మైనరు ఇరిగేషన్ మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే అది development of roads తో link అయి ఉన్నది. దయచేసి ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొని ప్రియారిటీ యిచ్చి గవర్నమెంటు పాలసీ మార్చుకుని హైవేస్ డిపార్టుమెంటు చేత పెద్ద రోడ్లపని take up చేస్తారని ఆశిస్తున్నాను. ప్రార్థిస్తున్నాను. ఒక తాలూకాలో ఒక బ్లాకులో ముఖ్యమైన ప్రదేశాలలో, చాల విస్తీర్ణం కలిగిన ప్రాంతా

లలో ఒక Rest House లేనందువల్ల ఇబ్బందిగా ఉంది. వెలిగండ్ల బ్లాకు 570 చదరపుమైళ్ళు ఉంది, లక్షల జనాభా ఉంది. మంత్రిగారు, జిల్లా అధికార్లు పర్యటనకు వచ్చినప్పట్లో night halt చేయడానికి అవకాశం లేకుండా ఉంది. Rest House లేనందువల్ల వారు వెంటనే జీపులతో తమ గమ్యస్థానం వెళుతున్నారు. Rest House లేనందువల్ల జిల్లా అధికార్లు ఆ ప్రాంతంలో night halt చేయలేక అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి అవకాశం లేకుండా పోతోంది. కాబట్టి దయచేసి బ్లాకు హెడ్‌క్వార్టర్సులో గాని కీలకమైన ప్రదేశంలో గాని ఒక Rest House ను నిర్మించవలసినదిగా ప్రార్థిస్తున్నాను. వెనుకబడిన ప్రాంతానికి ఎలక్ట్రిసిటీ యివ్వడానికి ప్రాధాన్యం యిస్తేగాని బాగుపడదు. కాబట్టి మంత్రిగారు ఆ విషయాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ ప్రాంతానికి ఎలక్ట్రిసిటీ యివ్వడానికి ప్రయత్నం చేయాలని, మంజూరు చేస్తారని రెస్టు హవుసు వెంటనే మంజూరుచేసి కట్టిస్తారని హృదయపూర్వకంగా ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటీ) : అధ్యక్షా, అనంతపురం జిల్లాను ఆనుకొని వున్న మైసూరు రాష్ట్రము చిత్రావతి, పెన్నానదుల పైన అదనముగా ఆనకట్టలు కట్టి నీటిని మరలించడము ద్వారా, అనంతపురం జిల్లాలోని 4 తాలూకాలలోని చెరువులకు నీరులేకుండా పోయే ప్రమాదము ఏర్పడుతున్నదని, ఆలస్యము కాకుండా ఇది పరిశీలించాలని మంత్రిగారి దృష్టికి గత బడ్జెటు సెషనులో తీసుకొని వచ్చాము. మైసూరు స్టేటుకు, అప్పటి మద్రాసు రాష్ట్రానికి మధ్య నీటి పంపకము పైన ఒక ఒప్పందము ఉంది. ఆ ఒప్పందాన్ని ఏ మోతాదులో ఉల్లఘిస్తున్నారో పట్టించుకోకుండా వుంటున్నారు. ఈ ఉదాసీనతకు ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు. అందువల్ల వెంటనే విచారించి ఈ ఇబ్బందినుంచి తొలగించడానికి తగిన శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తున్నాను. ఎగువ కాలువ పని సంతృప్తికరముగా సాగుతున్నదని, mid pennar regulator పని సంతృప్తికరముగా సాగుతున్నదని మంత్రిగారు శలవిచ్చారు. మూడవ ప్లానులో ముగించవలసిన ఈ work నాలుగవ ప్లానులోకూడ spill over work గా తీసుకోవలసి వుంటుందని చెప్పడములో work ఎంత అసంతృప్తిగా సాగుతున్నదో అనేది admit చేయడమే అవుతుంది తప్ప మరొకటి కాదు. ఈనాడు ప్రభుత్వము గ్రాంటు చేస్తున్న డబ్బుచూస్తే 1967—68 నాటికి అయినా ముగుస్తుందనే నమ్మకము నాకు లేదు. గత సంవత్సరము 26 3 లక్షలు గ్రాంటుచేస్తే ఈ సంవత్సరము 185 లక్షలు గ్రాంటు చేశారు. ఇది పని slow గా చేయడానికి తోడ్పడుతుంది తప్ప మరొకటి కాదు. రోజురోజుకు cost of construction పెరిగిపోతున్నది. అటువంటి సందర్భములో ఈ మోతాదులో

డబ్బు గ్రాంటు చేస్తే 1967—68 నాటికి ముగియదు. 12 కోట్లు 13 కోట్లు ఖర్చుపెట్ట వలసిన అవసరం వుంది. 4th plan తరువాత second stage మొదలుపెడితే కేంద్రప్రభుత్వము ఎన్ని ఆటంకాలు పెడుతుందో చెప్పలేము. పులివెందల ప్రాజెక్టుకు ఏ రకమైన గతిపట్టినదో అలాంటి అవస్థ ఈ second stage కి కూడ పడుతుందని మనవిచేస్తున్నాను. ఆలస్యమువల్ల నష్టము ఏదైన జరిగితే దానికి ఈ మంత్రిగారే బాధ్యత వహించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. అందువల్ల first stage ని త్వరితము చేయాలని మనవి చేస్తున్నాను. 20, 30 ఎకరాలున్న రైతులుకూడ అప్పుచేసుకొని వున్నారు. ఈ ప్రాజెక్టులుకట్టి నీరు ఇచ్చేటప్పటికి ఈ భూములు రైతులకు మిగలవు. ఎక్కడినుంచో వచ్చినవారు ఈ భూములను కొను క్కొని అనుభవిస్తారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని తొందర చేయాలని మనవి చేస్తున్నాను Mid-pennar regulator క్రింద సాగుచేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొన్నారనే విషయములో అనుమానము లేదు. కాని అక్కడున్న పరిస్థితులను చూస్తే ప్రభుత్వము అనుకొన్న కోరికలు నెరవేరడము లేదని ప్రభుత్వ దృష్టికి తీసు కొని రాదలచాను. గత సంవత్సరము జూన్, జులై నెలలలో north canal క్రింద వున్న భూములకు నీరు ఇవ్వాలని అనుకొన్నారు. నీరు ఇచ్చేటప్పటికి అక్టో బరు నెల వచ్చుటచే రైతులు నీరు తీసుకోడానికి సిద్ధము కాలేదు. చివరకు 400 ఎక రాలు మాత్రమే సాగు అయినది. ఈ లోపాలను వెంటనే సరిదిద్దకపోతే వచ్చేసంవ త్సరము కూడ ఎక్కువసాగు కాదు. ఈ మధ్య ఆ గ్రామాలకు పోయివచ్చాను. ఏ పొరద్వారా పొలాలకు నీరు పారుతుందో తెలియకుండావుంది. ఒక రైతు నీరు పెట్టుకోడానికి ప్రయత్నముచేస్తే ఇంకొకరైతు తన పొలములోనుంచి నీటిని పోని వ్వను అని అడ్డుపెడుతున్నాడు. ఏ పొరలద్వారా సాగు అవుతుందనేది ఈ రోజున రైతులకు తెలియకపోతే జులైలోనో, ఆగస్టులోనో మొత్తము భూము లన్నిటికి water ఇస్తాము అని చెప్పే మాటవల్ల అలా ఇవ్వడము అసాధ్యము అని మనవి చేస్తున్నాను. భూములను సాగుచేసుకోడానికి అవసరమైన ఏర్పాట్లు ఇంతవరకు ఏమీ తీసుకోలేదు. భూములను చదును చేసుకోడానికి కాల్వలు త్రవ్వడానికి రైతులకు అప్పు కావాలి. అప్పు దొరుకుతుందనే ఉద్దేశముతో సబ్ డివిజన్సు చేసుకోవాలనుకొని సర్వే యరుచుట్టూ ఆరు నెలలనుంచి తిరుగుతున్నారు. సబ్ డివిజన్సు చేరుకొని ప్రతి రైతు పేరుతోను భూమి చూపించలేకపోతే అప్పు దొరకదు. అందువల్ల ఒక టైముపెట్టి ఆ లోగా సబ్-డివిజన్సు చేసి అప్పులను గ్రాంటు చేయాలని మనవి చేస్తున్నాను. దీనికి రెండు పరిష్కార మార్గాలను మనవి చేస్తాను. ఇన్ని రోజులలోపల సబ్-డివిజన్ పని ముగించకపోతే సర్వేయర్లుపైన Defence of India Rules apply చేస్తా మని చెబితే ఎంతో బాగుంటుంది. ఇంటిలో వంటచేసుకొనే ఆడవాళ్ళపైన కేసు పెట్ట

డానికి ఉపయోగించే సమర్థులు ఇలా ఆలస్యము చేస్తున్న ఉద్యోగస్తులపైన ఉపయోగిస్తే ప్రభుత్వము తన కర్తవ్యాన్ని నిర్వహించినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. అందువల్ల అగ్రికల్చర్ డిపార్టుమెంటును కదలించి అవసరమైన బుల్‌డోజర్సు ఇవ్వాలి. నీరు సకాలములో సప్లై అయ్యేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు విద్యుచ్ఛక్తి చాల లోటుగా వుందని అందరికి తెలుసు. గత 1½ సంవత్సరముగా రాయలసీమలో వున్న cotton and textile mills లో power cut పెట్టడమువల్ల సరిగా పనిచేయడము లేదు కాని ఆశ్చర్యము కలిగిస్తున్నదేమంటే cut వున్నప్పటికి కొన్ని మిల్సు నడుస్తున్నవి. ఒక వైపున electricity లేదని అంటున్నాము. కాని మిల్సు పనిచేయకూడదు అని చెప్పిన టైమ్సులో మిల్సు పనిచేస్తున్నవి. విద్యుచ్ఛక్తికి కొరతలేదా ? దేనివల్ల ఈ cuts వచ్చినవి అనే విషయము మంత్రిగారు శ్రద్ధతో పరిశీలించాలి. ఏ hours లో అయితే cut వుందో ఆ time లోనే mills నడచిన సందర్భములున్నవి ఆ టైములో మిల్సు నడవడానికి అవకాశము ఎట్లావచ్చింది? అందువల్ల ఈ cut వల్ల ఉత్పత్తి దెబ్బతినడమెందుకు, కార్మికులు దెబ్బతినడమెందుకు. ఈ విషయాన్ని మంత్రిగారు శ్రద్ధతో పరిశీలించాలని మనవిచేస్తున్నాను. ఫిబ్రవరిలో ఒక క్రొత్తథర్మల్ మెషీను తుంగభద్ర ఏరియావద్ద పనిచేయడం ప్రారంభించినదని అన్నారు. ఇది ప్రారంభించిన తరువాతకూడ ఈ మిల్సుకు ఈ cut అలాగే వుంది. పూర్తిగా పని చేయించలేని పరిస్థితి ఏర్పడినది. దానిని మంత్రిగారు పరిశీలించి వెంటనే మిల్సును పనిచేయించడానికి తోడ్పడుతారని విజ్ఞప్తి చేస్తున్నాము. తుంగభద్ర ప్రాజెక్టు ఏరియాకు వెళ్ళిన workers అడవులలో నివసిస్తున్నారు. అక్కడున్న workers ఎప్పుడూ dutyలో వున్నట్లేలెక్క. గత 5 సంవత్సరాలుగా అక్కడ lady doctor లేదు. ఇక Provident Fund scheme ని రాష్ట్రములోని కార్మికులందరికి అమలుచేస్తూ తుంగభద్ర ప్రాజెక్టు ఏరియా దగ్గరవున్న కార్మికులకు అమలుచేయడము లేదు. అందువల్ల వారికికూడ వర్తింపచేయడానికి శ్రద్ధతో కృషిచేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్రములోని మిగతా కార్మికులకు ఇస్తున్న రక్షణ సౌకర్యాలన్నీ అమలుపెట్టడానికి ప్రత్యేకముగా చూడాలని మనవి చేస్తున్నాను.

ఈ రోజు గుమస్తాలకు కరువుభత్యం 5, 6 రూపాయలు పెంచారు. దీనిని ఇక్కడ వుండే ఎలక్ట్రిసిటి వర్కర్సుకు, హైవేస్‌లోని వర్కర్సుకు వర్తింపచేయలేదు. ప్రాముఖ్యమైన ఇటువంటి వాటికికూడా వర్తింపచేయాలని కోరుతున్నాము. హైవేస్ డిపార్టుమెంటు క్రింద బళ్లారి నుండి గుంతకల్లుకు పోయే రోడ్డువుంది. ఆ రోడ్డు పై రోజూ 400 లారీలు ఐరన్ ఓర్ తీసుకువెడుతూ వుంటాయి. మనరోడ్డు ఎంతో అధ్వాన్నంగావుంది, రోజూ 3, 4 లారీలు దెబ్బతింటున్నాయి. అనేక యాక్సిడెంట్సు

జరుగుతున్నాయి. లారీలవారు ఎంతో టాక్స్ కడుతున్నారు. వారు రోడ్డు పరిస్థితి బాగా లేనందువల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురిఅవుతున్నారు. అందువల్ల దానిని మరమ్మత్తులు చేయించాలి. అనంతపూర్ జిల్లాలో రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఆ రోడ్లను హైవేస్‌వారు తీసుకొని బాగుపరచాలని కోరుతూ మంత్రిగారు నే చెప్పిన విషయాలను గురించి శ్రద్ధతీసికోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి శాంతాబాయి : అధ్యక్షా, నేను యీ ఇర్రిగేషన్ డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మా జిల్లా అయిన మహబూబ్‌నగర్ మైనర్ ఇరిగేషన్ విషయంలో చాలా వెనుకబడివుంది. నా కాన్‌స్టిట్యుయన్సీ అయిన కల్వకుర్తి తాలూకా ఇంకా వెనుకబడి వుంది. ఆ విషయం ఇర్రిగేషన్ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి కూడా తెలుసు తెలిసివుండికూడా దానిపై దృష్టి వుండలేదని అనుకొంటున్నాను. మా ప్రాంతంలోని నీరు అంతా అరికట్టి దిండిప్రాజెక్టును కట్టారు. మా తలకొట్టి ఇంకొకరికి నీరు ఇచ్చారు. పారిజాతపు వృక్షం సత్యభామ ఇంట్లోవుండి పువ్వులు రుక్మిణిఇంట్లో వున్నట్లు నల్లగొండవారు మా నీటినిపొంది తమ భూములను సస్యశ్యామలంగా పండించుకొంటున్నారు. మమ్మల్ని ఉపవాసం చేయించి వారికడుపులు నింపుతున్నారు. ఇంతకుముందు నేను ఈ సభలో ఉన్నప్పుడు చెప్పగా అప్పుడు మంత్రిగావున్న అల్లూరి సత్యనారాయణ రాజుగారు గట్టిగా ప్రయత్నిస్తామని చెప్పారు. వారు ఈనాడు దైవయోగంవల్ల మనమధ్య లేరు. అయినా ఈ నాడు ధైర్యశాలి, గట్టిగా పనిచేసేవారు ఇర్రిగేషన్ మంత్రిగా వచ్చారు. కనుక నేను ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నాను. వారు చేయాలనుకొంటే ఏదైనా చేస్తారు. లేదా పూర్తిగా గోల్ చేస్తారు. వారు మా విషయం గట్టిగా చూడాలని కోరుతున్నాను. రాముని సీతను తీసుకురావటానికి అంజనేయునికి సులభం అవుతుందన్నట్లుగా అంజనేయుల్లాంటి మా అన్న అయిన యీ మంత్రిగారు ధైర్యంగా మా విషయంలో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో దిండి సిద్ధపల్లి అనేకత్వం వుంది. ఆ కత్వను రెండుగంటలు విడిస్తే నీరు బాగా వస్తుంది. కాని ఇంజనీర్లు ఆ నీరు విడిస్తే పైన పంటలు ఎండిపోతున్నాయని చెబుతున్నారు. మంత్రిగారు మా ప్రాంతానికివచ్చి మా ప్రజలకు ఎస్ అనో నో అనో చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే మా ప్రజలు మేము అమ్మకు చెబుతున్నాము, కాని ఏమీ చర్య తీసుకోవటంలేదు అనే అపవాదు నాకు రాకుండా చూడండి. అందువల్ల ఎసంబ్లి అయిన తరువాత మంత్రిగారు అక్కడకు రావాలని కోరుతున్నాము. పాడిషరీఫ్‌నుండి నేరుగా శ్రీశైలంకు సిమెంటు రోడ్డుకాని, డాంబర్ రోడ్డుకాని వేయాలి. కర్నూలుమీదుగా పోవాలంటే దూరం అవుతుంది. కనుక

ఆ రోడ్డు వేస్తే మా తాలూకాకు సహాయం చేసినవారవుతారు. ఆ విషయం గురించి మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను మా ప్రాంతంలో ...టి వసతులు లేవు. విద్యుచ్ఛక్తి లేదు. రెండు సంవత్సరాలనుండి బడ్జెటులో ఏమీ చూ... లేదు కనీసం పది గ్రామాలకయినా ఇవ్వాలి. అడిగితే ఇవ్వరు. ప్రేమతోనయినా అడిగితే ఇస్తారని ఆశిస్తున్నాను. ఈ మూడు విషయాలకు మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ బెంచేస్‌నుండి మాట్లాడినవారికి జవాబుకూడా రాదు. కనీసం మంత్రిగారు సమాధానం చెబితే మా ప్రజలకు చెప్పటానికి వీలుంటుంది. చేస్తాము, చేయము అని జవాబు చెప్పాలని కోరుతూ మూడు విషయాలలో కనీసం రెండయినా మంత్రిగారు ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం : అధ్యక్షా, మంత్రులలో ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఎంత భారీగా కన్పిస్తారో ఈ డిమాండుకూడా అంత భారీగా కన్పిస్తున్నది. కాని ఎంత భారిగా కన్పిస్తున్నప్పటికీ ప్రజలలో అసంతృప్తి కనిపిస్తున్నది. ఇన్నికోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ పనులు సక్రమంగా జరగటంలేదని,ప్రజలలో,సభ్యులలోకూడా అసంతృప్తి కనిపిస్తున్నది. వారి ఉపన్యాసాలబట్టి, పి. డబ్ల్యు. డి. అని పూర్వం ఎవరు పేరు పెట్టారోకాని అది ఈనాడు ప్రజలలో పబ్లిక్ వేస్ట్ డిపార్టుమెంట్ అని పిలుస్తే బాగుంటుందనే అసంతృప్తి కన్పిస్తున్నది. దానిలో ఎంతవరకు నిజంవున్నదో నేను చెప్పలేను కాని ఒక్క విషయంమాత్రం చెప్పగలను రైతుల మధ్య కంట్రాక్టర్ల మధ్య ఏదైనా ఒకసమస్య పరిష్కారం కావాలంటే డిపార్టుమెంటువారు కంట్రాక్టరుకే ప్రాముఖ్యత ఇస్తున్నారు కాని రైతులయొక్క సలహాను పాటించకుండా వున్నారని చెప్పక తప్పదు. కాలువ కట్టాలన్నా, విడిచిపెట్టాలన్నా ముందు కంట్రాక్టర్ సలహానే వింటారు కాని రైతుల సలహాను పాటించటంలేదు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వంశధార ప్రాజెక్టుకొరకు 105 సంవత్సరాలనుండి ఆందోళన జరుగుతున్నదని అంటారు. కాని ఇంతవరకూ ఎలాంటి పనీ జరుగలేదు. 1963-64 సంవత్సరంలో పని చేస్తామని లక్షరూపాయలు కేటాయించారు. కేటాయించిన డబ్బుతో ఎంతవరకూ జరిగినదని చూస్తే ఈ మధ్య కొత్తూరు బత్తిలి దగ్గరకు నేను వెళ్ళినప్పుడు అక్కడ పరిస్థితి చూశాను. అక్కడ ఉద్యోగస్తులు గీతగీస్తుకొంటూ కూర్చోవటంతప్ప ఇంకో పని చేయకుండా వున్నారు. పని చేయరేమని అడిగితే ఇచ్చిన లక్షరూపాయలు మా జీతాలకు సరిపోతుంది. పనిచేయటానికి డబ్బులేదని చెప్పారు. లక్షరూపాయలు కేటాయిస్తే ఎలా చాలుతుందో మంత్రిగారు ఆలోచించాలి. 64-65 లో కూడా లక్ష రూపాయలు కేటాయించినంత మాత్రాన వంశధార ప్రాజెక్టు ఎలా పూర్తిఅవుతుందో నాకు అర్థంకావడంలేదు.

ఈ మధ్యనే మా శ్రీకాకుళం జిల్లా ఛైర్మన్‌గారు బెండికూర్మన్నగారు చనిపోయిన తరువాత శ్రీ సంజీవరెడ్డిగారు వారి సానుభూతిని తెలియపరచడానికి వచ్చి ఉన్నారు వారు ఆ ప్రాంతాలలో ఒక సంతాపసభ జరిపించి ఒక promise ఇచ్చి ఉన్నారు కనీసం నేను ముఖ్యమంత్రిగా ఉండినపుడు ఈ వంశధార ప్రాజెక్టుపని పూర్తి చేయడానికి ప్రయత్నము చేస్తాను· నేరెడిదగ్గరకాని, గొట్టదగ్గరకాని, రిజర్వాయరు కాని, రెగ్యులేటరుకాని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాను. అని హామీనిచ్చినారు. కూర్మన్నగారు కూడ వారి ఇద్దరు కుమాళ్ళకూ వంశధార. నాగావళి అని పేరు పెట్టుకున్నారు. ఏ ఉద్దేశంలో పెట్టుకున్నారో తెలియదుకాని పై నిర్ణయం జరుగకుండా వారు స్వర్గీయులైనారు. అయినప్పటికి ఇప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా లేనప్పటికి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారైనాసరే చాల శ్రద్ధతీసుకొని దీనిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టుగురించి చూచుకున్నట్లయితే దాదాపు 40 కోట్ల రూపాయలు దాని నిర్మాణమునకు వేసుకొంటే వంశధార గురించి 3 కోట్ల రూపాయలు మాత్రమే అవుతుంది. అయినప్పటికి 1963-64 లో దానికి మొట్టమొదట 15 లక్షల రూపాయలు కేటాయించబడినదని తర్వాతను అది 63-64 లోనే 100 లక్షలకు పెంచబడినదని వ్రాసినారు. తరువాత 64-65లో ఇంచుమించు నూరులక్షల రూపాయలవరకును కేటాయించడం జరిగిందని వ్రాసినారు. మరి అటువంటి పరిస్థితులలో రు. 40 కోట్లు విలువగలిగినటువంటి ప్రాజెక్టుకు రు. 100 లక్షలవరకు కేటాయించడం జరుగుతున్నపుడు యించుమించు రు. 13 కోట్ల విలువగల ఈ ప్రాజెక్టుకు కనీసం అందులో 3వ వంతు 33 లక్షల వరకైనా కేటాయింపు జరగడం న్యాయంగా జరుగలేదు. కాని ఒకలక్ష రూపాయలతో 64-65 సంవత్సరంలో ఖర్చుపెట్టమని చెప్పి ఉంటే అది ఏవిధంగా ముందుకు పోతుందో అర్థంచేసుకోలేక పోతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో మా constituency నరసన్నపేటకు సంబంధించి ఇంతకుముందు కూడ, 4,5 సార్లు చెప్పిఉన్నాను. జనమూరు ఛానల్ Extension scheme అని ఒక scheme ఉన్నది. అది ఈమధ్య Executive Engineer గారితో సంప్రతించి దానినిగురించి విచారణ చేయగా అది ఇంచుమించు 6 లక్షల రూపాయలవరకు విలువచేస్తుందనిన్నీ దానిని గురించి Chief Engineer వారికి recommend చేసి పంపించామని వారు చెప్పడం జరిగింది. అది ఇంచుమించు నరసన్నపేట తాలూకాలో మెట్టప్రాంతంలో 10, 15 వేల ఎకరాలవరకున్నూ నీరు సరిపోతుంది. అందుచేత అది వేయడం పూర్తిచేయాలని ముఖ్యంగా ఇక్కడ Chief Engineer ఉన్నట్లును వారు దానినిగురించి కొంచెం వెంటనే expedite చేయా.

లని కోరుతున్నాను. తరువాత ఇంతకుముందు దీనికి జవాబుకూడ ఇచ్చిఉన్నారు. మంత్రిగారు. వంశధార ప్రాజెక్టు వచ్చిన ప్పుడు ఈ జలమూరు ఛానల్ ఎక్స్టెన్షన్ స్కీము అవసరంలేదని. చెప్పేవారు. ఒకసారి జవాబు చెప్పియున్నారు. జె. వి. నరసింగరావుగారు అయితే దానిని గురించి చెప్పవలసి ఉన్నది వంశధార ప్రాజెక్టు వచ్చినప్పటికి కూడ ఇది ఫీడర్ ఛానల్ క్రింద పనిచేస్తుంది ఇప్పుడు జలమూరు ఎక్స్టెన్షన్ స్కీము బాటవరకు యించుమించు నర సన్నపేట వరకు 5, 6 మైళ్ళవరకు ఇది పోయింది. తరువాత వంశధార వచ్చినప్పుడు కూడను ఈ జలమూరు ఫీడర్ ఛానల్ క్రింద తీసుకుని తరువాత ఎప్పుడైనా ఇది కలుపవలసినటువంటి అవసరం ఉన్నది వంశధార ప్రాజెక్టు వచ్చేవరకు ఆగకుండా ఇది సాధ్యమైనంత త్వరలో ప్రారంభిస్తారని, పని చేస్తారని నేను వారిని కోరుతు న్నాను. నరసన్నపేట తాలూకాకు సంబంధించి దండు లక్ష్మీపురం అని సముద్ర ప్రాంతం ఒకటి ఉన్నది. ఇంచుమించు అక్కడ ప్రతి సంవత్సరం ఏమీపంట లేకుండా పోయింది. దీనికి కారణం అక్కడ వర్షాలు లేకపోతే పంటలు లేకపోవడం జరిగింది. కాని వర్షాలు ఎక్కువైనట్లైతే ఆ 3వేల ఎకరాలలో పడినపీరు బయటకు పోవడానికి ఎటువంటి ఆధారం లేకపోవడంబట్టి ఆ పంట అంతా ముంపుకు పోయి పంట పూర్తిగా నాశనం అయిపోయినది. 3 వేల ఎకరాలు ఇంచుమించు ఎక రానికి 10 బస్తాలు పంట వేసుకున్నాకూడ 30 వేల బస్తాలవరకు పండటానికి అవ కాశం ఉంటుంది. ఇప్పుడు మామూలుగా బస్తా రు. 20 లు లెక్కవేసుకొని 6, 7 లక్షల రూపాయల విలువ చేసే ధాన్యంపంట పోతున్నది. ప్రతి సంవత్సరంకూడ అక్కడ రెమిషన్ ఇవ్వడం జరుగుతున్నది. అందుచేత ప్రత్యేకంగా దానిని గురించి డిపార్టుమెంటువారితో సంప్రతిస్తే వారుకూడ దానిని చేయమని చెప్పి Chief Engineer వారికి పంపించినట్లు తెలుస్తున్నది. త్వరలో దాని పనికూడ ప్రారంభిం చాలని నేను కోరుతున్నాను.

ఈ మధ్యను ఒక G.O. issue చేసి ఉన్నారు. P. W. D. వారు పంచాయతీ సమితులలో రు. 30 వేలకు మించినచో ఏదైనా ఉన్నట్లైతే పంచాయతీసమితి B.D.O. గారు agreement execute చేస్తే తరువాత సమితివారికి ఇష్టంవచ్చినవారిని nominate చేయడానికి అధికారం ఇచ్చినది. ఆ G.O. దానివల్ల చాలవరకు ఇబ్బం దులు కలుగుతున్నాయి. నేను సమితి అధ్యక్షుడుగా ఉన్నాము కాబట్టి దానిలో ఉన్నటు వంటి ఇబ్బందులు తెలియపరుస్తున్నాను. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో 4, 5 కేసులు ఇంచుమించు జిల్లాపరిషత్తువరకుకూడ వచ్చినాయి. సమితి ప్రెసిడెంటుగారు B.D.O. గారిచేత agreement execute చేయించుకొన్న తరువాతను సమితి ప్రెసిడెంటు

వారి దగ్గర relations కు ఇది స్పాన్సర్‌గానో లేక contractor గానో nominate చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల చాలావరకు ప్రజలు నష్టం చెందుతున్నారు. అందువల్ల ఈ G.O. సాధ్యమైనంతవరకు amend చేస్తే బాగుంటుందేమో. చేస్తే సమితి పూర్తిగాచేయడం మంచిది. లేకపోతే P.W.D. వారు దానికి ఎవరినో కంట్రాక్టర్‌గాకాని స్పాన్సర్‌గా కాని డైరెక్ట్‌గా nominate చేయడం మంచిది.

మైనరు ఇరుగేషన్ గురించి డబ్బు కేటాయిస్తున్నారు శ్రీకాకుళం జిల్లాలో ఇంతవరకుపని పూర్తిచేసినటువంటి వాటికి డబ్బు ఇవ్వకుండా ఆగిపోవడం జరుగుతున్నది. తరువాతను, దావాలకు నేడోరేపో పోవడానికి సిద్ధంగా ఉన్నాయి కొన్ని కేసులు. అందుచేత పని పూర్తిచేసినటువంటి దానికి డబ్బుఇస్తూ తరువాత చేయవలసిన వాటికికూడ చాలినంత డబ్బు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. అందుచేత ఇది పే చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా ఎక్కువగా పని జరగడానికి ఎక్కువడబ్బు కేటాయించాలని నేను మంత్రిగారికి మనవిచేసుకుంటున్నాను.

విద్యుచ్ఛక్తినిగురించి ఎన్నో అభివృద్ధులు జరుగుతున్నాయి. కాదు అనడానికి వీలులేదు. అయినప్పటికి స్థానికంగా ఉన్నటువంటి ఇబ్బందులు మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తే బాగుంటుందని అనుకుంటున్నాను ముఖ్యంగా తక్కిన జిల్లాలలో ఏవిధముగాఉన్నదో ఈ విద్యుచ్ఛక్తినిగురించి నేను చెప్పలేను కాని శ్రీకాకుళంజిల్లాలో ముఖ్యంగా హెడ్‌క్వార్టర్సు శ్రీకాకుళంలో జరుగుతున్నటువంటి ఇబ్బందులు, మాటిమాటికి దీపాలు ఆరిపోవడం జరుగుతున్నది. పెండ్లిండ్ల సమయంలో అయితేనేమి, ఇంకా మంచికార్యం జరుగుతున్నప్పుడు ఈ లైట్లు ఆరిపోవడం, ఏ కారణంచేత ఆరిపోతున్నదో తెలియదు. కాని డిపార్టుమెంటువారిని అడిగితే ఎన్నాళ్ళక్రిందటో ఈ wires వేసి ఉన్నారండి. ఈ wires పూర్తిగా మారిస్తేనేగాని ఈ ఇబ్బందులు తొలగవని వారు అంటున్నారు. ఇదెంతవరకు నిజమో నాకు తెలియదు కాని మంత్రిగారి దృష్టికిమాత్రం తీసుకొని వస్తున్నాను. అంతేకాక ఇంకెక్కడైనా service connections ఏవైనా కావాలి అంటే అసలు మొత్తం ఏదో ఇస్తున్నారు అనుకోండి. పాత wire పోయిన తరువాతను మళ్ళీ కొత్త wire replace చేయాలంటే wiring material లేదు అని అంటున్నారు. అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. కాని ఈ మధ్యను మా ఇంటికికూడ ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ఇంజనీరుగారి దగ్గరకు మనిషిని పంపిస్తే ఇదేజవాబు చెప్పిఉన్నారు వారు. Wiring material లేదండీ, అందుచేత మీరు ఏదో కొనుక్కుంటే తప్పకుండా wire replace చేస్తామని చెప్పితే, సరే వద్దు ఇది పైవారి దృష్టికి తీసుకొచ్చి ఉత్తరం వ్రాయమంటారా అని అంటే వారు పిలిపించి ఏదో కొంత wire ఉన్నది

మీకు ఇచ్చేస్తాము, కాని మీరు ఈ విధముగా అన్నామని చెప్పకండి అని వారు మాతో చెప్పడంకూడ జరిగింది. ఇందులో ఎంతవరకు యదార్థమో నేను చెప్పలేను. నిజంగా material కొద్దిగా ఉన్నదా లేకపోతే మరొకదానికి వారు వాడుకుంటున్నారా? ఇది విచారణ చేయించవలసినదని మనవి చేస్తున్నాను.

చాలవరకు bridges కడుతున్నారు. కట్టడం లేదని చెప్పడానికి వీలులేదు. కాని ఈమధ్యనే ఒక క్వశ్చన్‌కు సమాధానం చెబుతూ మంత్రిగారు రాష్ట్రంలో national highways క్రింద ఎన్ని bridges take up చేస్తున్నారు. ఏ stage లో ఉన్నాయని అంటే ఇంచుమించు 20–25 వరకు లిస్టు ఇస్తున్నారు. కాని ఒక బ్రిడ్జ్ మాత్రం జె వి. నరసింగరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రశ్న కూడ పంపిస్తే—మద్రాసు నుంచి కలకత్తాపోయే trunk road పైన పరసన్న పేటకు 3 మైళ్ళ దూరంలో ఒక బ్రిడ్జి ఉన్నది. అదేమో గట్టిగా వర్షంవస్తే ప్రతి సంవత్సరం కొట్టుకొనిపోవడం దానిపైన ఇంచుమించు 20—25 వేల రూపాయలు ప్రతి సంవత్సరంకూడ ఖర్చుపెట్టడం జరుగుతున్నది. కొన్నికొన్ని పరిస్థితులలో మంత్రులు ప్రోగ్రామ్ము వేసుకొని వర్షంరావడంవల్ల బ్రిడ్జి పోవడంవల్ల ఆ ప్రోగ్రామ్ము కూడ cancel చేసుకోవడం కూడ జరిగింది. ఇన్ని బ్రిడ్జిజెస్ ఈ క్వశ్చన్‌కు సమాధానం ఇస్తూ ఇన్ని bridges list లో ఉన్నప్పటికికూడ ఈ bridge లేకపోవడానికి కారణం ఏమిటో తెలియదు. J.V. Narasinga Rao గారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక promise ఇచ్చి ఉన్నారు. కనీసం 3 వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి ఆ bridge పూర్తిగా change చేస్తూ మరొక bridge కి కొంచెం డైవర్షన్ చూపించి కొత్తగా bridge 4 లక్షల రూపాయల విలువగల bridge కట్టిస్తామని వారు చెప్పి ఉన్నారు. కాని ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నదో మాకే అర్థంకావడంలేదు. దానిని గురించి విచారణ చేయాలని వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎందుకంటే ఇది మద్రాసునుంచి కలకత్తా పోయే trunk road, ఏ మాత్రం ఇబ్బంది కలిగినప్పటికిని traffic కూడ close అయిపోతుంది. ప్రజలకు చాల ఇబ్బంది కలుగుతున్నది. గట్టిగా వర్షాలువస్తే రోడ్లు కొట్టుకొనిపోవడం జరుగుతుంది. ఎక్కువగా నీరు వచ్చినపుడు రోడ్ కొట్టుకొనిపోయినా సరే అక్కడ 3,4 villages మునిగిపోతాయని ఏరాత్రో వారు రోడ్ కొట్టివేయడంకూడ జరుగుతున్నది అందుచేత అటువంటి పరిస్థితులలో ఇప్పుడు ఉన్నటువంటి ఆ రోడ్‌కు డైవర్షన్ పెట్టి ఇంచుమించు 4 లక్షల రూపాయల విలువగల bridge కట్టించి ఇటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సంవత్సరం 20—25 వేల రూపాయలు waste కానక్కర లేకుండ బాగు అవుతుందని చెప్పేపి, అందుచేత సాధ్యమైనంత త్వరలో ఈ బ్రిడ్జినికూడ పూర్తి చేయాలని కోరుతున్నాను.

బిల్డింగ్సుగురించి చాలావరకు డబ్బు కేటాయిస్తున్నారు. అయినప్పటికీకూడ ఇప్పుడు గవర్నమెంటు ఆఫీసెస్ చాలవరకు అద్దె బిల్డింగ్సులోనే ఉన్నాయి. ప్రతి సంవత్సరం కొన్ని లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నారు. ఈ ప్రకారంగా కొన్ని లక్షల రూపాయల అద్దెచెల్లించే బదులు ఏదైనా అప్పుచేసి, మరో విధంగానో బిల్డింగ్సు కట్టించినట్లైతే చాలవరకు అద్దెలు చెల్లించనక్కరలేకుండా ప్రభుత్వానికి డబ్బు మిగులుతుంది. అందుచేత ఈ ఆఫీసెస్ సాధ్యమైనంత త్వరలో అద్దె బిల్డింగ్సులోనుంచి ప్రభుత్వం తీసివేస్తే, బిల్డింగ్సు కట్టిస్తే చాల బాగుంటుందని నేను మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

అధ్యక్షా, P.W.D. మంత్రిగారు ప్రతిపాదించిన Demand ను నేను బలపరుస్తున్నాను. ఈ policy statement ఈ report చూస్తే. Central Water Power Commission వారు పోచంపాడు గురించి ఇంకా ఏవో ఆటంకాలు పెట్టినట్లు కన్పడుతుంది. ఏమైనాగాని, పోయిన సంవత్సరం మన ప్రభుత్వము ముఖ్యంగా సుబ్బారెడ్డిగారు, సంజీవరెడ్డిగారు పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల గురించి ప్రధాన మంత్రితో పునాదిరాయి వేయించి, దానికొరకు ఒక కోటి రూపాయలు కేటాయింపు చేసి పని సాగించినందుకు వారిని అభినందిస్తున్నాను. కాని, ఇప్పుడు ఆ modified Scheme, Storage Scheme, Pochampad కు ఈ సంవత్సరం బడ్జెటు వివరాలు చూస్తే ఒక కోటి రూపాయలు మాత్రము కేటాయింపు అయినట్లు తెలుస్తుంది. ఇప్పుడు 40 కోట్లు ప్రాజెక్టు కొరకు, ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలు ఖర్చుపెడితే, మరి పోచంపాడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే, ఎన్ని సంవత్సరాలు అవుతుందోననే అనుమానం కలుగుతుంది. ముఖ్యంగా 6 లక్షల ఎకరాలు నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలలో మనము చురుకుగా పని సాగాలంటే, ఈ ఒక్క కోటి రూపాయలేకాక, ఇంకా అదనంగా కేటాయింపు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ Storage Scheme అయినాగాని spot మీద 90 crores scheme, ఇంతకుముందు మనము envisage చేసినట్లు, పునాదే గాని లేక అక్కడ బండింగ్ కట్టిస్తున్నారు. దాని ప్రకారం canals ను ఎక్కువ widen చేసి కట్టిస్తే బాగుంటుంది. ఎందుకంటె, ఈ బొంబాయి ప్రాంతమువారితో గాని, మైసూరు వారితోగాని ఈ నదీజలాల సమస్య తొందరగానే తేలిపోయేటట్లు కనిపిస్తుంది. మరి, ముఖ్యంగా మన ఆంధ్ర మంత్రివర్యులు K.L. రావుగారు అక్కడ ఉన్నారు. వారు దీనిని పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కనుక మనము పోచంపాడు original గా ఏదైతె చేయదలచుకొన్నామో. అది చేసేకొరకు Central Government తో గాని Commision వారితోగాని గట్టిగా ప్రయత్నం చేసి మనము సాధించవలెనని నేను ప్రభుత్వంతో మనవి చేస్తున్నాను. పోతే,

పోచంపాడు ప్రాజెక్టులో దాదాపు 65 గ్రామాలు ఇప్పుడు submerge అవుతున్నాయని ప్రభుత్వము ప్రకటించినారు. ఈ 65 గ్రామాలు మంచి ప్రఖ్యాతిచెందిన గ్రామాలు, మంచి వ్యవసాయం చేసుకొనేవారు—ఒక్కొక్క గ్రామంలో దాదాపు రెండు వేలు జనాభాకంటె తక్కువ లేదు. వారందరికి ఈ పోచంపాడు ప్రాజెక్టు క్రింద పోతున్నాము అనే బాధ ఉన్నది. అంతేకాక మరి వారికి ఈ development కార్యక్రమాలలో, ఒక రోడ్డు పనుల విషయములోగాని, Block కమిటి తరపునగాని ఏమాత్రము అయినా subsidies ఇవ్వడంగాని loans ఇవ్వడంగాని, మరి ఇతర కార్యక్రమాలు ఏమీ జరగడంలేదు ఎందుకంటె, దాదాపు 2,3 సంవత్సరాల తరువాత ఇదంతా submerge అవుతుందని ఉత్తరువులు జారీ అయినాయి. దానివల్ల అక్కడ ఉండే గ్రామ ప్రజానీకం ఆందోళన పడుతున్నది. అందుకొరకు ఒకేసారి పూర్తిగా submerge అవడం కాకుండా, వారికి adequate compensation ఇచ్చి rehablitate చేసేకొరకు ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది, ఎందుకంటె, ఒకేసారి—ఈ bunding అయిన తరువాత, ఎప్పుడైతే నీరు వచ్చి, submerge అవుతుందో, అప్పటివరకు మరి award అయిన తరువాత డబ్బు కేటాయింపు చేస్తామంటె, వారందరికి కష్టం అవుతుంది. ఇప్పుడు నాగార్జునసాగర్ క్రింద ఎవరికైతే submerge జరిగిందో, వారికే ఇంకా rehabilitation కాలేదని అక్కడక్కడ సభ్యులు చెప్పుతూ ఉన్నారు. మరి ఎక్కువ జనాభా ఉన్నటువంటి గ్రామాలకు కొంత తొందరగానే compensation ఇచ్చే ఏర్పాట్లుచేస్తే బాగుంటుందని మీద్వారా మనవి చేస్తూ ముఖ్యంగా పోచంపాడు land aquisition కొరకు ఏదో సాధారణంగా R.D.O. ఉంటె సరిపోదు. ఒక Collector grade Officer ను వేసి తొందరగా ఆ awards అన్నీకూడా చేసి వాళ్ళకు compersation ఇచ్చివేస్తే తొందరగా వాళ్ళకు ఉండే ఆ బాధ పోతుందని మనవి చేస్తున్నాను తరువాత minor irrigation గురించి పోయిన సంవత్సరంనుంచి, అదనంగా ప్రభుత్వము సమితులకుగాని, జిల్లాపరిషత్తులకుగాని ఎక్కడెక్కడ ఎంత డబ్బు అవసరం ఉంటె, అంత కేటాయింపు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఎక్కువ ప్రజానీకం వ్యవసాయంతో సంబంధం ఉన్నవారుగనుక minor irrigation సదుపాయాలు వారికి ఎక్కువగా ఉపయోగపడుతాయి అవి రైతులకు చాల తొందరగా, సహాయపడుతాయి. పెద్ద ప్రాజెక్టులు అయితే 10 20 సంవత్సరాలు తరువాత ఉపయోగపడతాయనుకోండి, కాని ఈ minor irrigation schemes వెంటనే వారికి తోడ్పడతాయని వేరె చెప్పనవసరంలేదు. ఈ విషయంలో ప్రభుత్వముయొక్క attitude కు వారిని అభినందించవలసిన అవసరం ఉన్నది, వాటికి ఎక్కువ డబ్బు కేటాయింపు చేస్తున్నారు కాని, ఈ schemes survey చేసేకొరకు పెట్టిన staff adequate గా లేదని మనవిచేస్తు

న్నాను. సమితులలో గాని, జిల్లాపరిషత్తులలో గాని, సర్వే కొరకు staff ను అడిగితే, ఏదో 2 జిల్లాలకు 3 జిల్లాలకు ఒకటే Executive Engineer అని ఉంటున్నారు. అధికారుల తరఫున నుంచి అనధికారుల తరఫున నుంచి ఎన్నో ఉత్తరాలు వ్రాసినా, ఆ staff సమయానికి వచ్చి సర్వే చేయడంలేదు. అందువలన, మరికొన్ని minor irrigation పనులకు డబ్బు కేటాయింపు చేసినాగాని, తొందరగా పనులు సాగడం లేదు. అందుచేత, ప్రతి జిల్లాకు ఒక Assistant Engineer ను ఉంచి ఎక్క-డెక్కడ అయితే, సమితివారు, జిల్లాపరిషత్తువారు survey కావాలంటారో అక్కడ తొందరగా, survey చేయిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తు న్నాను అంతేకాకుండా ప్రతిజిల్లాకు minor irrigation potentialities ఏమి ఉన్నాయి ? మరి ఎక్కడెక్కడ అయితే ఆ ప్రజలు 25 percent contribution 50 percent contribution ఇచ్చి పనిచేస్తామని ముందుకు వస్తేకూడా, వాళ్ళకు అవకాశం చిక్కడంలేదు కాని, ఒక Assistant Engineer గాని, Executive Engineer గాని జిల్లా మొత్తము potentialities ఏమి ఉన్నాయని ఒక పథకము తయారుచేసి, ఎక్కడైతే ప్రజలు 25% contribution ఇస్తారో అక్కడ డబ్బు కేటాయింపు చేసి minor irrigation సౌకర్యాలు ఎక్కువ కలిగేటట్లు చేస్తారని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను తరువాత roads and buildings కు ఈ రెండింటికి ఒకటే Executive Engineer ఉన్నారు. మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రిగారు సెలవిచ్చింది ఏమిటంటె, roads and buildings గురించి, 35 lakhs ఖర్చు ఉన్నది గనుక ఈ irrigation గురించి ఖర్చు ఎక్కువలేదు గనుక ఒకటే Executive Engineer ను పెట్టినామని అన్నారు. మాజిల్లా చూస్తే ఒకమూలనుంచి ఇంకొక మూలకు వెళ్ళాలంటె 180 మైళ్ళు వెళ్ళాలి. అలాంటప్పుడు ఒకటే Executive Engineer అయితే, irrigation schemes, roads and buildings అన్నీ చూడాలంటె కష్టము. దాదాపు 8, 10 సంవత్సరాలనుంచి ఆ schemes తీసుకొనడంలేదు, పనులు తొందరగా జరగడంలేదు అందులోను ప్రత్యేకించి ఈ ఆదిలాబాదు జిల్లాకు, దురదృష్టవశాత్తు ఒకటే Executive Engineer ఉన్నారు. ప్రతి జిల్లాకు ఇద్దరు ఉన్నారు Irrigation కొరకు ఒకరు ప్రత్యేకంగా ఉన్నారు. ఆ requirements ప్రకారం ఆ irrigation schemes చూసే కొరకు ప్రత్యేకంగా ఒక Executive Engineer ఉంటె బాగుంటుందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. Flood controls గురించి ప్రత్యేకంగా వచ్చే సంవత్సరం బడ్జెటులో 22 లక్షలు కేటాయింపు చేశారు. 22 లక్షల ఆ flood schemes గురించి ముఖ్యంగా ఆంధ్ర area లో ఎక్కువ పనులు చేస్తాము అనే

policy కనిపిస్తున్నది. మా జిల్లాలో ముఖ్యంగా పెనగంగ, పెద్దవాగు నదులు northern side ప్రతి సంవత్సరం flood రావడము 20, 30 villages కు నష్టం కలుగకుండా పద్ధతిన ఆ పెద్దవాగు, పెనగంగ schemes పెట్టి అక్కడ irrigation facilities చేస్తే బాగుంటుందని నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. పోతే, Electricity గురించి policy statement లో ఆంధ్ర area లో 844 villages అని, తెలంగాణాలో 233 villages చూపించినారు. ఇప్పుడు తెలంగాణా ప్రాంతము చాలా వెనుకపడినదని అందరికితెలుసు కనుక అక్కడ వ్యవసాయాభి వృద్ధి కావాలంటె, ప్రత్యేకంగా ఈ Electricity ఎక్కువగా అందజేస్తేనే అక్కడ రైతులు దానిని వినియోగించుకొని ఎక్కువ వ్యవసాయం చేసుకొనేందుకు అవకాశం ఉంటుంది. కాని ఈ 2 : 1 ratio చూస్తె, తెలంగాణా ప్రాంతానికి ఈ 2 సంవత్స రాలలో 366 villages కు రావలసియుంటుంది. కాని, 233 villages కు మాత్రమే వచ్చింది. ఈ వెనుకబడిన ప్రాంతానికి కొంత ఎక్కువగా శ్రద్ధ వహిస్తా రని మీద్వారా మనవి చేస్తున్నాను. Second Five Year Plan పూర్తి అయ్యే వరకు, ఆంధ్ర, తెలంగాణా area లో percentage of villages చూస్తే, ఈ విషయంలో 20% ఆంధ్రలో electrify అయినాయి, 16% తెలంగాణాలో electrify అయినాయి. ఆంధ్రకంటె దాదాపు 60% తక్కువ ఉన్నది గనుక, ఇక్కడి requirements ఏమాత్రం గమనిస్తున్నట్లులేదు. మరి ఈ సంవత్సరంలో అయినా ఒక hundred lakhs కొత్త villages కు, 60 lakhs పాత villages కు కేటాయింపు చేసినామని ప్రకటన చేసినారు. అందులో ముఖ్యంగా తెలంగాణా area కు electricity సరఫరా ఎక్కువగా చేసే ప్రయత్నం చేస్తా రని నేను మనవి చేస్తున్నాను.

[Mr. Deputy Speaker in the Chair]

అంతేకాకుండా ఇంకా నిజామాబాదు, కామారెడ్డి తాలూకాలో డబ్బు 25% ఇస్తా మని ముందుకు వస్తున్నారు. అలాంటి చోటకూడ తొందరగా electricity ఇచ్చి ప్రోత్సహించకుంటే నిరుత్సాహం అవుతుంది కనుక ఈరెండు సంవత్సరములలో లీవే మైంటైన్ చేసేందుకు మంత్రిగారు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

మా జిల్లాలో ఆదిలాబాదునుండి ఆసఫాబాదు రోడ్డు 7, 8 సంవత్సరముల క్రితం శాంక్షన్ అయినది. ఆసఫాబాదు 70 మైళ్ళ మధ్యలో ఉంటుంది. అది ఇన్ని సంవత్సరాలు ఎందుకు పట్టింది ? కంట్రాక్టర్స్ అంత పెద్దది తీసుకొనకపోతే వేరే టెండర్స్ పిలిచి చిన్న చిన్న బిట్సుగా ఇస్తే బాగుంటుందేమో. అది చాలారోంకు

ఇవ్వబడింది, ఆయన ఆరేడు సంవత్సరాలుగా కోర్టులో కేసులు పెట్టుకొని బాధపడు తున్నాడు. పనిచేయలేని స్థితిలో ఉన్నాడు. గవర్నమెంటు ఆఫీసర్సుకూడ డెవలప్ మెంటు కార్యక్రమాలకు చుట్టుతిరిగి పోవలసి వస్తున్నందున ప్రభుత్వానికికూడ T. A., D. A., లకు ఎక్కువ నష్టం అవుతోంది. ఈ Executive Engineers లేకపోవడంవల్ల ఈ రోడ్సుగురించి శ్రద్ధ వహించుటలేదు. అదిలాబాదు జిల్లాలో ఒక ఊరికి ఇంకొకఊరికి చాలాదూరం ఉంటుంది— long distances. ప్రత్యేకం ఆ జిల్లాగురించి మంత్రిగారు శ్రద్ధవహించి రహదారుల సౌకర్యాలు కలుగజేయుటకు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రాఘవులు (జనగాం) : అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడినవారు నూటికి 70 మంది పైగా ఉంటున్నారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధి కావాలని మొదటి పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. ఈ ఆంధ్రరాష్ట్రంగుండ ఎన్నో నదులు ప్రవహిస్తున్నవి. వాటికి ఆన కట్టలుకట్టి దేశాన్ని సస్యశ్యామలం చేయాలని, విద్యుచ్ఛక్తితో వెలసిల్లేట్లు చేయాలని మొట్టమొదటి ప్రణాళికలో లక్ష్యం పెట్టుకొని నదులమీద ప్రాజెక్ట్సు కట్టాలని ప్లాన్సు వేశారు. పోచంపాడు, నాగార్జునసాగర్ ఇలాంటి ప్రాజెక్ట్సుకు ప్లాన్సు వేశారు. అయితే ఆంధ్రరాష్ట్రంలో కొంత భాగమే ఈ నీటివల్ల వ్యవసాయం అయ్యే అవ కాశం ఉన్నది. ఇవి పెద్ద ప్రాజెక్ట్సు అయినందున వీటి నిర్మాణం తొందరగా కాదు. మైనర్ ఇర్రిగేషన్ చిన్నచిన్న ప్రాజెక్ట్సు, ఎక్కడైతే జలాధారాలు ఉన్నవో అక్కడకూడ ఆనకట్టలు కట్టాలని నిర్ణయం తీసుకొన్నారు, మా ప్రాంతంలో ఒక నది ఉన్నది. దానిమీద గండిరామారం ప్రాజెక్టు కట్టాలని ఇదివరకు ఎన్నిసార్లో చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టు కొండలలో ప్రకృతి సిద్ధమైన ప్రాజెక్టు అవుతుంది. దీనికి ఒక ఫర్లాంగు వెడల్పున డామ్ కట్టితే దాదాపు 20 వేల ఎకరాలభూమి సాగు అవుతుంది. ఈ ప్రాజెక్టుకు ఇదివరకే సర్వే చేయడం జరిగింది. జె. వి. నరసింగ రావుగారి కాలములో సర్వేచేశారు. ఇంజనీర్సు ఇచ్చిన రిపోర్టు ఏమంటే—ఇది చిన్న ప్రాజెక్టు అయినా 20 గ్రామాలభూమి సాగు అయ్యేందుకు నీరు ఇచ్చే ప్రాజెక్టు -కొన్ని లక్షల రూపాయిలతో పూర్తి అవుతుంది, ఇది నిర్మించడం అవసరమని సర్వే చేసి రిపోర్టు పంపారు. కాని మా నాయకులకు అక్కడఉన్న ఆంతరంగిక వ్యవహా రాలవల్ల మళ్ళీ సర్వే చేయించాలని వెంటనే పనికాకుండ చేయడం జరిగింది. వెనక సారి తెచ్చినరిపోర్టు సరైనది కాదన్నారు. ఈ ప్రాజెక్టు కట్టిస్తేనే ఆ 20 గ్రామాలకు నీరు అంది పేద్యం చేసుకునే అవకాశం ఉంది ; దీనివల్ల వరంగల్ సిటీకికూడ నీరు ఇచ్చే అవకాశం ఉందని ఇంజనీర్సు రిపోర్టులో ఉన్నది. మా జిల్లా పరిషత్తు, సమి

తిలోకూడ దీనిని సర్వే చేయించాలని అనుకోవడం జరిగింది. ఇంజనీరు వచ్చి సర్వే చేయాలని ఉద్దేశం ఉన్నది. ఆ ప్రాజెక్టు కట్టిస్తామని రెవిన్యూ మంత్రిగారు, సంజీవయ్యగారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు, తాటికొండస్కూలు ఇనాగురేషన్‌కు వచ్చినప్పుడు, వాగ్దానంచేశారు. నిన్న ఇక్కడ సినిమా ఫంక్షన్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏమంటే—నేనుగాని నా సహచరులుగాని వాగ్దానాలుచేస్తే వెనక్కుపోము—అని చెప్పారు అందుకు నా ధన్యవాదములు. అల్లాగే రామచంద్రారెడ్డిగారు ఆ ప్రాజెక్టు కట్టిస్తామని వాగ్దానం చేశారు దానికి నిలబడిఉంటారని ఆశిస్తూ ఇది నెరవేర్చాలని తమద్వారా ఇర్రిగేషన్ మంత్రిగారికి విన్నవించుకొంటున్నాను, జనగాం తాలూకాలో చెక్కల్లు, కూటిగల్లు వాగు ఈ ప్రాజెక్టులోకి తవ్వుకువస్తే ఈ 20 వేల ఎకరాలు సేద్యం అయ్యే అవకాశం ఉన్నది కాబట్టి—సినిమాకు కొన్ని లక్షలడబ్బు ఇస్తామన్నారు, అందులో సగానికి సగమైన ఈ ప్రాజెక్టుకు ఇస్తే ఇది పూర్తి అవుతుంది. ఎంతో ఆహారోత్పత్తి జరుగుతుంది. దీనివల్ల వరంగల్ వారికికూడ మేలు కలుగుతుంది. కనుక తప్పక కట్టిస్తారని మనవి చేస్తున్నాను.

మా జిల్లాలో ములుగు తాలూకాలో ఒకవాగు ఉన్నది—దయ్యాలవాగు దాని మీద కొద్ది డబ్బుతో ఆనకట్ట కట్టితే దాదాపు 30, 40 వేల ఎకరాలు ఇప్పుడు సాగు అయ్యే ప్రాంతం. వెనుకపడిన కోయలు, గోండ్లు, వెనుకపడిన తరగతుల వారున్నారు అడవులు ఉన్నవి. అక్కడ వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలి. 3 వ ప్రణాళికలో ఈ రెండు ప్రాజెక్టులుకూడ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఆంధ్రలోను, తెలంగాణాలోను గ్రామాలకు విద్యుచ్ఛక్తి సమానంగా పంపకము చేస్తున్నామంటున్నారు. నదీజలాల ద్వారా వ్యవసాయాభివృద్ధి జరుగుతున్న ప్రాంతాలలో, నదీజలాలు లేక, కేవలము బావుల ద్వారా వ్యవసాయము జరుగుచున్న ప్రాంతాలలో ఒకే విధంగా విద్యుచ్ఛక్తి పంపకము చేయటము సరైందికాదు. బావుల ద్వారా వ్యవసాయము చేసుకొంటున్న ప్రాంతాలలో ఎక్కువగా విద్యుచ్ఛక్తి అవసరము ఉంటుంది, కాబట్టి మాకు ఎక్కువగా కరెంటు సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను ఇప్పుడు వస్తున్న కరెంట్ కూడ సరిగా రాదు; మధ్య మధ్య ఫెయిల్ అవుతున్నది. ఒకటి రెండు రోజులు కరెంట్ ఫెయిల్ అయితే వ్యవసాయానికి దెబ్బ తగులుతుంది. మేము వేసంగి పంటలు పండిస్తాము. ఒక రోజు కరెంట్ బందు అయితే భూమి పగిలి మళ్ళీ పారే అవకాశం ఉంది కాబట్టి అటువంటి ఇబ్బంది లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను, వ్యవసాయానికి, పరిశ్రమలకు హెచ్చుగా కరెంట్ ఇవ్వటానికి బదులు సినిమాలు మూడు షోలు నడిచేదానికి కరెంట్ ఇస్తున్నారు. సినిమాలకు హెచ్చు కరెంట్ ఇస్తే, దాని ఫలితం, దాని లాభం ఒకరి చేతికేపోతుంది,

పరిశ్రమలకు, వ్యవసాయానికి హెచ్చు కరెంటుఇస్తే, దానిలాభం చాలామంది రైతాంగానికి ప్రజలకు కలుగుతుంది కాబట్టి సినిమాలకు కరెంట్ తగ్గించి, ఒకషో నడిపే దానికే కరెంట్ ఇచ్చి, పరిశ్రమలకు, వ్యవసాయానికి హెచ్చు కరెంట్ ఇవ్వాలని నేను మనవిచేస్తూ నా ఉపన్యాసాన్ని విరమిస్తున్నాను.

శ్రీ దామోదర రెడ్డి (షాద్‌నగర్): అధ్యక్ష మహాశయా, పబ్లిక్‌వర్క్స్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. పెద్దప్రాజెక్టులద్వారా రిటరను తొందరగారాదు పది, పదిహేను సంవత్సరాల తర్వాత రిటరన్ వస్తుంది. మన రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు చిన్న నీటివనరులకు ఎక్కువ ప్రాముఖ్యతఇచ్చి మూడవ ప్రణాళికలో 12 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం కేటాయించింది. మనదేశంపై చైనా దండయాత్ర జరిపిన కారణంగా, ఆహారకొరత సంభవిస్తుందనే భావంతో అధికాహారోత్పత్తికొరకు కేంద్రప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా 7 కోట్ల రూపాయలు చిన్న నీటివనరులకుగాను ఇవ్వటానికి వాగ్దానం చేసింది. 1962లో ఆయా ప్రాంతాలలో చిన్ననీటివనరులను నిర్మించుటకుగాను త్వరగా ఎస్టిమేట్స్ తయారుచేసి స్కీము పంపవలసిందిగా మన రాష్ట్రప్రభుత్వము జిల్లాపరిషత్‌లకు పంచాయతీ సమితులకు లెటర్స్‌వ్రాయటం జరిగింది. అయితే చిన్న నీటివనరులకు ఎస్టిమేట్స్ తయారై పని ప్రారంభం కాకముందే మార్చినెల వచ్చి, ఆ డబ్బు లేప్స్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఆ పనులన్నీ కుంటుపడిపోయాయి. ఒకస్కీము తయారుచేసి, దానికి డబ్బు ఎలాట్‌చేసిన తర్వాత, ఆ డబ్బు ఒక సంవత్సరంవరకు లేప్స్ కాకుండా ఉండే పద్ధతి ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. సామాన్యంగా మైనర్ ఇరిగేషన్ వర్క్స్ పనులు ఏప్రియల్, మే, జూన్, జులై నెలలలో జరుగుతూ ఉంటాయి. ఏప్రియల్‌నుండి మార్చివరకు – ఫైనాన్షియల్ ఇయర్ పెట్టటంవల్ల మార్చిలోపల పనులుగాక, ఎన్నోపనులు కుంటుపడిపోతున్నవి. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఫైనాన్స్ ఇయర్ ఏర్పాటులో ఉన్న ఇబ్బందులను తొలగిస్తారని ఆశిస్తున్నాను. పల్లెటూళ్ళలోని చెరువులక్రింద ఫలానా చెరువుక్రింద ఇన్ని ఎకరాలకు నీరు పారుతుంది అని పటేల్ పట్వారీలు సేత్వార్ తయారుచేసి లెక్కలు తయారు చేశారు. ఒక చెరువుక్రింద 200 ఎకరాలు సేద్యం అవుతుందని ఆ సేత్వార్‌లో వ్రాసిఉంటుంది. అయితే ఆ చెరువు రిపేర్‌అయిన తర్వాత చెరువు అలుగులు చాలామటుకు తగ్గించినందువల్ల అందులో నీరు తక్కువఉండి, సేత్వాల్‌లో ఉన్న ఎకరాలకు నీరు పారటంలేదు. ఇన్ని క్యూబిక్స్‌ఫీట్‌లో నీరుఉంటే, ఎన్ని ఎకరాలకు నీరు పారుతుంది. ఎంత నీరు ఎవాపరేట్ అవుతుంది, ఆ చెరువుకు ఎంతలీకేజ్ ఉంది, ఆ చెరువుక్రింద ఉన్న పొలం ఎంతనీరు లాగుతున్నది ?—అన్నది టెక్నికల్ సర్వే చేయక, ఊరికే ఇన్నినీళ్లువుంటే ఇన్ని ఎకరాలు పారుతుందని ఏదైతే

సిద్ధాంతం చేశారో అది పూర్తిగా ఫెయిల్ అయినది. సేత్వారీలో ఫిక్స్ చేసిన ఆయకట్టు అంతకు నీరు ఎందుకు పారటంలేదు, ఏమి డిఫికల్టీ ఉన్నది అన్నది. ప్రభుత్వం పరిశీలన చేయకపోతే, ఈ చిన్న నీటి వనరులక్రింద ఉన్న ఏరియా సేద్యం అయ్యే అవకాశంలేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. చిన్న నీటివనరులపై ప్రభుత్వం డబ్బు ఎక్కువ ఖర్చుపెడుతున్నది కాని భూమి మాత్రం ఎక్కువ సేద్యంలోకి రావటంలేదు. ఎకరానికి 200 రు, 250 రు, లు ఖర్చుపెట్టాలని లెక్కవేసి, ఒక చెరువుమీద 20 వేలు ఖర్చుపెడితే, దానిక్రింద వంద ఎకరాలు సేద్యం కావాలని ఒక సిద్ధాంతం ఏర్పాటు చేశారు 20 వేల ఎస్టిమేట్‌తో తయారైన చెరువుక్రింద 100 ఎకరాలు సేద్యం అవటంలేదు. 50, 60 ఎకరాలు మాత్రమే సేద్యం అవుతున్నది. రెండవ పంటవేస్తే, ఎండిపోతున్నది. త్వరగా రిటరన్‌వచ్చే చిన్న నీటివనరుల విషయంలో టెక్నికల్‌గా పరిశీలన జరిపి, వాటిక్రింద హెచ్చు ఆయకట్టు వచ్చేటట్టు ఆ స్కీములను అమలు జరపవలసిందిగా కోరుతున్నాను. మా మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు లేవు. చిన్ననీటి వనరులకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రభుత్వం హెచ్చు ప్రాముఖ్యత ఇచ్చి, చిన్ననీటి వనరులకు సకాలంలో డబ్బు రిలీజ్‌చేసి, సాగుతున్న పనులు కుంటుపడకుండా చూస్తారని ఆశిస్తున్నాను. ఎలక్ట్రిసిటీ మూడవప్రణాళికవరకు 180 మెగావాట్స్ ఉత్పత్తి చేస్తున్నామని సెలవిచ్చారు మూడవప్రణాళిక అంతానికి 500 మెగావాట్స్ ఉత్పత్తి చేస్తామంటున్నారు. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకంక్రింద ఆంధ్రలో 844 గ్రామాలకు, తెలంగాణాలో 232 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సరఫరా చేసినామని ఆర్థికమంత్రిగారు తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు అది ప్రపోర్షనేట్‌గా చూస్తే 2:1 ప్రకారం లేదని మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన ప్రాంతం. అక్కడ బావుల నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ జరుగుతుంది. ఎలక్ట్రిసిటీ ఇవ్వటంలో మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి చాలా గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. మా మహబూబ్‌నగర్ జిల్లాలో 33 కె. వి. లైన్స్, సబ్‌స్టేషన్ ద్వారా 11 కె. వి. లైన్స్ పోతున్నవి. ఆ లైన్స్‌కు అరమైలు, రెండు ఫర్లాంగులు మూడు ఫర్లాంగులు దూరంలో ఉన్న గ్రామాలకు నేటివరకు ఎలక్ట్రిసిటీ ఇవ్వక పోవటం విచారకరం. నేటి దేశ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మనకు ఆహారధాన్యాలు ఎక్కువ కావలసిఉన్నవి. అటువంటప్పుడు మెయిన్ లైన్‌కు ఒకటి రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్న గ్రామాలకు వ్యవసాయంకొరకు ఎలక్ట్రిసిటీ ఇవ్వకపోవటం శోచనీయమైన విషయం. ప్రభుత్వం దీనినిగురించి హెచ్చు శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తున్నాను. నాగర్ కర్నూలునుండి కొల్లాపూర్‌కు ఒక రోడ్ పోతున్నది. అది 18 లక్షల రు. ల ఎస్టిమేట్స్‌గల ఒక రోడ్. అది 1958 లో శాంక్షన్ అయినది.

టెండర్స్ పిలిచారు. కంట్రాక్టర్‌కు అప్పగించారు. నేటివరకు దానిమీద ఖర్చు 6 లక్షల రు.లు మాత్రం అయినది. మిగతా 13 లక్షల రు.ల పని మిగిలిఉంది. 5 సంవత్సరాల నుండి 5 లక్షల రు. ఖర్చుపెట్టి ఎర్త్‌వర్క్ అవుతున్నదంటే అక్కడ ఏమి ఆటంకం వచ్చిందో అర్థం కావడంలేదు. వంతెనల నిర్మాణమంటే, కాలువలలో నీరు తోడాలి. ఇటువంటి పని ఉంటుంది. రోడ్ నిర్మాణానికి అదేమీలేదు కాని ఆ రోడ్ నిర్మాణం 1958 నుండి నేటివరకు కంప్లీట్ కాలేదంటే-అది చాలా విచారించవలసిన విషయం. అది నాగర్ కర్నూలునుండి కొల్లాపూర్ తాలూకాకు కనక్ట్ చేసే రోడ్ కనుక, ఆ రోడ్ నిర్మాణంను షెడ్యూల్డ్ టయిమ్‌లో కంప్లీట్ చేయించాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో షాద్‌నగర్‌నుండి తాండూరుకు రోడ్ పోతోంది. దానిని డస్ట్ ప్రూఫ్‌రోడ్ చేయాలని గత సంవత్సరంనుండి బడ్జెట్‌లో డబ్బు ప్రొవైడ్ చేశారు. నేటివరకు దానికి టెండర్స్ పిలిచి, ఆ రోడ్ పని ప్రారంభింపబడలేదు. దానికి కారణం ఏమిటో తెలియటంలేదు. ఆ రోడ్‌ను డస్ట్‌ప్రూఫ్‌రోడ్‌గా చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసుక్వార్టర్స్ కొరకు 30 వేల రూపాయలుపెట్టి భూమి ఖరీదుచేసి 5 సంవత్సరాలైంది. నేటివరకు క్వార్టర్స్ కట్టబడలేదు. మంత్రిగారు 30 వేల రు. లతో ఖరీదుచేసిన ఆ భూమిపై క్వార్టర్స్ కట్టేందుకు డబ్బు ప్రొవైడ్ చేస్తారని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఇ. బసప్ప (మద్దూర్) : అధ్యక్ష మహాశయా, నీటిపారుదల విద్యుచ్ఛక్తి రహదార్ల శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మనదేశం వ్యవసాయదేశమని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి, పెద్ద ప్రాజెక్టులపై కోట్ల రు. లు ఖర్చు పెడుతున్నారు. అయితే పెద్దపెద్ద ప్రాజెక్టుల ద్వారా కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరు సప్లయి అయ్యేదానికి వీలు ఉన్నది. పెద్దప్రాజెక్టులద్వారా కొన్ని ప్రాంతాలకు మాత్రమే ప్రయోజనంకలిగే అవకాశం ఉంది. కేవలం పెద్దప్రాజెక్టుల నిర్మాణం ద్వారానే వ్యవసాయాభివృద్ధి జరుగుతుందని అనుకోటానికి అవకాశంలేదని నేను భావిస్తున్నాను.

కనుక ఆ పెద్ద పెద్ద ప్రాజెక్టులపైన ఎక్కువ డబ్బు కేటాయించి ఖర్చుచేయవలసి వస్తున్నది. వాటిపైన వచ్చే ఆదాయం తొందరగా రావడంలేదని యింతకన్న పూర్వమే సభలో ఎందరో సభ్యులు చెప్పినారు. వాటిని కేంద్రప్రభుత్వానికి అప్పజెప్పి కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన నిర్మాణం చేయించి, రాష్ట్రంలో వాటిపైన ఖర్చు చేయబడుతున్న డబ్బును మిగతా minor irrigation పైన ఎక్కువ ఖర్చుపెట్టే ఆలోచన చేయడం చాల అవసరమని నేను భావిస్తున్నాను. అప్పుడే మనకు రాష్ట్రం

మొత్తం వ్యవసాయ రాష్ట్రమని చెప్పుకోడానికి అర్హత కలుగుతుందని నేను భావిస్తున్నాను. పెద్దపెద్ద ప్రాజెక్టులు మన రాష్ట్రంలో నలుమూలల వ్యాపించి ఉండే అవకాశం లేదు. ఏదో కొంత ప్రాంతానికి మాత్రం అది లభిస్తుంది అందుచేత minor and medium irrigation పైన ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకొని డబ్బు ఖర్చుపెట్టినట్లయితే రాష్ట్రంలో వ్యవసాయదారులందరకు కూడ సరైన నీటి వ్యవస కలుగుతుంది. సరిగా వ్యవసాయం చేసుకొనేదానికి అవకాశం కలుగుతుందని నేను ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. మిత్రులు దామోదర రెడ్డిగారు అన్నట్లు మహబూబ్ నగర్ జిల్లాలో దురదృష్టవశాత్తు ఏ పెద్ద ప్రాజెక్టులు లేవు. Minor and medium irrigation చిన్నచిన్న వాగులపైన, చిన్నచిన్న ప్రాజెక్టులు చెరువులపైననే వ్యవసాయం ఆధారపడి ఉన్నది. అందులో మా జిల్లాలో మన మిత్రులు దామోదరరెడ్డి గారు కొన్ని విషయాలు సభ ముందు పెట్టినారు. నా నియోజకవర్గం గురించి, మూడు తాలూకాలకు సంబంధించినటువంటి మద్దూరు నియోజకవర్గంలో కొడంగల్, మక్తల్, మహబూబ్‌నగర్ తాలూకాలకు సంబంధించిన ప్రాంతం ఉన్నది. ఆ మూడు circles లో ఏ పెద్ద ప్రాజెక్టుగాని, medium projectగాని, minor irrigation project గాని ఎటువంటి అవకాశం లేకపోతున్నది. కాని ఎక్కువ అక్కడ వాగులపైన ఆధారపడినటువంటి water sources కు మాత్రం ఎక్కువ అవకాశం ఉన్నది. అటువంటి వాగులపైన ఆనకట్టల ద్వారా కొన్ని వందల ఎకరాల భూమి సాగు అయ్యే అవకాశం ఉన్నది. మద్దూరు headquarter గా ఏదైతే బ్లాకు ఉన్నదో అక్కడ ఒక పెద్ద వాగు ఉన్నది. బూనెడు అనే గ్రామం అక్కడ కూడ ఒక పెద్ద వాగు ఉన్నది. వీటిపైన ఈ చెరువుల ద్వారా సాగు అయ్యేదిగాక ఈ వాగులపైన ఆనకట్ట వేసేటట్లయితే కొన్ని వందల ఎకరాలు సాగు అయ్యేదానికి వీలు ఉన్నది. నారాయణపేట headquarter లో కూడా కొండరెడ్డి చెరువు క్రింద ఒక పెద్ద వాగు ఎప్పటికీ 12 మాసాలు నీళ్ళతో ప్రవహిస్తూ ఉంటుంది. దాని క్రింద కూడ కనీసం 100, 150 ఎకరాలవరకు సాగు అయ్యేదానికి అవకాశం ఉన్నది ఎప్పటికిప్పుడు రైతులు తమ శ్రమతో, తమ కష్టంలో ఖర్చుపెట్టుకొని అక్కడక్కడ ఆనకట్టల ద్వారా సాగు చేసుకుంటున్నారు. కనుక ప్రభుత్వం శ్రద్ధతీసుకొని వాటన్నిటికి కూడ ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలని నేను కోరుతున్నాను. తరువాత విద్యుచ్ఛక్తి ఎక్కడైతే పెద్ద ప్రాజెక్టులు, మీడియమ్ ప్రాజెక్టులు లేక వ్యవసాయం మీద ఆధారపడి రైతులు ఉన్నారో వారికి బావుల ద్వారాగాని, యితర sources ద్వారా గాని వ్యవసాయం చేసుకొనే దానికి electricity తొందరగా యిస్తేనే వ్యవసాయం ఎక్కువ అభివృద్ధి చేసుకొనేదానికి అవకాశం ఉంటుందని గ్రహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మద్దూరు headquarter ఉన్నది. •పెదిపెద్ల అనే గ్రామం

దామరగిద్ద అనే గ్రామం ఉన్నది. నా Constituency విషయంలో చెప్పు తున్నాను. 5,6 గ్రామాలనుంచి విద్యుచ్ఛక్తి కావాలని application పెట్టుకొని కనీసం రెండు సంవత్సరాలు గడచిపోతున్నది. ఇప్పటివరకు నా constituency లో ఒక గ్రామానికి కూడ విద్యుచ్ఛక్తి supply కాలేదంటే శోచనీయమని ప్రభుత్వా నికి తెలుపుకుంటున్నాను. మద్దూరు బ్లాక్ మొన్న మొన్ననే Pre-extension Block లో వచ్చినది. అక్కడ ఏ తాలూకా headquarter నుంచి గాని, జిల్లా headquarter నుండిగాని రాసుపోను సౌకర్యాలు ఏమీ లేవు. మొన్న మొన్ననే A.P.R.C. అనే రోడ్డు కుంచిమెట్లనుంచి నారాయణపేటకు వేయబడింది. ఆరోడ్డు తుంకిమెట్లనుంచి వచ్చి ఇక్కడ ఊరుకు కలపబడలేదు. ఎక్కడనో మధ్యమార్గంలో అడవిలో విడిచివేసినారు. అది యిప్పటివరకుకూడ పూర్తికాకుండా ఉన్నది. దానిని తొందరగా పూర్తిచేయాలి. మద్దూరునుంచి via దామరగిద్ద నారాయణపేటకు కూడ రోడ్డు ఎంతో అవసరం ఉన్నది. వాటికొరకు కూడ ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొని వెంటనే పనిని ప్రారంభించేదానికి order యిప్పించగలరని నేను కోరుతున్నాను. మంత్రిగారు తమ ప్రసంగంలో విజయవాడ, ఏలూరు మునిసిపాలిటి ప్రాంతములో ఉన్న రోడ్లను మరమ్మతుచేసే దానికి కొన్ని లక్షల రూపాయలు మంజూరు యిచ్చి నట్లు తెలిపినారు. గత సంవత్సరం ఈ శాఖకు సంబంధించిన మంత్రి మీర్ అహ మ్మద్ అలీఖాన్ గారు కాకినాడలో మునిసిపాలిటి రోడ్ల మరమ్మతుకొరకు కూడ మంజూరు యిచ్చి ఉండిరి. ఒక విషయం నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెనను కొన్నాను. ఎందుకు ఆంధ్రకు ఒక విధంగా, తెలంగాణా ప్రాంతానికి ఒక విధంగా చేస్తున్నారో ప్రభుత్వం వారియొక్క పరివర్తన ఏమిటో నాకు తెలియకుండా ఉన్నది. గత 10 సంవత్సరములనుంచి నారాయణపేట—ఏళ్ళ మధ్యలో కూడ, కొండారెడ్డి చెరువు అలుగునీళ్ళు ప్రవహించి కొట్టుకుపోతే ఇప్పటివరకు దానిపైన వంతెన వేయ కుండా, రోడ్డు వేయకుండా ప్రభుత్వం ఊరుకొన్నది. ఎందుకో నాకు మాత్రం అర్థం కాకుండా పోతున్నది. గత సంవత్సరం దీనిని ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు 52 వేల రూపాయలు దీనికి మంజూరు యిచ్చినాము. estimate అయింది. దానిని ఎప్పుడు చేయాలో ఏ విధంగా చేయాలో ఆలోచనలో ఉన్నదని మంత్రిగారు చెప్పి నారు. గాని సంవత్సరం తరువాత కూడా అక్కడ పనిలేదు, action లేదు యింకా ఏ Contractor కూడ వచ్చి పని ప్రారంభించినట్లు లేదు. ఆంధ్రప్రదేశ్ అన్న తరువాత ప్రభుత్వం ఎప్పటికీ అన్ని ప్రాంతాలను ఒకే దృక్పథంతో ఒకే విధంగా ఒకే అభిప్రాయంతో చూడాలని కోరుతూ ఈ సమయం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. సుబ్బారావు (బూర్గుపూడి) : అధ్యక్షా, P.W.D. మంత్రిగారు ప్రవేశపెట్టిన demands ను బలపరుస్తూ నా నియోజక వర్గానికి సంబంధించిన ఒకటి రెండు విషయాలు నేను మనవిచేస్తున్నాను East Godavari Delta ప్రాంతమని ఇది చాల advanced district అని ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే తూర్పుగోదావరి జిల్లాలో అమలాపురం, కొత్తపేట రాజోలు రామచంద్రపురం తాలుకాలు మినహా రాజమండ్రి పెద్దాపురం తుని తాలూకాలు చాల మెట్ట ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అని నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈతాలూకాలో కేవలం వర్షాధారం మీద ఆధార పడి యిప్పుడు వ్యవసాయం జరుగుతున్నది. ఇక్కడ వర్షాలు కురిస్తే పండినట్లు లేకపోతే ఎండినట్లు. చిన్నచిన్న ప్రతి గ్రామంలో రెండు నెలలు మూడు నెలలు వర్షం కురిస్తే నీరు నిలవ ఉండే చిన్నచిన్న చెరువుల యొక్క ఆధారం మీద రాజమండ్రి తుని, పెద్దాపురం తాలూకాలలో వ్యవసాయం జరుగుతున్నది. గాని ఏ విధమైన పెద్ద ప్రాజెక్టులు, చిన్న ప్రాజెక్టులు ఏమీ లేవని మాత్రం మనవి చేస్తున్నాను.

ఇది మెట్ట ప్రాంతం, చాలా వెనుకబడిన ప్రాంతం అని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను ముఖ్యంగా రాజమండ్రి, పెద్దాపురం, తుని తాలూకాలు వెనుక బడిన ప్రాంతాలుగా గుర్తించి, నీటిపారుదల,ఎలక్ట్రిసిటీ విషయంలో top prioity యిచ్చి పనులు చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. రాజమండ్రి తాలూకాకు సంబంధించి చాలాకాలంనుండి బుడతకాల్వ అనే ఒక చిన్న రిజర్వాయరొకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నది. అది 30 లక్షల కిమ్మతు అయిన స్కీము. 1955 వ సంవత్సరంనుండి అది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఎస్టిమేట్సు తయారయినాయి. ప్రభుత్వానికికూడా తయారై ప్రపోజల్సువచ్చాయి. నేటివరకు శాంక్షన్ రాలేదు. ఈ స్కీము గనుక అమలు జరిగితే, రాజమండ్రి తాలూకాలో 50 గ్రామాలకు చాలా ఉపయోగం జరుగుతుంది తక్కువ వ్యయంతో రైతులకు ఎక్కువ వుపయోగం జరుగుతుందని మనవిచేస్తున్నాను. గోకవరం, బూరుగుపూడి తాలూకాలకు యీ స్కీము చాలా వుపయోగపడుతుంది. 25 వేల ఎకరాలకు మొదటి, రెండు పంటలకు వుపయోగపడుతుంది. దీని ఆవశ్యకతని గుర్తించి తప్పకుండా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

రాజమండ్రి తాలూకాలోని ఆవామండ్సుకు సంబంధించి యిదివరకు నేను ప్రశ్నల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను ప్రతి సంవత్సరం గోదావరి ముంపువల్ల కోలమూరు, గాడాల, గుడిపూడి. యిరిగట్ల, కులేరు పగైరా గ్రామాలలో సుమారు 10 వేల ఎకరాలవరకు మునిగిపోయి, ఎంతో నష్టం కలుగుతున్నది. అనేక పార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి

చర్యలు తీసుకోలేదు. ఇకముందు అయినా తగు చర్యలు తీసుకొని ఆ ఆవస్థాన్ని దానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

25 వేలవరకువుండే P.W D. హైవేస్ వర్కున్ కాంట్రాక్టర్సుకు కాకుండా లేబర్ కాంట్రాక్టు సొసైటీలకి టెండర్ పిలవకుండా యివ్వవలయునని G.O. వున్నది. కాని. క్రింది ఉద్యోగులు దీనిని implement చేయడంలేదు. 50 వేల కిమ్మతు ఉన్న వర్కున్ అన్ని టెండరు పిలువకుండా రిజిస్టరు అయిన లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీలకి యిచ్చి వాటిని ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాను రాజమండ్రి తాలూకాలోని బురదకాల్వ రిజర్వాయరు స్కీమును వెంటనే చేపట్టవలసిందని, అ మూడ్స్‌కు సంబంధించి మురుగునీటి ప్రమాదాన్ని అరికట్టవలసిందని, లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీలని ప్రోత్సహించవలసిందని మరొకసారి కోరుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం): అధ్యక్షా, P.W.D. మంత్రిగారు చాలా పెద్ద పెద్ద డిమాండ్సు మన ఎదుట పెట్టారు.

మన ముఖ్యమంత్రిగారు బడ్జెటును ప్రవేశపెట్టేటప్పుడు, ఆ తరువాత కొంత మంది శాసన సభ్యులు మాట్లాడేటప్పుడుకూడా, ఒక అనవసరమైన కంట్రొవర్సీని మన సభలో మాటిమాటికీ తీసుకువస్తున్నారు. పెద్ద ప్రాజెక్టువల్ల డబ్బు వృధాకావడం తప్ప ప్రయోజనంలేదు. చిన్న ప్రాజెక్టుపై ఖర్చుపెడితే చాలా పెద్దయెత్తున దేశానికి మేలు కలుగుతుంది కనుక వాటిపై కేంద్రీకరించాలి అనే మేజర్ ప్రాజెక్ట్సుకు వ్యతిరేకమైన ఒక నెగటివ్ అప్రోచ్‌ను తెలియజేస్తున్నారు. మనలాంటివాళ్ళు యిలాంటి అభిప్రాయాలు వెలిబుచ్చడంవల్ల యిబ్బంది లేదుగాని, ముఖ్యమంత్రిగారు నాగార్జున ప్రాజెక్టుగూర్చి తమ బడ్జెటు ప్రసంగములో యిదే చెప్పారు. ఇదివరకు ఇర్రిగేషన్ మంత్రి సుబ్బారెడ్డిగారు శాసనసభలో యిటువంటి వైఖరినే ప్రదర్శించారు. ఇది అనవసరమైన వైరుధ్యమని నేను అభిప్రాయపడుతున్నాను. మైనర్ యిర్రిగేషన్ ప్రాజెక్టులవల్ల వెంటనే ఫలితాలు వచ్చేమాట వాస్తవమే, వాటిపై కేంద్రీకరించాలనే అభిప్రాయంకూడా సక్రమమైనదే. కాకపోతే. వాటిని చూపించి పెద్ద ప్రాజెక్ట్సుకు వ్యతిరేకమైన వైఖరి మన రాష్ట్ర మంత్రివర్గం ప్రదర్శించడంవల్లనే అసలు చిక్కులు ఏర్పడుతున్నవి. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన మాస్టర్ ప్లాన్ అంటుండగా, వారు ప్రచురించిన ఒక ఇన్‌ఫర్మేషన్ బులెటిన్‌లో 140 లక్షల ఎకరాలు సాగుచేయడానికి వీలున్నదని చెబుతున్నారు అందులో మైనర్, మీడియమ్ యిర్రిగేషన్‌లవల్ల అయ్యేది 10 లక్షల ఎకరాలు

మాత్రమే. తక్కినవి రివర్ వాలీ ప్రాజెక్టులవల్లనే ఈ విధంగా ఆ మాస్టర్ ప్లాన్‌లో వున్నట్లుగా బులెటిన్‌లో తెలిపారు. ఆ మాస్టర్ ప్లాన్ నేను చూడలేదు. అందువల్ల, పెద్ద ప్రాజెక్టులవల్లనే మనం ఎక్కువ ప్రయోజనాన్ని సాధించి, అధికోత్పత్తి మార్గం వేయగలం దానికివ్యతిరేకమైన అభిప్రాయం మానసికంగానైనా, మనం పెంచకూడదు. అందువలన ఆ పంటాప్రపర్స్‌లోకి ఏమాత్రం దిగవద్దని నేను మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో పెద్దపెద్ద ప్రాజెక్టులున్నాయి. అయితే వీటిలో ఏ ఒక్కటయినా పూర్తయిందా అని నేనడుగుతున్నాను. స్వరాజ్యం వచ్చి 16 సంవత్సరాలు దాటింది. రెండు ప్రణాళికలు దాటి దాదాపు మూడవ ప్రణాళికకూడా అయిపోవస్తున్నది. ఈ లోపల పూర్తి అయిన ప్రాజెక్టు ఒక్కటికూడా నాకు కనబడలేదు. పూర్తవుతుందను కొన్న కడం మేజర్ ప్రాజెక్టు అవునో, కాదో నాకుతెలియదు. అయితే, దీని వ్యవహారం చూసినప్పుడు మాత్రం, కాంగ్రెసు ప్రభుత్వంయొక్క efficiency కి చిహ్నంగా యిది నిలుస్తుంది పూర్తిచేయలేక వారు చెప్పే సాకులు వింటే. ఆడలేక మద్దెలవోడు అన్న సామెత జ్ఞాపకం వస్తుంది. ఈ మేజర్ ప్రాజెక్టులో నాగార్జునసాగర్ ముఖ్యమైనది. 80,90 కోట్లనుండి 140 కోట్లదాకా దాని అంచనా పెరిగింది. ఎక్కువ సంవత్సరాల కాలంలో పూర్తిచేయడానికి వేసుకున్న దానివలన యిలా జరుగుతున్నది. ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి క్రిందటిసారి ఈ ప్రాజెక్టుగూర్చి మాట్లాడేటప్పుడు మనం వున్న అవకాశాలనుకూడా వృథా చేసుకుంటున్నామని నేను మనవిచేశాము. మూడవ ప్రణాళికలో 9½ లక్షల ఎకరాలు సాగు చేసుకోడానికి అవకాశం కలుగుతుందని వ్రాసుకున్నాం. ఇప్పుడా అవకాశం వున్నదా? రెండున్నర లక్షల ఎకరాలకు మాత్రమే అవకాశమున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి.

6 లక్షల ఎకరాలు సాగుకావడానికి లేకుండాపోయిన పరిస్థితి ఏర్పడింది. Plan review లో mid-term review యిచ్చారు. మూడవ ప్రణాళికాంతానికి దానిక్రింద ఒక్క ఎకరంకూడ సాగుచేయడానికి వీలులేదు. Delta క్రింద second crop కు యిస్తారట, అదికాక మనరాష్ట్రంలో 2,42,000 ఎకరాలు సాగుకావడానికి మూడవ ప్రణాళికా కాలంలో వుంటుందని మధ్యలో అంచనా వేశారు. ఇప్పుడు ఆఅంచనాకూడా తలక్రిందులైపోయి నాగార్జునసాగర్ క్రింది ఒక్క ఎకరంకూడ సాగుకాని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అదనంగా 2 కోట్లు అడిగాము, 5 లక్షలు యిచ్చారు, మేము 50 లక్షలు యిచ్చాము, ఏదో విధంగా తంటాలు పడుతున్నామని చెప్పడానికి కొన్ని లెక్కలిచ్చారు. ఖర్చులు పెరిగినకొద్దీ, యిదివరకు 10 కోట్లతో అవుతుందనుకొన్నది 10 కోట్లతో పూర్తికావడం లేదని మనందరికి తెలుసు. ఈ canals లో dam దగ్గర కొంత slow down చేస్తున్నారని చెప్పారు. ఒకవేళ dam అనుకొన్నప్రకారం సాగిస్తామంటే

canal work లో slow down అవుతోంది. దీనికి అనేక కారణాలున్నాయి. ముఖ్యవిషయమేమంటే యీ 3 వ ప్రణాళికా కాలంలో $9\frac{1}{2}$ లక్షల ఎకరాలు సాగు కావడానికి potential create చేయడానికి అవకాశమున్నది. క్రిందటిసారి నేను శాసనసభలోకూడ చెప్పాను. 3వ ప్రణాళికాకాలంలో అదనంగా 12 కోట్లు కేటాయించు తుంటే మనం అనుకొన్నట్లుగా $9\frac{1}{2}$ లక్షల ఎకరాలు సాగుకు తీసుకురావడానికి అవ కాశముంటుందని చెప్పాను. ఈవేళ కేంద్రానికి వ్రాసినందుకు సంతోషమే. అసలు 2 కోట్లు అడిగితేనే 50 లక్షలు యిచ్చిన కేంద్రప్రభుత్వం యీ అభ్యర్థనద్వారా 12 కోట్లు యిస్తుదంటే నాకు నమ్మకంలేదు. ఎకరానికి 200 రూ॥లు ఖర్చుచేస్తే—12 కోట్ల రూపాయలంటే 6 లక్షల ఎకరాలకోసమన్నమాట. ఏ మైనరు ఇరిగేషనుక్రింద కూడ ఎకరానికి 500 రు॥లు లేకపోతే—తక్కువ ఖర్చుచేస్తే సాధ్యంకాదు. ఇంత తక్కువ ఖర్చుతో యింత ఎక్కువ సాగుదలకు రావడానికి అవకాశంవున్న యీ ప్రాజక్టుకు 12 కోట్లు కేటాయిస్తే మనం అనుకొన్నట్లుగా లక్ష్యాలు సాధించుకొనగలం. మనదేశానికీ, రాష్ట్రానికీ ఎంతో ఉపయోగం చేయగలం. ఇంత ముఖ్యమైన national necessity వుండగా రాష్ట్రప్రభుత్వం వ్రాశామన్నంతమాత్రాన వారిస్తారనే నమ్మకంలేదు. ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా కాకుండా శాసనసభ్యులద్వారా గాని, ప్రజలద్వారాగాని, కాంగ్రెసుపార్టీ ద్వారాగాని, మంత్రులద్వారా గాని, ప్రభుత్వమే గాని ఏ వైఖరితో చేస్తుందో నాకు తెలియదు. ప్రజాఒత్తిడి, పార్టీలఒత్తిడి తెస్తేతప్ప ఉత్తరం వ్రాశామంటే యిది సాధ్యంకాదు దీనికి మంత్రిగారు ఒక కార్యరూపం యివ్వాలి. ఈ 12 కోట్ల రూపాయలు పెద్ద amount గా కనబడవచ్చు. కాని దీని వల్ల చాల ఉపయోగం వుంది. అది రాకపోతే యీ ప్రాజెక్టుమీద మనం పెట్టుతున్న డబ్బంతా national waste గా మారడం ప్రజలకు కావలసిన benefit సకాలంలో రాకపోవడం, దేశానికీ, రాష్ట్రానికీ, ఆర్థికాభివృద్ధికి భంగం కలగడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గట్టి వైఖరి తీసుకొని ప్రజలను, పార్టీలను, శాసనసభను ఏ విధంగా కదిలిస్తారో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పెద్ద ఖర్చుతో కూడినది, మిగతా ప్రాజెక్టులున్నాయి. వీటి పరిస్థితి అనేక సార్లు చర్చించాము. పోచంపాడు అనేక రూపాల్లో మారిపోయింది. 43 T.M.C. water వుంటుందన్నారు. 3 లక్షల ఎకరాలు సాగవుతుందన్నారు. 15 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఇప్పుడు 40 కోట్లయింది. 66 T. M. C. అయింది. లెక్కలు అస్తమానం మారుతున్నాయి. 3 సంవత్సరముల పాలసీస్టేటుమెంట్లు చదివితేనే అస్థిరకాల తేడాలు కనుపిస్తున్నాయి, ఇప్పుడు final stage ఏమంటే— పోచంపాడు ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం technical clearance యివ్వలేదు. Technical clearance యివ్వడం యివ్వకపోవడం అనేది చిన్న విషయంగా

మంత్రిగారు మొన్న question hour లో తెలియచేశారు. ఇదేమీ చిన్న విషయంకాదు. కేంద్రప్రభుత్వంలో ఏవో బలమైన కారణాలువుండే technical clearance రావడంలేదు. ప్రధానమంత్రి యిక్కడకువచ్చి ప్రారంభోత్సవం చేసిన ప్రాజెక్టులు, అనేక సంవత్సరాలనుంచి హక్కులు ఏర్పడిన నీళ్ళలో ప్రాజెక్టు కడదామంటే technical clearance రాలేదంటే—పోచంపాడు కాలవ వెడల్పు ఉన్నదన్నారనుకోవచ్చు. పోనీ, వంశధారకు technical clearance యిచ్చారా? శ్రీశైలానికి యిచ్చారా? 2, 3 సంవత్సరాలనుంచి అడిగిన వంశధారకు లేదు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేయడానికి ఎన్నో సంవత్సరాలు పట్టింది. ఇంతవరకు టెక్నికల్ క్లియరెన్సు రాలేదు. నిజంగా టెక్నికల్ కాదు పొలిటికల్ క్లియరెన్సు మన రాష్ట్రానికి రాలేదు. వారు నిర్ణయించిన ప్రణాళికలకు లోబడే రాష్ట్రము నభివృద్ధి చేసుకోడానికి మన ప్రభుత్వం ప్రణాళికలు వేస్తేకూడ సకాలంలో అనుమతి యివ్వకపోతే వచ్చే నష్టమేమిటో మన ప్రభుత్వంకూడ సక్రమంగా గుర్తించలేదు. కేంద్రప్రభుత్వం గుర్తించడంలేదని మనందరకూ తెలుసు. మన మంత్రులకు ఆల్ఫబెటికల్ ఆర్డరులో మనది మొట్టమొదటిదని సంతృప్తి వుంటోంది. కాని యీ విషయంలోమాత్రం మొట్టమొదటిది కాదు. చిన్న ప్రాజెక్టులకు, పెద్ద ప్రాజెక్టులకుకూడ టెక్నికల్ క్లియరెన్సు యివ్వకపోవడానికి గల రాజకీయ కారణాలు ఏమిటి? అప్పుడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నెహ్రూగారి సమక్షంలోనే శ్రీశైలంలోను, పోచంపాడులోను కూడ కేంద్రం ఒక గుడ్డిదర్బారుల్లా వుందని చెప్పారు, ఢిల్లీ దర్బారులో ఎవరు ఎంతచెబితే అంత సాగుతుంది అన్నారు. ఆ విషయం యిప్పుడు మనం అర్థం చేసుకుంటే—3, 4 కోట్ల ప్రాజెక్టువున్న రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం బాధ్యతలేకుండా సక్రమమైన గట్టి చర్యలు తీసుకోకుండా ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా టెక్నికలు క్లియరెన్సు వస్తుందనే సాచేత వైఖరి తీసుకుంటేమాత్రం నష్టం కలుగుతుంది. పోచంపాడు ప్రాజెక్టు ఎన్నాళ్ళు సాగుతుంది, ఎప్పుడు పూర్తవుతుంది అనే విషయాలు ఎలా వున్నప్పటికీ—ఇప్పటికింకా అనుమతి రాలేదు. వంద టి. ఎం. సి. పోచంపాడుక్రింద ఉపయోగించడానికి అవకాశం వుందని కేంద్రప్రభుత్వంకూడ అంగీకరించిన తరువాతే 68 టి. ఎం. సి. కే సరిపోయే కాలవ వెడల్పు వుంచాలని వారు ఎందుకు వ్రాయాలి? దూరదృష్టి లేకుండా ప్రాజెక్టులు కట్టినా, యిళ్ళు కట్టినా నష్టం జరుగుతుంది తప్ప లాభంమాత్రం జరగదు. ఈవేళ కొద్ది ఖర్చుతో అయ్యేదానిని రేపు పెద్ద ఖర్చుతో, చిక్కులతో కూడినదిగా మార్చాలని కేంద్రప్రభుత్వంలోవున్న ఎక్స్‌పర్ట్సు ఏ విధంగా చెబుతున్నారో నాకు తెలియదు. మనరాష్ట్రంలోని ఇంజనీర్లు దూరదృష్టితో వంద టి. ఎం. సి. కి సరిపోయే కాలవగా వుంచాలని స్కీము తయారుచేస్తే వారు టెక్ని

కల్ క్లియరెన్సు యివ్వడంలేదు. ఈ విషయంలో యిక్కడ సీనియర్ చీఫ్ ఇంజనీర్లు, ఎక్స్‌పర్ట్సు చెప్పే అభిప్రాయాలమీద ఆధారపడి కేంద్రప్రభుత్వం తన అభ్యంతరాలను ఉపసంహరించుకొనేటట్లు చేయాలి. ఒక్క పోచంపాడు విషయంలోనే కాకుండా శ్రీశైలం, వంశధార ప్రాజెక్టులలో కూడ అటువంటి వైఖరి తీసుకోవాలి. గట్టి వైఖరి తీసుకోకపోతే మన రాష్ట్రానికి చాల అన్యాయము జరుగుతుందని మనవి చేస్తున్నాను. వంశధారకు 61 లో శంఖుస్థాపన చేశారు. 62 లో మన చీఫ్ ఇంజనీరు ఒరిస్సా చీఫ్ ఇంజనీరు అగ్రిమెంటు చేసుకున్నారట. రాష్ట్రప్రభుత్వం అగ్రిమెంటు చేసుకోవలసిన అవసరంవుందో లేదో నాకు తెలియదు. చేసుకున్నారో లేదోకూడ నాకు తెలియదు. నాకు తెలిసినంతవరకు అటువంటి అగ్రిమెంటు జరగలేదు చీఫ్ ఇంజనీర్లు చేసుకున్న అగ్రిమెంటు వేరేడ్ అయినా ఇప్పుడున్న పేచీలు ఏమిటి? కేంద్ర ప్రభుత్వం ఏ కారణాలవల్ల టెక్నికల్ క్లియరెన్సు యివ్వలేదు? ఒరిస్సా ప్రభుత్వంతో ఇతర రకాల పేచీలు వున్నాయా? ఈ విషయాలలో స్పష్టమైన అభిప్రాయం ఇంతవరకు శాసనసభ్యులకు కలగలేదు. మనకున్న పేచీ కేంద్ర ప్రభుత్వంతో మాత్రమే అయితే అది ఎక్కడో, ఏమిటో శాసనసభకు తెలియజేయకపోతే నాకివేళ మాట్లాడడానికికూడ వీలులేకుండా వుంది. అధ్యక్షా, 61 లో శంఖుస్థాపన జరిగిన ప్రాజెక్టుకు 64 వ సంవత్సరంలోకూడ టెక్నికల్ క్లియరెన్సు రాలేదంటే కారణాలేమి వున్నాయో మీరుకూడా కాగ్నిజెన్సులోకి తీసుకొని మంత్రిగారి చేత ఒక స్పష్టమైన స్టేటుమెంటు చేయిస్తే—అప్పుడు మాత్రమే శాసనసభలో మావంటివారు ఏదైనా చెప్పడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. దీనికేవో కారణాలుంటాయనుకుంటాను. రాష్ట్రప్రభుత్వం ఏ వైఖరి తీసుకుందో స్పష్ట పరచకపోతే నష్టం కలుగుతుంది. శ్రీకాకుళం జిల్లా వెనుకబడినదని చెప్పారు. ఆ జిల్లా ప్రజలకు వంశధార ప్రాజెక్టు ప్రాణప్రదమైనది. అటువంటి ముఖ్యమైన ప్రాజెక్టుల విషయంలోకూడ రాష్ట్రప్రభుత్వం సాచేత వైఖరి తీసుకోవడం నేను అర్థం చేసుకోలేకుండా వున్నానని మనవి చేస్తున్నాను.

దీనితో రాజోలిబండ డైవర్షను స్కీము గురించి కూడా చెప్పారు. ఒక విషయం మనవి చేయవలసి ఉన్నది. Irrigation potential 50 వేల ఎకరాలకు create చేస్తే 22 వేల ఎకరాలు మాత్రమే సాగులోనికి వచ్చింది. రాజోలిబండ స్కీము విషయంలోనేకాదు. మైనర్ ప్రాజెక్టులనుంచి మేజర్ ప్రాజెక్టుల వరకు ఎక్కడ చూచినా. Irrigation potential create చేయబడినదానికి సక్రమమైన ప్రాతిపదికమీద సాగుమాత్రం కావడంలేదు మూడు నెలలు, ఆరునెలలు అంటే అర్థంచేసుకోవచ్చు. Irrigation potential create చేయబడి కొన్ని సంవత్సరాలైనాకూడా సాగు జరగని పరిస్థితి ఉన్నది. రైతుల అశ్రద్ధవల్లనో wet culti-

vation లోనికి తీసుకురాకపోవడం వల్లనో అయితే వారిని మందలించవచ్చును. రైతులకు కావలసిన ఇతర సౌకర్యాలు కల్పించనందువల్ల ఒకవైపు పెద్దప్రాజెక్టులు కట్టి potential create చేసినప్పటికి వాస్తవంలో రైతులు వాటిని ఉపయోగించుకోలేక పోయినట్లయితే అనేక చిక్కులు ఏర్పడతాయి. రాజోలిబండస్కీము విషయంలోనేకాక అన్నిరకముల స్కీములు విషయంలోను స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. Irrigation potential create చేయడంతోబాటు వాటిని ఉపయోగించడానికి అవకాశాలుకూడ స్కీములు అమలుచేయడంలో శ్రద్ధ వహించాలని, అది లేనందున నష్టం జరుగుతోందని అనుకుంటున్నాను. గోదావరినదిపై రెగ్యులేటర్ విషయం వుంది. ఈ విషయమై ఆర్థికమంత్రిగారి బడ్జెటు ఉపన్యాసంలోకాని పి డబ్ల్యు. డి. మంత్రిగారి పుస్తకంలోని ఎక్కడాలేదు. అక్కడి ప్రజలు గోదావరి ఆనకట్టకు ప్రమాదం జరుగుతుందనే భయంలో ఉన్నారు. దాని life time అయిపోయింది. ఇదివరలో కృష్ణా బారేజి విషయంలోకూడా ఇటువంటి అనుభవం జరిగింది. ఇటువంటి అనుభవం కలిగిన తరువాతకూడా గోదావరి ఆనకట్టకుకూడా ఇటువంటి అనుభవం కలిగేవరకు ఏమీ జరుగదా అనిపిస్తున్నది. ఏ ప్లాన్ వేసినా దూరదృష్టితో చేయాలి. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభంలేదు. చాలాకాలం ఆనకట్టకు ప్రమాదంలేదు అనుకుని షట్టర్లు పెంచాలని అనుకున్నారు. తరువాత షట్టర్లు పెడితే నష్టం అవుతుందని పెట్టలేదు. దానిబదులు రెగ్యులేటరు బ్రిడ్జి నిర్మిస్తే మంచిదని రాష్ట్రప్రభుత్వం అనుకుంటున్నది. మంత్రిగారు అక్కడ సమావేశానికి వెళ్ళారు. అక్కడ వారుచెప్పిన మాటలనైనా కార్యరూపంలోనికి తీసుకురావాలంటే డబ్బు ఇస్తేనేతప్ప కేంద్రప్రభుత్వానికి కాని రాష్ట్ర ప్రభుత్వానికికాని ఈ విషయమై ఏమి ఉద్దేశమున్నట్లులేదు మూడవ ప్రణాళికలోకాని నాలుగవ ప్రణాళికలోకాని దాని విషయమై ఏమైనా వైఖరి తీసుకుంటున్నారా? ఈ విషయంలో మాకేమీ తెలియదు. జరగబోయే ప్రమాదాన్ని రాష్ట్రప్రభుత్వం ముందుగా ఊహించి పక్రమమైన చర్య తీసుకోవాలి. మైనర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో మాదిరే ఈ విషయంలోకూడా రాష్ట్రప్రభుత్వ వైఖరి జాగుచేయడానికే తోడ్పడుతోంది. మా జిల్లాలో లంకసాగర్ ప్రాజెక్టు ఉంది. ఇరవై సంవత్సరాలుగా స్కీముతయారైనది. ఈ సంవత్సరం technical clearance వచ్చింది, రెండు సంవత్సరాలుగా నామినల్ amounts గ్రాంటు చేస్తున్నారు. మైనర్, మీడియం ప్రాజెక్టుల పరిస్థితి ఈ విధంగా ఉంది. ఇక ఎలక్ట్రిసిటీ పరిస్థితి చూచినట్లయితే మరింత దారుణంగా ఉన్నదని చెప్పక తప్పదు. విద్యుచ్ఛక్తి లేకపోతే రాష్ట్రం పారిశ్రామికంగా వస్తుపోతుందని మనకుతెలుసు. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అవకాశాలు చాలాఉన్నాయి. మన రాష్ట్రప్రభుత్వం లెక్కల ప్రకారమే దాదాపు మూడువందల మిలియన్ల కిలో

వాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ను potential నాలుగువేల మిలియన్ల టన్నుల Coal reserve ఉన్నది. వాటిని ఉపయోగించుకోవడానికి plan ఏమిటో తెలియదు. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారమే, ఎలక్ట్రిసిటీ విషయంలో దాదాపు రెండు సంవత్సరాలు dry period వచ్చిందట. 1959 నుంచి ఇప్పటివరకు major power project ఆచరణలోనికి ఉపయోగంలోనికి తెచ్చిన పరిస్థితీ లేదు. 1959 నుంచి 1964 వరకు దాదాపు అయిదు సంవత్సరాలు ఈ పరిస్థితి ఇట్లా ఉండడమే కాకుండా మూడవ ప్రణాళిక అంతంవరకుకూడా ఇదే పరిస్థితి ఉండడానికి అవకాశం ఉంది, క్రొత్తగా పెద్దఎత్తున విద్యుచ్ఛక్తి తయారు చేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఏడు సంవత్సరాల కాలంలో మనరాష్ట్రంలో ఏర్పడింది. ఇది చిన్న విషయంకాదు_ రాష్ట్రప్రభుత్వానికి దూరదృష్టి లేనందువల్లనే ఇది జరిగింది, ఏడు సంవత్సరాల కాలం అదనంగా విద్యుచ్ఛక్తి తయారు చేసుకోలేని పరిస్థితివల్ల పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు లేనందువల్ల మూడవ ప్రణాళిక అంతానికి కూడా తయారయే విద్యుచ్ఛక్తి మన అవసరాలకు 180 మెగావాట్లు తక్కువగా ఉంటుందని అన్నారు, వాస్తవానికి తయారయే firm capacity 320 మెగావాట్లు మాత్రమే ఉంటుంది. అంటే 180 మెగావాట్లు తక్కువ ఉంటుందని స్పష్టంగా చెప్పారు. ఆర్థిక మంత్రిగారు దాటవేసినా ఈ మంత్రిగారైనా చెప్పారు. అయితే వివారణ ఏమిటో మాత్రం ఇందులో సూచించిలేదు. ఏడు సంవత్సరాల dry period గురించి నేను ఇప్పుడు ఏమి అన్నా ప్రయోజనంలేదు. మనకు ఎంత డిమాండు ఉంటుందో మనకుతెలుసు, 500 మెగావాట్లు డిమాండు ఉంటుందని చెప్పారు. అందులో 320 మెగావాట్లకే తయారయితే 180 మెగావాట్లు మూడవ ప్రణాళిక అంతానికి తక్కువ ఉంటుందనడంలో ఆశ్చర్యంలేదు. అయితే ఈ మెగావాట్లను ఏ రూపంలో తయారుచేసుకోబోతున్నారు. మనరాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఏ కార్యక్రమం తీసుకోబోతున్నారో ఇందులోలేదు స్పష్టంగా దీని విషయంలో రాష్ట్రప్రభుత్వం ఏమి చేయదలచిందో తెలియదు, ఏ రూపంగా ఉత్పత్తిచేస్తారో చెప్పలేదు, ఇది చిన్నయంకాదు, పారిశ్రామికంగా వెనుకబడ్డ మన అశ్రద్ధ, అసమర్థతవల్లనే ఇటువంటి పరిణామాలు తెచ్చుకున్నామంటే, మనలను ఎవరూ బాగుచేయలేదు, కేంద్రప్రభుత్వమే కాకుండా మన రాష్ట్రప్రభుత్వం దూరదృష్టి లేనందువల్ల జరిగిన నష్టానికి ఎవరు ఏ రూపంలో బాధ్యత వహిస్తారో వారే చెప్పాలని అడుగుతున్నాము. Time ఎక్కువగా లేనందువల్ల ఒక్క విషయం మనవిచేస్తాను. ఎలక్ట్రిసిటీబోర్డ్ పెట్టారు శాసనసభలో ప్రతిపక్ష నాయకులుకూడా చెప్పారు. ఇచ్చెంపల్లి ప్రాజెక్టు ఉన్నది. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన లెక్కలప్రకారమే 350 మెగావాట్లు విద్యుచ్ఛక్తి తయారుచేయడానికి వీలున్నది. 350 మెగా వాట్ల

విద్యుచ్ఛక్తి రావడానికి డామ్‌కోసం ఖర్చుచేసేది 16 కోట్లు మాత్రమే. జనరేటరు్ను యంత్రాలకు 20 కోట్లు ఖర్చుఅవుతుంది. మొత్తం 36 కోట్లు ఖర్చుతో 350 మెగా వాట్ల విద్యుచ్ఛక్తి తయారు చేసుకొవడానికి వీలున్నది. శ్రీశైలం ప్రాజెక్టువిషయంలో క్లియరెన్సు రాలేదని ఇదివరకే చెప్పుకున్నాము. నాగార్జున సాగర్‌క్రింద లక్ష కిలో వాట్లు రావడానికి అవకాశం ఉన్నదని మూడవ ప్రణాళికలో వ్రాసారు. కాని దానిని మధ్యలో మార్చుకున్నారు. ఎందువల్ల మార్చారో నాకుతెలియదు. Srisailam cum Nagarjunasagar చేసారు. ఇచ్చెంపల్లి విషయంలో మన ప్రభుత్వానికి ఏమైనా తెలుసునా? ఎటువంటి అవకాశాలు, వనరులులేని రాష్ట్రాలు బోలెడు ఉన్నాయి. దేశాలున్నాయి. మన రాష్ట్రానికి అదృష్టంకొద్ది అటువంటి అవకాశాలున్నాయి. కాని అటువంటి అవకాశాలు ఉపయోగించుకునే పరిస్థితిలో మనం లేము. 350 మెగా వాట్లను 36 కోట్ల ఖర్చుతో సాధించుకోవడానికి అవకాశం ఉన్నప్పుడు మనకుఉన్న కొరత 180 మెగా వాట్లు అయినపుడు ఎందుకు ఆలోచించకూడదు? సుబ్రహ్మణ్యంగారు క్రొత్తగూడెం వచ్చినపుడు చెప్పారు. ఒక క్రొత్తగూడెం తీసుకున్నా వెయ్యిమెగావాట్లు విద్యుచ్ఛక్తి తయారు చేసుకోవడానికి అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇప్పుడు దీనిక్రింద కేటాయించబడినది 120 మేగావాట్లే అయినపుడు ఈ పరిస్థితులలో మనం చేస్తూంటే ఎన్నాళ్ళలో తయారవుతుంది? దానికి ఏదైనా స్కీములు తయారైనాయా? ఏ రాష్ట్రంలోలేని వనరులు మనకు వున్నపుడు బొగ్గునుంచి కాని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌గా కాని ఉపయోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్లాను ఏమిటి? రెండవ ప్రణాళిక మధ్యలోనుంచి మూడవ ప్రణాళిక అంతవరకు dry period అయిపోయింది—ఏ కొద్ది మెగావాట్లో వచ్చినా, పెరుగుతున్న మన industries అవసరాలు అవి తీర్చలేవు. మూడవ ప్రణాళిక అంతానికి 180 మెగా వాట్లు తక్కువ అవుతాయి. నాలుగవ ప్రణాళికలోనైనా రాష్ట్రంలోని డిమాండును తయారు చేసుకోవడానికి ఏమైనా అందుబాటులోనికి తీసుకువస్తున్నామా, లేదా?

Mr. Deputy Speaker : The House stands adjourned to 8-30 A. M. tomorrow.

1.30 p. m. The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 11th March 1964.